

visit us @ http://epaper.suryaa.com


# సూర్య

నేటి దినపత్రిక

www.suryaa.com

శుక్రవారం | 17 మే 2024 | హైదరాబాద్

సంపుటి 17 | సంచిక 162

| పేజీలు 8+8 | వెల: రూ. 8.00

Published from Hyderabad, Visakhapatnam, Rajahmundry, Vijayawada, Guntur, Nellore, Tirupati, Kadapa, Kurnool, Anantapuram, Warangal, Karimnagar, Nalgonda, Chennai, Bangalore, Mumbai, New Delhi





అనుగ్రహం

శ్రీ క్రోధి నామ సంవత్సరం ఉత్తరాయణం - శిశిర ఋతువు, చైత్ర మాసం బ. దశమి ప.11.06, పుబ్బ రా.9.37, వ్యర్జం ఉ.5.43 వరకు
రాహుకాలం మ.3.00 నుంచి 4.30 వరకు, దుర్ముహూర్తం ఉ.08.05 నుంచి 8.56 వరకు తిరిగి మ 12.21 నుంచి 1.12



## సీబీఐకి కొత్తగా ఇద్దరు అదనపు డైరెక్టర్లు

- ఏవైవీ కృష్ణ, ఎన్.వేణుగోపాల్ల నియామకం
- 2028 ఆగస్టు 6 వరకు కొనసాగుతారని ఉత్తర్వు

దిల్లీ: కేంద్ర దర్యాప్తు సంస్థ కు కొత్తగా ఇద్దరు అదనపు డైరెక్టర్లు నియమితులయ్యారు. ఒకే బ్యాచ్‌కు చెందిన ఇద్దరు సీనియర్ ఐపీఎస్ అధికారులైన ఏవైవీ కృష్ణ, ఎన్.వేణుగోపాల్‌లను నియమిస్తూ కేంద్ర సిబ్బంది వ్యవహారాల శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. అస్సాం-మేఘాలయ క్యాడర్ 1995 ఐపీఎస్ బ్యాచ్‌కు చెందిన కృష్ణ ప్రస్తుతం సీఆర్‌పీఎఫ్‌లో ఇన్‌స్పెక్టర్ జనరల్‌గా కొనసాగుతున్నారు. సీబీఐ అదనపు డైరెక్టర్ బాధ్యతల్లో ఆయన 2028 ఆగస్టు 6 వరకు కొనసాగుతారని ఉత్తర్వుల్లో పేర్కొంది. అలాగే, హిమాచల్‌ప్రదేశ్ క్యాడర్‌కు చెందిన ఐపీఎస్ అధికారి వేణుగోపాల్ ప్రస్తుతం సీబీఐ జాయింట్ డైరెక్టర్‌గా కొనసాగుతుండగా.. ఆయనకు అదనపు డైరెక్టర్‌గా పదోన్నతి కల్పించింది. నూతన బాధ్యతల్లో ఆయన 2027 మే 24 వరకు కొనసాగనున్నట్లు పేర్కొంది.

6లో

## మూడు రోజుల వరుస లాభాలకు విరామం

దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. హెచ్డీఎఫ్సీ బ్యాంక్లో అమ్మకాల ఒత్తిడి, విదేశీ మదుపరుల విక్రయాలు సూచీలను పడేశాయి. దీంతో మూడు రోజుల వరుస లాభాలకు బ్రేక్ పడింది. నిఫ్టీ 22,200 వద్ద ముగిసింది. సెన్సెక్స్ ఉదయం 73,200.23 (క్రితం ముగింపు 73,104.61) పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది.



5లో

## ఏపీకి భారీ వర్ష సూచన



నైరుతి రుతుపవనాలు 19 మే, 2024 నాటికి దక్షిణ అండమాన్ సముద్రం, ఆగ్నేయ బంగాళాఖాతం లోని కొన్ని ప్రాంతాలు, నికోబార్ దీవులలోకి ప్రవేశించే అవకాశం ఉంది. దక్షిణ అంతర్గత కర్ణాటక నుండి తూర్పు విదర్భ వరకు సగటు సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో ఉన్న ద్రోణి బలహీన పడినది.

### తెలంగాణలో నేడు, రేపు వర్షాలు

- అన్ని జిల్లాలకు అరెంజ్ అలర్ట్ జారీ
- ఈదురు గాలులతో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు
- అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించిన వాతావరణ శాఖ




# కీలక అధికారులపై ఈసీ కొరడా

- పోలింగ్ అనంతర హింస నివారించకపోవడంపై కఠిన చర్యలు
- ముగ్గురు ఎస్పీలు, పల్నాడు కలెక్టర్పై ఈసీ కఠిన చర్య

2లో

ఏపీలో పోలింగ్ అనంతరం జరిగిన హింసపై ఈసీ కఠిన చర్యలు తీసుకుంది. అధికారులు ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లుగా గుర్తించి సస్పెన్షన్లు, బదిలీలు చేసింది. ఏపీ సీఎస్, డీజీపీని పిలిపించుకుని వివరణ తీసుకున్న తర్వాత ఆదేశాలు జారీ చేసింది. పల్నాడు జిల్లా కలెక్టర్ ను ఉన్న పళంగా బదిలీ చేయాలని ఆదేశించింది. ఆయనపై శాఖాపరమైన విచారణకు ఆదేశించింది.

## ఆదాయం పెంచండి

- రివ్యూ మీట్లో అధికారులకు సిఎం పై రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు
- వాణిజ్య పన్నులు, స్టాంపులు, ఎక్సైజ్, మైనింగ్ విభాగాల అధికారులతో సమావేశం
- హాజరైన మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి కృష్ణారావు



2లో

రాష్ట్ర ఆదాయం పెంచేందుకు అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. అవినీతి, అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని, పన్నుల ఎగవేత లేకుండా కఠిన చర్యలు చేపట్టాలని హెచ్చరించారు. వార్షిక లక్ష్యానికి అనుగుణంగా ఆదాయం పెరిగేందుకు అధికారులు పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లాలని సూచించారు.

# మనమే గెలుస్తున్నాం

- 2019 కన్నా ఎక్కువ సీట్లు సాధించబోతున్నాం
- జూన్ 4న ఫలితాలు చూసి దేశం షాక్ అవబోతోంది
- 22 ఎంపీ సీట్లు గెలవబోతున్నాం
- మన ప్రయాణం ఇలానే కొనసాగుతుంది
- ఐ ప్యాక్ ఆఫీసులో సిబ్బందితో సిఎం జగన్
- గెలుపుపై జగన్ కాన్ఫిడెన్స్
- కూటమిలోనూ తగ్గని ధీమా!



ఎన్నికలకు ముందు ఒకలా... ఎన్నికలు ముగిశాక మరోలా.. అన్నట్టుగా మారింది ఏపీ రాజకీయం. పోలింగ్ తర్వాత జరుగుతున్న అల్లర్లతో పలుచోట్ల ఉద్రిక్త పరిస్థితులు నెలకొంటే.. పొలిటికల్గా నేతలు మాటలు మరోరకం చర్చకు కారణమవుతున్నాయి. ఐప్యాక్ టీమ్ను అభినందించిన జగన్ మరోసారి విజయంపై ధీమా వ్యక్తం చేస్తే... పోలీసులపై మంత్రి అంబటి చేసిన కామెంట్స్ కొత్తరచ్చను క్రియేట్ చేశాయ్. ఇంతకీ విక్టరీపై సీఎం అంత కాన్ఫిడెన్స్గా ఉండటానికి కారణమేంటి? ఖాకీలు నాలుగో కూటమి అంటూ రాంబాబు చేసిన వ్యాఖ్యల వెనక మతలబేంటి? ఆఫ్టర్ ఎలక్షన్ ఏపీలో ఇప్పుడిదే హాట్ టాపిక్గా మారింది.

## మీ ప్రేమ కదిలించింది

ఏపీ ప్రజలకు పవన్ కళ్యాణ్ లేఖ..
81.86 శాతం మంది ఓట్లు వేసి రాజ్యాంగహక్కునిలిపారు
ఎన్నికలు సజావుగా జరిగేందుకు ఎన్నికల సంఘం కి అభినందనలు

ఏపీ ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ లేఖ విడుదల చేశారు. ప్రియమైన ఏపీ ప్రజలకు నమస్కారం. ఈ నెల 13న జరిగిన ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో మీరు చూపించిన ప్రేమకు కృతజ్ఞతలు. సుస్థిర ప్రభుత్వం, సంక్షేమం, అభివృద్ధి కోసం ఈ ఎన్నికల్లో పెద్ద ఎత్తున భాగస్వాములైనందుకు నా అభినందనలు. 81.86 శాతం మంది ఓట్లు వేసి రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగించుకున్నందుకు చాలా ఆనందంగా ఉంది. ఎన్నికలు సజావుగా జరిగేందుకు ఎన్నికల సంఘం అధికారులు, యంత్రాంగం చేపట్టిన చర్యలను అభినందిస్తున్నా.. మీడియా, పౌర సంఘాలకు కృతజ్ఞతలు అని పవన్ లేఖలో పేర్కొన్నారు.



2లో

## ఏపీలో ఈ ఆఫీస్ మూసివేత దేనికి?

- గవర్నర్‌కుచంద్రబాబు లేఖ
- సాఫ్ట్ వేర్ అప్ గ్రేడ్ అంటూ ప్రభుత్వం వెల్లడి
- పలు అంశాల సాఫ్ట్‌వేర్లుమాయంకేనని ఆరోపణలు

టీడీపీ అధినేత చంద్రబాబు ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ కు లేఖ రాశారు. ఏపీలో రేపటి (మే 17) నుంచి ఈ - ఆఫీస్ పోర్టల్ తాత్కాలికంగా మూసేయనున్నందున ఈ వ్యవహారంపై చంద్రబాబు గవర్నర్ కు ఫిర్యాదు చేశారు. దీనిపై చంద్రబాబు అనుమానాలు వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ - ఆఫీస్ ను ఈ సమయంలో అప్గ్రేడ్ చేయడాన్ని చంద్రబాబు వ్యతిరేకించారు. కొత్త ప్రభుత్వం వస్తోన్న వేళ దాన్ని అప్గ్రేడ్ చేయాల్సిన అవసరం లేదని లేఖలో పేర్కొన్నారు. ఈ - ఆఫీస్ వ్యవహారంలో అక్రమాలు జరిగే అవకాశం ఉందని.. మే 17 నుంచి 25 వరకు అప్గ్రేడ్ పేరుతో దాన్ని మూసివేయవద్దని గవర్నర్ ను కోరారు.



2లో

సూర్య వెబ్‌సైట్

సూర్య ఈ - పేపర్

## అంతా ఇంతే!




సర్వేలన్నీ మనకు వ్యతిరేకంగా వచ్చినా సరేనా! సార్

# మోడీ రిటైర్మెంట్ ఖాయం



6లో

- బిజేపికి ఈ సారి 220 కూడా కష్టమే..
- అమిత్ షాని ప్రధానిని చేసే ప్రయత్నాలు ఆరంభం
- అందు కోసమే మోడీ ఓట్లడుగుతున్నారు
- ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్

ప్రధాని మోదీ రిటైర్మెంట్ గురించి ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్ర హోంమంత్రి అమిత్షాను ప్రధానిని చేసేందుకు మోదీ ఓట్లడుగుతున్నారని చెప్పారు. యూపీ సీఎంగా యోగి ఆదిత్యనాథ్ను కూడా తొలగిస్తారని జోస్యం చెప్పారు. సమాజ్వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్తో కలిసి నిర్వహించిన సంయుక్త ప్రెస్మీట్లో ఆయన మాట్లాడారు. మనీలాండరింగ్ కేసులో విడుదలైన తర్వాత తొలిసారి కేజ్రీవాల్.. మోదీ రిటైర్మెంట్ గురించి ప్రస్తావించారు. దీన్ని అమిత్ షా ఖండించారు. అధికారంలోకి వస్తే మూడోసారి మోదీనే ప్రధానిగా కొనసాగుతారని చెప్పారు. మరో మూడు విడత ఎన్నికలు మిగిలిన ఉన్న వేళ దీని గురించి మరోసారి కేజ్రీవాల్ మాట్లాడారు.

## ఫేక్ ఎన్‌కౌంటర్స్ దానికి బాధ్యత వారిదే

ఇటీవల కాలంలో మావోయిస్టులకు పెట్టని కోటగా ఉన్న ఛత్తీస్ ఘడ్ లో వరుస ఎదురు దెబ్బలు తగులుతున్నాయి. వరుస ఎన్ కౌంటర్స్ జరుగుతుండడంతో పదుల సంఖ్యలో మావోలు మృతి చెందారు. ఈ ఎన్ కౌంటర్లలో కొందరు కీలక నేతలు మరణించారు. అయితే తాజాగా మావోలు ఘాటైన హెచ్చరికలు చేస్తూ ఒక లెటర్ ను విడుదల చేశారు. దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ అధికార ప్రతినిధి వికల్ప్ పేరిట సంచలన లేఖ విడుదల చేసారు మావోయిస్టులు. గత ఐదు నెలల్లో 27 ఎన్ కౌంటర్లు జరిగాయి. ఈ ఎన్ కౌంటర్లలో 18 ఫేక్ ఎన్ కౌంటర్లేనని ఆరోపించారు.



3లో



# ఏపీకి వచ్చే 3 రోజులు భారీ వర్ష సూచన..

అమరావతి,,, నైరుతి రుతుపవనాలు 19 మే, 2024 నాటికి దక్షిణ అండమాన్ సముద్రం, ఆగ్నేయ బంగాళాఖాతంలోని కొన్ని ప్రాంతాలు, నికోబార్ దీవులలోకి ప్రవేశించే అవకాశం ఉంది. దక్షిణ అంతర్గత కర్ణాటక నుండి తూర్పు విదర్భ వరకు సగటు సముద్ర మట్టానికి 0.9 కి.మీ ఎత్తులో ఉన్న ద్రోణి బలహీన పడినది. ఆంధ్రప్రదేశ్, యానాంలో దిగువ ట్రోపో ఆవరణములో ఆగ్నేయ గాలులు వీస్తున్నాయి. ఉత్తర కోస్తా ... తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశం ఉంది. బలమైన ఈదురు గాలులు (గంటకు 40-50 కి మీ వేగంతో)వీచే అవకాశం ఉంది.తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులుఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశం ఉంది. బలమైన ఈదురు గాలులు (గంటకు 40-50 కి మీ వేగంతో) వీచే అవకాశం ఉంది.

**దక్షిణ కోస్తా ఆంధ్రప్రదేశ్** తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది. ఉరుములతో కూడిన మెరుపులు ఒకటి లేదా రెండు చోట్ల సంభవించే అవకాశం ఉంది. బలమైన ఈదురు గాలులు(గంటకు 40-50 కి మీ వేగంతో) వీచే అవకాశం ఉంది. భారీవర్షాలు ఒకటి లేదా రెండు చోట్ల కురిసే అవకాశముంది. తేలికపాటి నుండి ఒక మోస్తరు వర్షాలు లేదా ఉరుములతో కూడిన జల్లులు కొన్ని చోట్ల కురిసే అవకాశముంది.

# కీలక అధికారులపై ఈసీ కొరడా

- పోలింగ్ అనంతర హింస నివారించకపోవడంపై కఠిన చర్యలు
- ముగ్గురు ఎస్పీలు, పల్నాడు కలెక్టర్పై ఈసీ కఠిన చర్య




అమరావతి : ఏపీలో పోలింగ్ అనంతరం జరిగిన హింసపై ఈసీ కఠిన చర్యలు తీసుకుంది. అధికారులు ఉద్దేశపూర్వకంగా నిర్లక్ష్యంగా వ్యవహరించినట్లుగా గుర్తించి సస్పెన్షన్లు, బదిలీలు చేసింది. ఏపీ సీఎస్, డీజీపీని పిలిపించుకుని వివరణ తీసుకున్న తర్వాత ఆదేశాలు జారీ చేసింది. పల్నాడు జిల్లా కలెక్టర్ ను ఉన్న పళంగా బదిలీ చేయాలని ఆదేశించింది. ఆయనపై శాఖాపరమైన విచారణకు ఆదేశించింది.

పల్నాడు, అనంతపురం జిల్లాల ఎస్పీల్ని తక్షణం సస్పెండ్ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చింది. అలాగే వారిపై శాఖాపరమైన విచారణ కూడా చేయనున్నారు. తిరుపతి ఎస్పీని బదిలీ చేశారు. ఆయనపై కూడా శాఖాపరమైన విచారణ జరగనుంది. ప్రతి కేసులోనూ రెండు రోజుల్లో యాక్షన్ టేకెన్ రిపోర్టును సమర్పించాలని ఈసీ ఆదేశించింది. అలాగే కౌంటింగ్ అనంతరం ఎలాంటి పరిణామాలు సంభవించకుండా 25 కంపెనీల దళాలు ఏపీలోనే ఉంచాలని ఈసీ స్పష్టం చేసింది.

మూడు జిల్లాల్లో 12 మంది ఇతర పోలీసు అధికారుల సస్పెన్షన్ వేటు వేసింది. కౌంటింగ్ తర్వాత కూడా హింస చెలరేగే అవకాశం ఉండటంతో 25 కంపెనీల కేంద్ర పారామిలటరీ బలగాలను ఏపీలో 15 రోజుల పాటు కొనసాగించాలని స్పష్టం చేసింది. ఎన్నికల ఫలితాల అనంతరం జరిగే హింసను అదుపు చేయడానికి ఈ బలగాలను వినియోగించాలని ఆదేసించింది. హింస ప్రజ్వరిల్లవడం వెనుక పోలీసుల కుట్ర ఉందని.. తేలడంతో పన్నెండు మంది ఇతర అధికారులపై చర్యలు తీసుకున్నట్లుగా తెలుస్తోంది. ఉద్దేశపూర్వకంగా అల్లరి మూకలకు సమాచారం ఇవ్వడం.. వారిని అడ్డుకునేందుకు ప్రయత్నించకపోవడం.. నిందితుల్ని అరెస్టు చేయకపోవడం వంటివి చేశారని ఈసీ గుర్తించినట్లుగా తెలుస్తోంది.

ఆంధ్రప్రదేశ్లో పోలింగ్ అనంతరం చెలరేగిన హింస కలకలం రేపుతోంది. వరుసగా మూడు రోజుల పాటు ఇవి జరిగాయి. పదమూడో తేదీన పోలింగ్ జరుగుతున్న సమయంలో ప్రారంభమైన హింస.. నిరాటంకంగా సాగింది. మాచర్ల, నర్సరావుపేట, తిరుపతి వంటి చోట్ల జరిగిన హింసలో పోలీసుల వైఫల్యం స్పష్టంగా బయటపడింది. కింది స్థాయి అధికారులే అధికార పార్టీ నేతలకు.. ప్రతిపక్ష నేతల కదలికలపై సమాచారం ఇచ్చారన్న ఆరోపణలు వచ్చాయి. ఇలా ఇచ్చిన వారి వివరాలను కూడా గుర్తించారని.. ఆ వివరాలను ఈసీకి ఇవ్వడంతోనే చర్యలు తీసుకున్నట్లుగా తెలుస్తోంది.

ఏపీ డీజీపీ, ఏపీ సీఎస్ తీరుపైనా ఈసీ అసహనం వ్యక్తం చేసినట్లుగా తెలుస్తోంది. చీఫ్ సెక్రటరీ జవహర్ రెడ్డి విధి నిర్వహణ పట్ల నిర్లక్ష్యంగా వ్యవహరిస్తున్నారన్న అభిప్రాయం ఉండటంతో ఆయనపై కూడా ఒకటి, రెండు రోజుల్లో వేటు పడే అవకాశాలు ఉన్నాయని అంచనా వేస్తున్నారు

### తాడిపత్రి నుంచి హైదరాబాద్‌కు జేసీ ఫ్యామిలీ

## బలవంతంగా తరలించిన పోలీసులు



అనంతపురం.. ఎన్నికల సందర్భంగా తాడిపత్రిలో చోటుచేసుకున్న హింసాత్మక ఘటనల నేపథ్యంలో భారీ భద్రత మధ్య తాడిపత్రిలోని జేసీ దివాకర్ రెడ్డి ఫ్యామిలీని పోలీసులు హుటాహుటిన హైదరాబాద్ తరలించారు. జేసీ దివాకర్ రెడ్డి, ఆయన కుమారుడు జేసీ పవన్ కుమార్ రెడ్డితోపాటు వారి కుటుంబ సభ్యులను పోలీసులు హైదరాబాద్కు పంపించారు. జేసీ ప్రభాకర్ రెడ్డి భార్య, సోదరి తీవ్ర అనారోగ్యంతో బాధపడుతున్న సంగతి తెలిసిందే.జేసీ దివాకర్ రెడ్డి సహాయకులను ఇంట్లోకి పంపించేందుకు పోలీసులు అంగీకరించలేదు. విషయం తెలుసుకున్న దివాకర్ రెడ్డి తనయుడు జేసీ పవన్ కుమార్ రెడ్డి హైదరాబాద్ నుంచి తాడిపత్రి వచ్చారు. పవన్ను కూడా ఇంట్లోకి పంపేందుకు పోలీసులు అంగీకరించలేదు. తన కన్నతల్లి అనారోగ్యంతో ఉంటే ఇంట్లోకి వెళ్లొద్దంటూ అడ్డుకుంటున్న పోలీసులపై పవన్ మండిపడ్డారు. దాంతో పవన్ కుమార్ రెడ్డిని పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారు. తాడిపత్రిలో ఉండడానికి వీలు లేదని తీవ్ర ఒత్తిడి తీసుకొచ్చారు. ఆ క్రమంలో జేసీ ఫ్యామిలీని భారీ భద్రత మధ్య హైదరాబాద్ తరలించారు.

### షిరిడీ సాయి సన్నిధిలో

# చంద్రబాబు దంపతుల పూజలు

### ఎన్నికల ఒత్తిడి నుంచి రిలాక్స్ అవుతున్న టిడిపి అధినేత


### ఆధ్యాత్మిక పర్యటన లో బిజీ



షిర్డీ : సార్వత్రిక ఎన్నికల మహా సంగ్రామం ముగిసింది. ప్రధాన పార్టీలకు చెందిన ముఖ్య నేతలు ఎన్నికలు జరిగిన తీరు, ఫలితాలకు సంబంధించిన విశ్లేషణలు సాగిస్తున్నారు. గడిచిన రెండు నెలలు నుంచి ప్రచారంలో బిజీగా గడిపిన ప్రధాన పార్టీలకు చెందిన అధినేతలు ఇప్పుడు రిలాక్స్ అవుతున్నారు. సీఎం జగన్మోహన్రెడ్డి కొద్దిరోజుల్లో లండన్ టూర్కు వెళ్లేందుకు సిద్ధమవుతున్నారు. ఇప్పటికే కోర్టు అనుమతి కూడా ఆయన తీసుకున్నారు. తెలుగుదేశం పార్టీ అధినేత నారా చంద్రబానాయుడు కూడా ఎన్నికల ప్రచార ఒత్తిడి నుంచి బయటపడుతున్నారు. ఎన్నికలు జరిగిన తీరు, ఓటింగ్పై సమీక్ష నిర్వహించిన ఆయన.. గురువారం ఆధ్యాత్మిక పర్యటనకు వెళ్లారు. మహరాష్ట్ర పర్యటనలో ఉన్న చంద్రబాబు నాయుడు.. అదే ప్రాంతంలోని కొల్హాపూర్ మహలక్ష్మి అమ్మవారి ఆలయాన్ని సతీ సమేతంగా సందర్శించారు.ఆలయంలో చంద్రబాబు, భువనేశ్వరి దంపతులు ప్రత్యేక పూజలను నిర్వహించారు. అనంతరం అక్కడి నుంచి ప్రముఖ పుణ్యక్షేత్రం షిరిడీ వెళ్లిన ఆయన అక్కడ ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆలయ అధికారులు చంద్రబాబు దంపతులకు జ్ఞాపికను అందించారు.

# ఏపీలో ఈ ఆఫీస్ మూసివేత దేనికి?

- గవర్నర్‌కుచంద్రబాబు లేఖ
- సాఫ్ట్ వేర్ అప్ గ్రేడ్ అంటూ ప్రభుత్వం వెల్లడి
- పలు అంశాల సాఫ్ట్‌వేర్లుమాయంకేనని ఆరోపణలు



అమరావతి ... టీడీపీ అధినేత చంద్రబాబు ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్ కు లేఖ రాశారు. ఏపీలో రేపటి (మే 17) నుంచి ఈ - ఆఫీస్ పోర్టల్ తాత్కాలికంగా మూసేయనున్నందున ఈ వ్యవహారంపై చంద్రబాబు గవర్నర్ కు ఫిర్యాదు చేశారు. దీనిపై చంద్రబాబు అనుమానాలు వ్యక్తం చేశారు. రాష్ట్ర ప్రభుత్వం ఈ - ఆఫీస్ ను ఈ సమయంలో అప్గ్రేడ్ చేయడాన్ని చంద్రబాబు వ్యతిరేకించారు. కొత్త ప్రభుత్వం వస్తోన్న వేళ దాన్ని అప్గ్రేడ్ చేయాల్సిన అవసరం లేదని లేఖలో పేర్కొన్నారు. ఈ - ఆఫీస్ వ్యవహారంలో అక్రమాలు జరిగే అవకాశం ఉందని.. మే 17 నుంచి 25 వరకు అప్గ్రేడ్ పేరుతో దాన్ని మూసివేయవద్దని గవర్నర్ ను కోరారు.

**టీడీపీ ఆరోపణలు ఇవీ** ఏపీ ఈ - ఆఫీస్ వెబ్ సైట్ ను కొద్ది రోజుల పాటు మూసేయనున్నారు. సాఫ్ట్ వేర్ అప్ గ్రేడ్ అని ప్రభుత్వం చెబుతోంది. అందుకే మే 17 నుంచి 25 వరకూ ఆ వెబ్ సైట్ మూసి ఉంటుందని వెల్లడించింది. దీంతో ఇది జగన్ సర్కారు తీసుకున్న మరో అనుమానాస్పద నిర్ణయంగా చూస్తున్నారు. ఈ-ఆఫీస్ వెబ్ సైట్ ను అన్ని రోజులు మూసేయడం వెనుక చీకటి కోణాలు ఉన్నాయని టీడీపీ ఆరోపిస్తోంది.

గ్రామ, వార్డు సచివాలయాలకు కూడా ఈ- ఆఫీస్ సేవలను విస్తరించడం, ప్రస్తుతం వాడుకలో ఉన్న ఈ - ఆఫీస్ వెర్షన్ను అప్గ్రేడ్ చేయడం కోసం కొద్ది రోజులు ఆ సేవలను నిలువుతున్నట్లుగా ప్రభుత్వం చెబుతోంది. ప్రభుత్వం ఈ ఐదేళ్ల కాలంలో మద్యం లావాదేవీలు, డీలింగ్స్, బేవరేజెస్ కార్పొరేషన్ ద్వారా తెచ్చిన అప్పులకు సంబంధించిన ఫైళ్లను మాయం చేస్తుందని టీడీపీ వర్గాలు ఆరోపిస్తున్నాయి. ఒకవేళ ప్రభుత్వం మారితే.. ఆ తర్వాత వచ్చే ప్రభుత్వం తమను వేధిస్తుందన్న భయంతోనే వైసీపీ ప్రభుత్వం అన్నీ చక్కబెట్టుకుంటున్నట్లుగా టీడీపీ నేతలు అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు.

నిజానికి జగన్ ప్రభుత్వం తాను తీసుకొచ్చిన జీవోల వివరాలు వెబ్ సైట్ లో ఉంచేది కాదు. ఆ విషయంలో హైకోర్టు నుంచి ఎన్నో మొట్టికాయలు తిన్నది. 2008లో ప్రారంభం అయిన జీవోఐఆర్ వెబ్సైట్ను జగన్ అధికారంలోకి వచ్చిన ఏడాది తర్వాత పూర్తిగా మూసేశారు. ప్రభుత్వం నిధులు విడుదల చేసిన, లేదా నిర్ణయాలకు సంబంధించిన అన్ని గవర్నమెంట్ ఆర్డర్లు ఆ జీవోఐఆర్ లో ప్రతి ప్రభుత్వం బహిరంగంగా పెట్టేది. సామాన్యులు ఎవరైనా ఆ వెబ్ సైట్ ను చాలా ఈజీగా చూడవచ్చు. జీవోలు డౌన్ లోడ్ కూడా చేసుకోవచ్చు. కానీ, జగన్ ప్రభుత్వం మాత్రం ఆ సైటు మూసేసింది. ప్రభుత్వ నిర్ణయాల తాలూకు డేటా, ఫైల్స్ అన్నీ ఈ-ఆఫీస్లో ఉంటాయి. ఇప్పుడు దీన్నే సాఫ్ట్వేర్ అప్గ్రేడ్ పేరుతో కొద్ది రోజులు మూసేస్తుండడం పట్ల టీడీపీ ఎన్నో అనుమానాలు వ్యక్తం చేస్తోంది.

# జగన్ ద్వంద్వ మతత్వం నిజమేనా?

- శారదా పీఠాధిపతి సారధ్యంలో హిందూ మతంలోకి
- ఇప్పటికీ భార్య క్రైస్తవాన్ని పాటిస్తున్న వైనం
- హిందూ ఆలయాల్లో అయిష్టతను ప్రదర్శిస్తున్న తీరు
- సర్వత్రా విమర్శలకు తావిస్తున్న విషయం విదితమే



అమరావతి... కొంతమందికి రెండు దేశాల్లో పౌరసత్వం వుంటుంది. దాన్ని ద్వంద్వ పౌరసత్వం అంటారు. ఇప్పుడు వైఎస్ జగన్ వ్యవహారాన్ని చూస్తుంటే ద్వంద్వ మతత్వం అనే పదాన్ని సృష్టించాలని అనిపిస్తోంది. జగన్ పూర్వీకులు ఏనాడో హిందూ మతాన్ని వదిలి క్రైస్తవాన్ని స్వీకరించారు. జగన్ కుటుంబం మొత్తం నిరంతరం ఏసు ప్రభువుకి ప్రార్థన చేసుకుంటూ వుంటారు. మంచిదే.. ఎవరి మత విశ్వాసాలు వారివి. అమెరికా పారిపోయిన విజయమ్మ అయితే, గత ఎన్నికల సమయంలో ప్రచారానికి వచ్చినప్పుడు చేతిలో బైబిల్ లేకుండా ఏనాడూ కనిపించలేదు. హిందూ మతానికి దూరమైపోయినప్పటికీ ఈ కుటుంబం రెడ్డి అనే హిందూ కులాన్ని మాత్రం అక్కున చేర్చుకుంది. ఇది వీరి పెద్ద మనసుకు నిదర్శనం. అసలు ఈ కుటుంబం రెడ్లే కాదని, రెడ్ల ఓట్ల కోసమే ఆ మకుటం తగిలించుకున్నారని కొంతమంది నిఖార్సయిన రెడ్లు వాదిస్తూ వుంటారుగానీ, ఆ వాదనలోకి ఇప్పుడు వెళ్లడం అనవసరం. అటు క్రైస్తవ మతానికి, ఇటు హిందూ కులానికి న్యాయం చేస్తూ ఈ కుటుంబం చాలా అభివృద్ధిలోకి వచ్చింది.. సంతోషం!

అయితే, ఆమధ్య... అంటే, 2019 ఎన్నికలకు ముందు విశాఖ శారదాపీఠం స్వామీజీ స్వరూపానందేంద్ర సరస్వతి అండ్ జగన్ రాసుకుని పూసుకుని తిరిగిన రోజుల్లో ఆయన ఓ ఫైన్ మార్నింగ్ జగన్ని నీళ్ళలో ముంచి, పైకి లేపి హిందువుగా మార్చేశారు. దాంతో హిందుత్వ భావాలు వున్నవాళ్ళందరూ మురిసిపోయారు. అయితే ఆ మురిపెం ఎక్కువకాలం మిగల్లేదు. ఆ తర్వాత జగన్ ఏనాడూ వ్యక్తిగత హోదాలో ఏనాడూ ఏ హిందూ దేవాలయానికి వెళ్ళిన ధాఖలాలు లేవు. యథాతథంగా క్రైస్తవ మత ప్రార్థనా కార్యక్రమాల్లో పాల్గొనడం, జెరూసలేం వెళ్ళడం లాంటివి జరిగిపోతూనే వున్నాయి. జగన్ అధికారంలోకి వచ్చిన తర్వాత అధికారికంగా హిందూ దేవాలయాలకు వెళ్ళాల్సి వచ్చినప్పుడు జగన్ ప్రవర్తించే తీరు జగద్విదితమే. దేవాలయంలో ఇచ్చే ప్రసాదాలు, తీర్థాలు తీసుకుంటున్నప్పుడు ఆయనలో అయిష్టత స్పష్టంగా కనిపిస్తూనే వుండేది. హిందూ మత విశ్వాసాలను పాటించకపోయినప్పటికీ, హిందూ దేవాలయాల నుంచి వచ్చిన ఆదాయాన్ని ఇతర మతాల వారికి మళ్ళించినప్పటికీ, హిందూ దేవాలయాల్లో ఇతర మతస్తులకు ఉద్యోగాలు ఇచ్చినప్పటికీ ఎవరూ ఏమీ చేయలేక సర్వం మూసుకున్న పరిస్థితి. జగన్ తన క్రైస్తవంలోనే కొనసాగుతున్న యథాతథ పరిస్థితి.

అదేంటో, ఎన్నికల సమయం రాగానే మరోసారి జగన్ మనసు హిందూ విశ్వాసాల మీదకి మళ్ళింది. అధికారాన్ని వచ్చేలా చేసే రాజశ్యామల యాగం మీద మక్కువతో ఆయన గత 41 రోజులకు పైగా తాడేపల్లి నివాసంలో సీక్రెట్గా రాజశ్యామల యాగం క్రతువులు పూర్తి చేశారు. యాగం చివరిరోజైన బుధవారం నాడు జరిగిన పూర్ణాహుతిలో భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. 2019 ఎన్నికల సందర్భంగా కూడా విశాఖ శారదాపీఠంలోని ఆలయంలో స్వరూపానందేంద్ర సరస్వతి ఆధ్వర్యంలో జగన్ రాజశ్యామల యాగం నిర్వహించారు. ఆ యాగం ఫలితంగానే తనకు అధికారం దక్కిందని జగన్ నమ్ముతున్నట్టున్నారు. అందుకు ఈసారి కూడా రాజశ్యామల యాగం ప్లాన్ చేశారు. కాకపోతే, స్వరూపానందేంద్ర సరస్వతితో జగన్కి చెడింది కాబట్టి, ఇప్పుడు ఆ బాధ్యత మరెవరో స్వీకరించి పూర్తి చేశారు.

అంతా బాగుందిగానీ, ఇంతకీ జగన్ హిందువా, క్రైస్తవుడా అనే సందేహం, అయోమయం అటు హిందువులలో, క్రైస్తవులలో పెరిగిపోతోంది. సర్లే, ఏ మతం అయితే ఏం గానీ, వున్నది ఒకే దేవుడు.. కనిపించేవనీ దేవుడి రకరకాల రూపాలు అంతే.. ఇంతకీ ఆయన చేసిన రాజశ్యామల యాగం ఈసారి ఫలిస్తుందా? కచ్చితంగా ఫలించదు. ఎందుకంటే, రాజశ్యామల దేవత కూడా ఓటరు దేవుళ్ళ లాంటిదే. అప్పట్లో జగన్ ఒక్క ఛాన్స్ అని ప్రాధేయపడ్డాడు కాబట్టి, ఓటరు దేవుళ్ళ తరహాలోనే రాజశ్యామల దేవత కూడా కరుణించి అధికారం ఇచ్చింది. ఈ ఐదేళ్ళ పాలనలో జగన్ నిజ స్వరూపం ఏమిటో తెలిసిపోయింది కాబట్టి, ఇటు ఓటరు ఓటు వేయలేదు.. అటు రాజశ్యామలా దేవి కూడా కరుణించదు. రాజశ్యామలా దేవి కూడా ఓటరు దేవుడి లాంటిదే జగనప్పా.. ఓటరు బూత్కి వచ్చి ఓటు వేస్తాడు.. రాజశ్యామలాదేవి అలా ఓటు వేయకుండానే అనుగ్రహిస్తుంది. మిగతా అంతా సేమ్ టు సేమ్.. అయినా, జగన్ అంటే పడిచచ్చే బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ మొన్నటి ఎన్నికల ముందు కూడా రాజశ్యామల యాగం చేశాడు.. ఏమైంది? చెత్తగా పరిపాలించడం వల్ల దారుణంగా ఓడిపోయాడు. ఇప్పుడు జగన్ పరిస్థితి కూడా సేమ్ టు సేమ్ అవబోతోంది.

# మీ ప్రేమ కదిలించింది

### ఏపీ ప్రజలకు పవన్ కళ్యాణ్ లేఖ..
### 81.86 శాతం మంది ఓట్లు వేసి రాజ్యాంగహక్కునిలిపారు
### ఎన్నికలు సజావుగా జరిగేందుకు ఎన్నికల సంఘం కి అభినందనలు



అమరావతి : ఏపీ ప్రజలకు కృతజ్ఞతలు తెలుపుతూ జనసేన అధినేత పవన్ కళ్యాణ్ లేఖ విడుదల చేశారు. ప్రియమైన ఏపీ ప్రజలకు నమస్కారం. ఈ నెల 13న జరిగిన ఏపీ అసెంబ్లీ ఎన్నికల్లో మీరు చూపించిన ప్రేమకు కృతజ్ఞతలు. సుస్థిర ప్రభుత్వం, సంక్షేమం, అభివృద్ధి కోసం ఈ ఎన్నికల్లో పెద్ద ఎత్తున భాగస్వాములైనందుకు నా అభినందనలు. 81.86 శాతం మంది ఓట్లు వేసి రాజ్యాంగం కల్పించిన ఓటు హక్కును వినియోగించుకున్నందుకు చాలా ఆనందంగా ఉంది. ఎన్నికలు సజావుగా జరిగేందుకు ఎన్నికల సంఘం అధికారులు, యంత్రాంగం చేపట్టిన చర్యలను అభినందిస్తున్నా.. మీడియా, పౌర సంఘాలకు కృతజ్ఞతలు అని పవన్ లేఖలో పేర్కొన్నారు.పిఠాపురం ప్రజలకు పవన్ ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. పిఠాపురం అభ్యర్థిగా పోటీ చేసిన తనను ప్రజలు ఎంతగానో ఆదరించారని.. వారు చూపించిన ప్రేమకు హృదయ పూర్వక ధన్యవాదాలు తెలిపారు. అంతే కాకుండా తాను పోటీ చేస్తున్నానని తెలియగానే తనకు బలమైన క్యాడర్ ఉన్నప్పటికీ టీడీపీ ఇంచార్జి ఎస్.వి.ఎస్.ఎన్ వర్మ ఆయన అనుచరులు తనకు అండగా ఉన్నారని అందుకు వారికి కృతజ్ఞతలు చెప్పారు. ఎన్నికల సమయంలో వర్మ అందించిన సహకారం ఎప్పటికీ మరిచిపోలేనిదని తెలిపారు. పిఠాపురం అభివృద్ధి కోసం వర్మ అనుభవాన్ని వినియోగించుకుని ముందుకు వెళతానని అన్నారు.

పిఠాపురంలో తాను పోటీ చేస్తున్నానని తెలియగానే సినిమాలు, సీరియల్స్ కు విరామం ఇచ్చి ప్రతీ ఇంటికి తిరిగి సినీ, సీరియల్ నటులు ప్రచారం చేశారని.. వారందరి ప్రేమ తనను కదిలించిందని తెలిపారు. తన విజయాన్ని కోరుతూ ఎంతో మంది హీరోలు, నవ తరం నటులు అందరూ మద్దతు ప్రకటించడం సంతోషాన్ని ఇచ్చిందన్నారు.ప్రతి ఒక్కరికీ పేరు పేరునా ధన్యవాదాలు అని తెలిపారు. దేశ విదేశాల నుంచి వ్యయ ప్రయాసలకు ఓర్చి మాతృభూమి అభివృద్ధి కోసం ప్రయత్నించిన ఎన్నారై జన సైనికులకు అభినందనలు తెలిపారు

# తెలంగాణ ఆదాయం పెంచండి

- రివ్యూ మీట్లో అధికారులకు సిఎం పై రేవంత్ రెడ్డి కీలక ఆదేశాలు
- వాణిజ్య పన్నులు, స్టాంపులు, ఎక్సైజ్, మైనింగ్ విభాగాల అధికారులతో సమావేశం
- హాజరైన మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి కృష్ణారావు



హైదరాబాద్ ...రాష్ట్ర ఆదాయం పెంచేందుకు అన్ని విభాగాల అధికారులు సమన్వయంతో పని చేయాలని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఆదేశించారు. అవినీతి, అక్రమాలకు అడ్డుకట్ట వేయాలని, పన్నుల ఎగవేత లేకుండా కఠిన చర్యలు చేపట్టాలని హెచ్చరించారు. వార్షిక లక్ష్యానికి అనుగుణంగా ఆదాయం పెరిగేందుకు అధికారులు పక్కా ప్రణాళికతో ముందుకు వెళ్లాలని సూచించారు. అవసరమైన సంస్కరణలు చేపట్టాలని ఆదేశించారు. శాఖాపరమైన లొసుగులు లేకుండా కట్టుదిట్టంగా వ్యవహరించాలని ఆదేశించారు.

రాష్ట్రానికి ప్రధానంగా ఆదాయం తెచ్చిపెట్టే వాణిజ్య పన్నులు, స్టాంపులు రిజిస్ట్రేషన్లు, ఎక్సైజ్, మైనింగ్ విభాగాల అధికారులతో ముఖ్యమంత్రి ఏ.రేవంత్ రెడ్డి, మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, జూపల్లి కృష్ణారావు సచివాలయంలో సమావేశమయ్యారు.

గత ఏడాది వచ్చిన ఆదాయం ఆశాజనకంగా లేదని ముఖ్యమంత్రి అసంతృప్తి వ్యక్తం చేశారు. ఇకపై ప్రతి నెలా ఆదాయ పెంపును సమీక్షించుకోవాలని అధికారులను అప్రమత్తం చేశారు. బడ్జెట్లో పొందుపరిచిన వార్షిక లక్ష్యాన్ని చేరుకోవాలంటే ఏ నెలకానెలా మంత్లీ టార్గెట్ ను నిర్దేశించుకొని రాబడి సాధించేందుకు కృషి చేయాలని అధికారులను ఆదేశించారు.

ప్రధానంగా రాష్ట్రానికి రాబడి తెచ్చిపెట్టే జీఎస్టీ ఎగవేత లేకుండా చర్యలు చేపట్టాలని సూచించారు. జీఎస్టీ కలెక్షన్ పెంచేందుకు పక్కాగా ఫీల్డ్ ఇన్స్పెక్షన్, ఆడిటింగ్ జరగాలని సూచించారు. జీఎస్టీ ఎగవేతదారులు ఎంతటివారైనా ఉపేక్షించకుండా, నిక్కచ్చిగా పన్ను వసూలు చేయాలని ఆదేశించారు.

వాణిజ్య శాఖలో ఇంతకలం జరిగిన పొరపాట్లు పునరావృతం కావద్దని, జీఎస్టీ రిటర్న్ పేరిట వెలుగులోకి వస్తున్న అవినీతి అక్రమాలకు తావు లేకుండా వ్యవహరించాలని అధికారులను హెచ్చరించారు.

గత ఆర్థిక సంవత్సరంలో ఎన్నికల సీజన్లో మద్యం అమ్మకాలు, విక్రయాలు ఎక్కువగా జరిగినా లక్ష్యానికి అనుగుణంగా ఆదాయం పెరగకపోవటానికి కారణాలను సీఎం ఆరా తీశారు. అక్రమంగా మద్యం రవాణా, పన్ను ఎగవేత లేకుండా కట్టుదిట్టంగా చర్యలు చేపట్టాలని సీఎం ఆదేశించారు.

హైదరాబాద్తో పాటు రాష్ట్రంలో అన్ని చోట్ల భూములు, స్థిరాస్తుల రేట్లు భారీగా పెరిగాయి. కానీ అదే స్థాయిలో రెవిన్యూ రాబడుల్లో రిజిస్ట్రేషన్లు, స్టాంపుల ద్వారా వచ్చే ఆదాయం పెరగలేదని ఈ సందర్భంగా చర్చ జరిగింది. చాలా చోట్ల భూముల మార్కెట్ విలువకు, వాస్తవ క్రయ విక్రయాల రేట్లకు పొంతన లేకపోవటం ప్రధాన కారణమనే చర్చ జరిగింది.

గత ప్రభుత్వం 2021లో భూముల విలువను, రిజిస్ట్రేషన్ ఛార్జీలను పెంచింది. ఇప్పటికీ చాలాచోట్ల భూముల మార్కెట్ విలువకు, క్రయ విక్రయ ధరలకు భారీ తేడా ఉంది. నిబంధనల ప్రకారం ఏడాదికోసారి భూముల మార్కెట్ విలువను సవరించాల్సి ఉంటుంది. ఈ ధరల సవరణకు చర్యలు చేపట్టాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు.

ఎక్కడెక్కడ, ఏయే ప్రాంతాల్లో ధరలను సవరించాలి, వ్యవసాయ భూములు, ఖాళీ స్థలాలు, ప్లాట్లు, అపార్ట్మెంట్లు.. వేటికి ఎంత సవరించాలనేది శాస్త్రీయంగా నిర్ధారణ జరగాలని, రిజిస్ట్రేషన్ స్టాంపుల విభాగం నిబంధనలను పక్కాగా పాటించాలని సీఎం చెప్పారు. రాష్ట్ర రాబడి పెంపుతో పాటు స్థిరాస్థి, నిర్మాణ రంగాన్ని ప్రోత్సహించేందుకు వీలుగా భూముల మార్కెట్ ధరల సవరణ జరగాలని ముఖ్యమంత్రి సూచించారు.

ఇతర రాష్ట్రాలతో పోలిస్తే స్టాంప్ డ్యూటీ ఎంత మేరకు ఉంది.. తగ్గించాలా.. పెంచాలా.. అనేది కూడా అధ్యయనం చేయాలని సూచించారు. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాల్లో ఉద్యోగుల కొరత లేకుండా సర్దుబాటు చేయాలని అధికారులను ఆదేశించారు. ఇప్పటికే చాలాచోట్ల అద్దె భవనాల్లో ఉన్నాయని, రిజిస్ట్రేషన్లకు వచ్చే వాళ్లు ఇప్పటికే చెట్ల కింద నిలబడే ఉంటున్నారని చర్చకు వచ్చింది. పబ్లిక్ యుటిలిటీకి సేకరించిన స్థలాలను గుర్తించి కొన్నిచోట్ల అధునాతనంగా మోడల్ సబ్ రిజిస్ట్రార్ ఆఫీసులు నిర్మించాలని, అందుకు సన్నాహాలు చేయాలని సీఎం చెప్పారు. సామాన్యులకు, చిన్న చిన్న నిర్మాణాలకు ఇసుక కొరత రాకుండా చూడాలని ముఖ్యమంత్రి అధికారులను ఆదేశించారు. ఇసుక ద్వారా వచ్చే ఆదాయం పెరగాలంటే అక్రమ రవాణాను, లీకేజీలను ఎక్కడికక్కడ అరికట్టాలని ఆదేశించారు

# ఫేక్ ఎన్ కౌంటర్స్.. దానికి బాధ్యత వారిదే..



## మావోయిస్టుల వార్నింగ్

చత్తీస్ గడ్ ... ఇటీవల కాలంలో మావోయిస్టులకు పెట్టని కోటగా ఉన్న ఛత్తీస్ ఘడ్ లో వరుస ఎదురు దెబ్బలు తగులుతున్నాయి. వరుస ఎన్ కౌంటర్స్ జరుగుతుండడంతో పదుల సంఖ్యలో మావోలు మృాఎతి చెందారు. ఈ ఎన్ కౌంటర్లలో కొందరు కీలక నేతలు మరణించారు. అయితే తాజాగా మావోలు ఘాటైన హెచ్చరికలు చేస్తూ ఒక లెటర్ ను విడుదల చేశారు. దండకారణ్య స్పెషల్ జోనల్ కమిటీ అధికార ప్రతినిధి వికల్ప్ పేరిట సంచలన లేఖ విడుదల చేసారు మావోయిస్టులు. గత ఐదు నెలల్లో 27 ఎన్ కౌంటర్లు జరిగాయి. ఈ ఎన్ కౌంటర్లలో 18 ఫేక్ ఎన్ కౌంటర్లేనని ఆరోపించారు. ఈ ఎన్ కౌంటర్స్ లో 107 మంది మావోయిస్టులు మృాఎతి చెందారు. మృాఎతి చెందిన వారిలో 45 మంది వరకు సాధారణ పౌరులేనని చెప్పారు. మేము చర్చలకు సిద్ధమని చెప్పినా ప్రభుత్వం నుంచి స్పందన లేదని ఈ లేఖలో మావోయిస్టులు పేర్కొన్నారు. అంతేకాదు ఫేక్ ఎన్ కౌంటర్లు అని.. ప్రధాని మోడీ, అమిత్ షా, విష్ణు దేవ్ సాయి, విజయ్ శర్మ ఆదేశాలతోనే మావోయిస్టులపై ద్రోహపూరిత దాడులు జరుగుతున్నాయని చెప్పారు. భద్రతాబలగాల విజయాల కోసం భారీ సంఖ్యలో మావోయిస్టులపై దాడులు చేస్తూ.. అవి ఎన్ కౌంటర్లుగా చిత్రీకరిస్తున్నారనీ మండి పడ్డారు. శత్రుదేశాలపై యుద్ధం తరహాలో మావోయిస్టులపై దాడులకు పాల్పడుతున్నారని చెప్పారు. భారీగా సాయుధ బలగాలను మోహరించి మారణహోమాన్ని సృాఎష్టిస్తున్నారు. దండకారణ్యంలో జరుగుతున్న మారణ హోమానికి బీజేపీ నేతలే బాధ్యత వహించాలంటూ హెచ్చరిక జారీ చేశారు మావోయిస్టులు.

## సతీసమేతంగా మహారాష్ట్రలో చంద్రబాబు పర్యటన

- కొల్హాపూర్‌లో శ్రీ మహాలక్ష్మి ఆలయ సందర్శనం
- అమ్మవారికి ప్రత్యేక పూజలు
- అనంతరం షిరిడీ పయనం



కొల్హాపూర్ టీడీపీ అధినేత చంద్రబాబు సతీసమేతంగా మహారాష్ట్రలో పర్యటిస్తున్నారు. చంద్రబాబు, నారా భువనేశ్వరి దంపతులు గురువారం కొల్హాపూర్ లోని శ్రీ మహాలక్ష్మి ఆలయాన్ని సందర్శించారు. అక్కడ అమ్మవారికి ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ వర్గాలు చంద్రబాబు దంపతులకు తీర్థ ప్రసాదాలు అందజేశారు. అనంతరం చంద్రబాబు, నారా భువనేశ్వరి షిరిడీ పయనమయ్యారు. అక్కడ సాయినాథుడి దర్శనం చేసుకోనున్నారు. టీడీపీ జాతీయ అధ్యక్షుడు చంద్రబాబు గతేడాది స్కిల్ కేసులో అరెస్ట్ అయిన సంగతి తెలిసిందే. 53 రోజుల పాటు జైల్లో ఉన్న ఆయన, విడుదల అనంతరం తరచుగా ప్రముఖ పుణ్యక్షేత్రాలను సందర్శిస్తున్నారు. ఎన్నికల షెడ్యూల్ ప్రకటన తర్వాత రాజకీయ కార్యకలాపాలతో ముమ్మరంగా గడిపిన చంద్రబాబు, పోలింగ్ పూర్తయ్యాక మళ్లీ పుణ్యక్షేత్రాల బాటపట్టారు.

# మనమే గెలుస్తున్నాం

- గెలుపుపై జగన్ కాన్ఫిడెన్స్
- కూటమిలోనూ తగ్గని ధీమా!

అమరావతి .... ఎన్నికలకు ముందు ఒకలా... ఎన్నికలు ముగిశాక మరోలా.. అన్నట్టుగా మారింది ఏపీ రాజకీయం. పోలింగ్ తర్వాత జరుగుతున్న అల్లర్లతో పలుచోట్ల ఉద్రిక్త పరిస్థితులు నెలకొంటే.. పొలిటికల్గా నేతలు మాటలు మరోరకం చర్చకు కారణమవుతున్నాయి. ఐప్యాక్ టీమ్ను అభినందించిన జగన్ మరోసారి విజయంపై ధీమా వ్యక్తం చేస్తే,.. పోలీసులపై మంత్రి అంబటి చేసిన కామెంట్స్ కొత్తరచ్చను క్రియేట్ చేశాయ్. ఇంతకీ విక్టరీపై సీఎం అంత కాన్ఫిడెన్స్గా ఉండటానికి కారణమేంటి? ఖాకీలు నాలుగో కూటమి అంటూ రాంబాబు చేసిన వ్యాఖ్యల వెనక మతలబేంటి? ఆఫ్టర్ ఎలక్షన్ ఏపీలో ఇప్పుడిదే హాట్ టాపిక్గా మారింది. ఏపీలో అధికారం చేపట్టబోయేదెవరనే దానిపై రాజకీయంగా.. రకరకాల విశ్లేషణలు జరుగుతున్నాయి. పాలక, ప్రతిపక్షాలు.. దేనికవే గెలుపుపై ధీమా వ్యక్తం చేస్తున్న వేళ ముఖ్యమంత్రి జగన్మోహన్రెడ్డి, విజయవాడలోని ఐ ప్యాక్ కార్యాలయాన్ని సందర్శించడం చర్చనీయాంశంగా మారింది. అక్కడ ఒక సెలబ్రేషన్ మూడ్ కనిపించడం.. రాజకీయంగా ఆసక్తి రేపుతోంది.ఐ ప్యాక్ టీమ్ను అభినందించిన సీఎం.. మరోసారి మంచి మెజార్టీతో వైసీపీ ప్రభంజనం సృాఎష్టించబోతోందని స్పష్టం చేశారు. తమకు సహకరించిన ఐ ప్యాక్ బృాఎందానికి కృాఎతజ్ఞతలు తెలిపిన జగన్.. మరో ఐదేళ్లపాటు ప్రజలకు సుపరిపాలన అందించడంలో తోడ్పాటును అందించాలని కోరారు.



ఇక, ఇప్పటికే పోలింగ్ తర్వాత జరిగిన అల్లర్లతో.. రాష్ట్రంలో పలుచోట్ల ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్న వేళ మంత్రి అంబటి రాంబాబు చేసిన వ్యాఖ్యలు దుమారం రేపుతున్నాయి. కూటమిలో చేరిన నాల్గో పార్ట్నర్లా.. ఎన్నికల రోజున పోలీసులు వ్యవహరించారంటూ ఆయన ట్విట్టర్ వేదిక చేసిన కామెంట్స్ పొలిటికల్గా రచ్చరేపుతున్నాయి. ఓవైపు గెలుపు తమదేనంటూ కూటమి నేతలు కూడా ఫుల్ కాన్ఫిడెంట్తో ఉన్నారు. టీడీపీ అధినేత చంద్రబాబు.. కుటుంబసమేతంగా గుళ్లూ, గోపురాలు చుట్టేస్తున్నారు. ఇలాంటి పరిస్థితుల్లో తాజాగా, సీఎం జగన్ చేసిన కామెంట్స్ .. స్టేట్ పాలిటిక్స్ని షేక్ చేస్తున్నాయి. మరోసారి మనమే అంటూ అధినేత ఇచ్చిన భరోసాతో..వైసీపీ శ్రేణులు సంబరాలు చేసుకుంటున్నాయి. మరి, ఎవరి అంచనాలు నిజమవుతాయి? ఎవరి ధీమాలో ఎంత దమ్ముందన్నది తెలియాలంటే జూన్ 4వరకు ఆగాల్సిందే అంటున్నారు రాజకీయ విశ్లేషకులు.

## సీబీఐకి కొత్తగా ఇద్దరు అదనపు డైరెక్టర్ల నియామకం





దిల్లీ: కేంద్ర దర్యాప్తు సంస్థ కు కొత్తగా ఇద్దరు అదనపు డైరెక్టర్లు నియమితులయ్యారు. ఒకే బ్యాచ్కు చెందిన ఇద్దరు సీనియర్ ఐపీఎస్ అధికారులైన ఏవైవీ కృాఎష్ణ, ఎన్.వేణుగోపాల్లను నియమిస్తూ కేంద్ర సిబ్బంది వ్యవహారాల శాఖ ఉత్తర్వులు జారీ చేసింది. అస్సాం–మేఘాలయ క్యాడర్ 1995 ఐపీఎస్ బ్యాచ్కు చెందిన కృాఎష్ణ ప్రస్తుతం సీఆర్పీఎఫ్లో ఇన్స్పెక్టర్ జనరల్గా కొనసాగుతున్నారు. సీబీఐ అదనపు డైరెక్టర్ బాధ్యతల్లో ఆయన 2028 ఆగస్టు 6 వరకు కొనసాగుతారని ఉత్తర్వుల్లో పేర్కొంది. అలాగే, హిమాచల్ప్రదేశ్ క్యాడర్కు చెందిన ఐపీఎస్ అధికారి వేణుగోపాల్ ప్రస్తుతం సీబీఐ జాయింట్ డైరెక్టర్గా కొనసాగుతుండగా.. ఆయనకు అదనపు డైరెక్టర్గా పదోన్నతి కల్పించింది. నూతన బాధ్యతల్లో ఆయన 2027 మే 24 వరకు కొనసాగనున్నట్లు పేర్కొంది.

# ఆంధ్రప్రదేశ్‌లో డీబీటీ లబ్ధిదారుల ఖాతాల్లో నిధులు జమ

- ఆసరా పథకం కింద 1480 కోట్లు విద్యాదీవెన కింద 502 కోట్లు విడుదల
- ఒకట్రెండు రోజుల్లో ప్రక్రియ పూర్తి

అమరావతి: ఆంధ్రప్రదేశ్లో ఎన్నికల ముందు రాజకీయ దుమారానికి కారణమైన డీబీటీ పథకాల నిధుల విడుదల ప్రారంభమైంది. దీనికి సంబంధించిన అప్డేట్ను ప్రభుత్వం ఇచ్చింది. బుధవారం నుంచి నిధులను లబ్ధిదారుల ఖాతాల్లో జమ చేస్తున్నట్టు పేర్కొంది. బుధవారం ఒక్కరోజే లబ్ధిదారుల ఖాతాలో నిధులు జమ చేశామని ప్రభుత్వం వెల్లడించింది. ఆసరా పథకం కింద 1480 కోట్ల రూపాయలు విద్యాదీవెన కింద 502 కోట్లు విడుదల చేశారు. అన్ని పథకాలకు త్వరలోనే పూర్తిస్థాయిలో నిధులు విడుదల చేస్తామని ప్రభుత్వం పేర్కొంది. రెండు మూడు రోజుల్లో అన్ని పథకాలకు నిధుల విడుదల పూర్తి చేస్తామని అధికారులు వివరించారు. జనవరి నుంచి వివిధ పథకాలకు ఇవ్వాల్సిన నిధులను ప్రభుత్వం పోలింగ్కు రెండు రోజుల ముందు విడుదల చేయాలని ప్రయత్నించింది. దీనిపై ఎన్నికల సంఘం అభ్యంతరం చెప్పింది. ఇలా నిధులు విడుదల చేస్తే కచ్చితంగా ఎన్నికలపై ప్రభావం చూపినట్టు అవుతుందని అభిప్రాయపడిందని పేర్కొంది.

ఈ వివాదం కోర్టు వరకు వెళ్లింది. ఎన్నికల సంఘం ఇచ్చిన ఆదేశాలపై వైసీపీ సానుభూతిపరులు, పథకాల లబ్ధిదారులు హైకోర్టును ఆశ్రయించారు. దీనిపై విచారణ చేపట్టిన హైకోర్టు ఒక్కరోజు సమయం ఇచ్చి లబ్ధిదారుల ఖాతాల్లో నగదు వేయాలని మధ్యంతర ఆదేశాలు జారీ చేసింది. ఎక్కడా ప్రచార ఆర్భాటాలు లేకుండా సైలెంట్గా ప్రక్రియ పూర్తి చేయాలని తెలిపింది. నాయకులు కూడా దీనిపై ఎలాంటి ప్రకటనలు చేయొద్దని ఆదేశించింది.

దీనిపై కూడా ఎన్నికల సంఘం అనేక అనుమానాలు వ్యక్తం చేసింది. ఇన్ని రోజుల నుంచి ఇవ్వకుండా ఇప్పుడే ఇవ్వడానికి కారణాలు చెప్పాలని, అసలు అంత డబ్బులు ఇప్పుడు ఎక్కడ సర్దుబాటు చేస్తున్నారని ప్రశ్నించింది.

ఎన్నికల సంఘం అడిగిన ప్రశ్నలకు ప్రభుత్వం నుంచి ఎలాంటి సమాధానం రాలేదు. దీంతో పోలింగ్కు ముందు రోజు పడాల్సిన నిధులు ఖాతాల్లో జమ కాకుండా పోయాయి. అయితే కోర్టులో వాదన సందర్భంగా పోలింగ్ తర్వాత రోజు నుంచి లబ్ధిదారుల ఖాతాల్లో వేస్తే తమకు ఎలాంటి అభ్యంతరం లేదని తెలిపింది. దీంతో పోలింగ్ ముగియడంతో నిధుల పంపిణీ మొదలైంది.

## వైకాపా నేతల ఇళ్లలో పెట్రోల్ బాంబులు

### పల్నాడు జిల్లాలో తనిఖీలు నిర్వహించిన పోలీసులు

మాచవరం: పల్నాడు జిల్లా గురజాల నియోజకవర్గం పిన్నెల్లిలో బాంబుల కలకలం రేగింది. వైకాపా నేతల ఇళ్లలో నాటు బాంబులు, పెట్రోల్ బాంబులను పోలీసులు గుర్తించారు. ఇటీవల జరిగిన ఎన్నికలు సంబంధించిన గొడవలపై విచారణకు పోలీసులు గ్రామానికి వెళ్లారు. వైకాపా, తెదేపా నేతలను అదుపులోకి తీసుకునే క్రమంలో తనిఖీలు చేపట్టారు. ఈ తనిఖీల్లో వైకాపా నేతల ఇళ్లలో బాంబులను గుర్తించారు.మరోవైపు జిల్లాలోని మాచర్ల ప్రాంతంలో 144 సెక్షన్ విధించడంతో ఆంక్షలు కొనసాగుతున్నాయి. పట్టణానికి చెందిన ప్రధాన మార్గాల్లో పోలీసులు కవాతు నిర్వహించారు. 144 సెక్షన్ కారణంగా షాపులు తెరుచుకోలేదు. మాచర్ల పట్టణంలో పోలీసులు బారికేడ్లు పెట్టి తనిఖీలు చేస్తున్నారు

## తొలి నాలుగు దశల్లో 66.95 శాతం ఓటింగ్ నమోదు

అమరావతి నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : 2024 సార్వత్రిక ఎన్నికల్లో భాగంగా ఇప్పటి వరకూ పూర్తయిన నాలుగు దశల్లో 66.95% పోలింగ్ నమోదైంది, 45.1 కోట్ల మంది ప్రజలు ఓటింగ్ లో పాల్గొన్నారు. మిగిలిన 5, 6, 7 దశల్లో పోలింగ్ శాతం పెంచేందుకు దేశం నలుమూలల్లో ఉన్న ప్రతి ఓటరునూ స్పృాఎశించేలా మరింత ఉధృాఎతంగా అవగాహన కార్యక్రమాలు చేపట్టాలని ఆయా రాష్ట్రాలు, కేంద్ర పారిపాలిత ప్రాంతాల ప్రధాన ఎన్నికల అధికారులకు ప్రధాన ఎన్నికల కమిషనర్ రాజీవ్ కుమార్ నేతృాఎత్వంలోని ఎన్నికల కమిషనర్లు జ్ఞానేష్ కుమార్, సుఖ్బీర్ సింగ్ సంధు పిలుపునిచ్చారు. రానున్న రోజుల్లో క్రికెటర్ సచిన్ టెండూల్కర్ నుంచి ఓటు వేయాలని కోరుతూ మీకు ఫోన్ వస్తే ఆశ్చర్యానికి గురికావొద్దని ఓటర్లకు వారు విజ్ఞప్తి చేశారు. ప్రధాన ఎన్నికల అధికారి రాజీవ్ కుమార్ మాట్లాడుతూ భాగస్వామ్యం–సహకారం అనే వునాదుల మీదే ఓటరు అవగాహన కార్యక్రమాల విజయం ఆధారపడి ఉంటుందన్నారు. జాతీయ ఎన్నికల కమిషన్ విజ్ఞప్తి మేరకు పెద్ద ఎత్తున సంస్థలు, ఇన్ఫ్లుయెన్సర్లు, సెలబ్రిటీలు కేవలం ప్రజాప్రయోజనార్థం ఓటరు అవగాహన కార్యక్రమాల్లో పాల్గొని ప్రజలను చైతన్యపరచడం అనేది ఎంతో సంతోషదాయకం అన్నారు. రానున్న రోజుల్లో ప్రజలంతా పెద్దఎత్తున ఎన్నికల్లో పాల్గొని భారతదేశ ప్రజాస్వామ్య వ్యవస్థ పటిష్టతను ప్రపంచానికి చాటిచెప్పాలని పిలుపునిచ్చారు. ఓటింగ్ డే అనేది కేవలం ఒక హాలిడే కాదని, మనమంతా గర్వించే రోజనీ, ప్రజలంతా ప్రజాస్వామ్య పండుగలో పాల్గొనాలని ఆయన విజ్ఞప్తి చేశారు. ముఖ్యంగా రాష్ట్రపతి, భారత ఉపరాష్ట్రపతి, భారత ప్రధాన న్యాయమూర్తి వంటి రాజ్యాంగాధికారుల సందేశాలతో దూరదర్శన్ రూపొందించిన పలు లఘు చిత్రాలను, ఆడియో–విజువల్ డాక్యుమెంటరీలను ప్రసార భారతి ద్వారా ప్రదర్శించడం ద్వారా విస్తృాఎత స్థాయిలో ఓటర్ల అవగాహనా కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. ప్రధాన నగరాల్లోని విమానాశ్రయాల్లో సెల్ఫీ పాయింట్లు ఏర్పాటు చేయడం ద్వారా ఓటర్ల అవగాహనా కార్యక్రమాలను పెద్ద ఎత్తున నిర్వహిస్తున్నట్లు తెలిపారు.

# ఈసీ నిష్పక్షపాతంగా వ్యవహరించిందా?

- ఓట్ల లెక్కింపుపై సైతం సజ్జల అనుమానాలు
- కూటమి నేతల పార్టీకి పోలీస్ అబ్జర్వర్ హాజరు
- ఎక్కడైతే పోలీసు ఉన్నతాధికారుల బదిలీ జరిగిందో అక్కడే ఎక్కువ దాడులు
- టీడీపీ దాడులు చేస్తుంటే పోలీసులు అడ్డుకునే యత్నం చేయలే
- పైగా వైసీపీ నేతల హౌస్ అరెస్టులు చేస్తున్నారు
- వైసీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృష్ణారెడ్డి

తాడేపల్లి: ఏపీ ఎన్నికల్లో కుట్ర జరిగిందని, ఎన్నికల కమిషన్ నిష్పక్షపాతంగా వ్యవహరించలేదని వైఎస్సార్సీపీ ప్రధాన కార్యదర్శి సజ్జల రామకృాఎష్ణారెడ్డి సంచలన ఆరోపణలు చేశారు. టీడీపీ శ్రేణులు వైసీపీ వర్గీయులపై దాడులు చేస్తున్నా పోలీసులు పట్టించుకోలేదని, ఎక్కడైతే పోలీసు ఉన్నతాధికారుల బదిలీ జరిగిందో అక్కడే ఎక్కువ దాడులు జరిగాయని చెప్పారు. తాడేపల్లిలోని వైఎస్సార్సీపీ కేంద్ర కార్యాలయంలో సజ్జల మీడియాతో మాట్లాడుతూ.. రాష్ట్రంలో ఎన్నికల సమయంలో ఈసీ ఉదాసీనంగా వ్యవహరించింది. టీడీపీ గూండాలు దాడులు జరిపినా, పోలింగ్ ను ప్రభావితం చేసినా చర్యలు తీసుకోలేదన్నారు. ఈ పరిస్థితిని గమనిస్తే ఓట్ల లెక్కింపుపై సైతం వైసీపీ తరఫున సజ్జల పలు అనుమానాలు వ్యక్తం చేశారు. జూన్ 4వ తేదీన ఓట్ల లెక్కింపులో సైతం ఏదైనా కుట్ర జరగొచ్చు అని వ్యాఖ్యానించారు.

ఎన్నికల సమయంలో రిగ్గింగ్ చేయాలనే ఆలోచనతో టీడీపీ నేతలు, కార్యకర్తలు దాడులకు తెగబడ్డారు. టీడీపీ నేతలు ఇచ్చిన పార్టీకి పోలీసులు, పరిశీలకులు హాజరయ్యారు. మరోవైపు వారం రోజుల కిందట పోలీస్ ఉన్నతాధికారులు, డీజీపీని ఈసీ బదిలీ చేసింది. కొత్త వారికి రాష్ట్రంపై కనీస అవగాహన కూడా లేదు. తెలుసుకునే టైం కూడా వారికి దొరకలేదు. టీడీపీ, జనసేన, బీజేపీ పార్టీల కూటమి చెప్పిన చోటే పోలీసుల బదిలీ జరిగింది. పోలీస్ అధికారులను ఎక్కడ మార్చారో అక్కడే ఎక్కడ గొడవలు, హింస జరిగాయి. అంటే ఈసీ నిష్పక్షపాతంగా వ్యవహరించిందని మేం ఎలా నమ్మాలి. ఎన్నికల రోజు నుంచి టీడీపీ చేస్తున్న దాడులపై డీజీపీకి, ఎన్నికల అధికారులకు ఫిర్యాదు చేశామని సజ్జల వివరించారు.

పోలింగ్ రోజు ఓవైపు టీడీపీ అభ్యర్థులు మాత్రం యథేచ్ఛగా తిరుగుతుంటే.. వైసీపీ నేతలను మాత్రం పోలీసులు హౌస్ అరెస్ట్ చేశారని మండిపడ్డారు. గురజాలలో ఓ గుడిలో తలదాచుకున్న వారిపై దాడులు జరగడం పోలీసులు, ఈసీ వైఫల్యానికి నిదర్శనమని వ్యాఖ్యానించారు. కడప, పల్నాడు, చంద్రగిరి సహా పలు ప్రాంతాల్లో ఈసీ వైఫల్యం కారణంగా గొడవలు జరిగాయి, కనుక ఈసీనే వీటికి బాధ్యత వహించాలన్నారు. ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృాఎష్ణారెడ్డి ఫ్యామిలీపై దాడి జరిగినా చర్యలు లేవు. మంత్రి అంబటి రాంబాబును అన్యాయంగా హౌస్ అరెస్టు చేశారు.



పురంధేశ్వరి ఫిర్యాదు చేశారని సైతం బదిలీ చేశారు. మొత్తం 29 మంది అధికారులను ట్రాన్స్ ఫర్ చేశారు. సుజనాచౌదరికి దగ్గరి మనిషి, రిటైర్డ్ ఆఫీసర్ అయిన విష్ణువర్ధనరావు ఇచ్చిన విందుకు పోలీసు అబ్జర్వర్ దీపక్ మిశ్రా వెళ్లడాన్ని సజ్జల ప్రస్తావించారు. టీడీపీ కూటమి ప్లాన్ లను దీపక్ మిశ్రా ద్వారా ఈసీ అమలు చేసిందని ఆరోపించారు. పోలీసు అబ్జర్వర్ దీపక్ మిశ్రాని వెంటనే వెనక్కి పిలవాలని డిమాండ్ చేశారు. ఫిర్యాదు వస్తే, ఎవరిపైనా విచారణ చేయకుండానే వెంటనే వెంటనే బదిలీ చేయడంపై అనుమానాలు వ్యక్తం చేశారు. కౌంటింగ్ సజావుగా జరుగుతుందో లేదో నని ఈసీ తీరుపై అనుమానాలు వ్యక్తం చేస్తూనే.. ఏపీలో రెండోసారి వైసీపీ అధికారంలోకి రాబోతుందన్నారు.

# చంద్రబాబు ప్రోద్బలంతోనే టిడిపి కార్యకర్తలు హింసాత్మక ఘటనలకు పాల్పడ్డారు

- చంద్రబాబుతోపాటు ఘటనకు కారకులైన వారిపై విచారణ జరిపి చర్యలు తీసుకోవాలి
- పోలింగ్ రోజు,తర్వాతి రోజు జరిగిన హింసపై గవర్నర్ కు ఫిర్యాదు చేసిన వైయస్సార్ సిపి ప్రతినిధి బృందం
- గవర్నర్ను కలిసిన వారిలో మంత్రి బొత్సతో పాటు మంత్రి మేరుగ నాగార్జున, ఎంపీ మోపిదేవి వెంకటరమణ, ఎమ్మెల్యే పేర్ని నాని, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి

అమరావతి, నుంచి సూర్య ప్రత్యేక ప్రతినిధి : పోలింగ్ రోజున, పోలింగ్ తర్వాత వైయస్సార్ సీపీ శ్రేణుల పై టీడీపీ చేసిన దాడులపై వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ ప్రతినిధి బృాఎందం గవర్నర్కు ఫిర్యాదు చేసింది. మంత్రి బొత్స సత్యనారాయణ ఆధ్వర్యంలో వైయస్ఆర్ సీపీ ప్రతినిధి బృాఎందం గురువారం రాజ్ భవన్లో గవర్నర్ అబ్దుల్ నజీర్ని కలిసింది. టీడీపీ దాడులపై గవర్నర్ కు వైయస్సార్ సిపి నేతలు ఫిర్యాదు చేశారు. పల్నాడు, అనంతపురం తదితర జిల్లాలలో పోలీసు అధికారుల వైఫల్యంపై కూడా వైయస్ఆర్ సీపీ ఫిర్యాదు చేసింది. గవర్నర్ను కలిసిన వారిలో మంత్రి బొత్సతోపాటు మంత్రి మేరుగ నాగార్జున, ఎంపీ మోపిదేవి వెంకటరమణ, ఎమ్మెల్యే పేర్ని నాని, ఎమ్మెల్సీ లేళ్ల అప్పిరెడ్డి,చిలకలూరిపేట పార్టీ అభ్యర్థి మనోహర్ నాయుడు,స్టేట్ గ్రీవెన్స్ సెల్ చైర్మన్ నారాయణ మూర్తి,పార్టీ నేతలు ఈ బృాఎందంలో ఉన్నారు. చంద్రబాబు ప్రోద్బలంతోనే టిడిపి కార్యకర్తలు హింసాత్మక ఘటనలకు పాల్పడ్డారని, చంద్రబాబుతోపాటు ఘటనకు కారకులైన వారిపై చర్యలు తీసుకోవాలని కోరారు. ఎన్నికల సంఘం పోలీసు అధికారులను పలుచోట్ల మార్పులు చేసిన తర్వాత రాష్ట్రంలో హింసాత్మక సంఘటనలు పెరిగాయని ఫిర్యాదులో పేర్కొన్నారు. పల్నాడు, అనంతపురం, తదితర జిల్లాలతో పాటు వివిధ జిల్లాల్లో పోలీసు అధికారుల తీసుకున్న చర్యలలో లోపాలను కూడా ఫిర్యాదులో ప్రస్తావించారు. నిష్పక్షపాతంగా జరిగే ఎన్నికల ప్రక్రియను పర్యవేక్షించేందుకు ఎన్నికల సంఘం నియమించిన రిటైర్డ్ ఐపీఎస్ అధికారి, పోలీసు అబ్జర్వర్ అయిన దీపక్ మిశ్రా పక్షపాతంతో వ్యవహరించడంపై గవర్నర్ దృాఎష్టికి తీసుకువచ్చింది. మిశ్రా టీడీపీతో కుమ్మక్కయ్యారని, ఎన్నికల ప్రక్రియను దెబ్బతీస్తూ తనకు అప్పగించిన బాధ్యతకు తూట్లు పొడిచాడని ఫిర్యాదులో పేర్కొంది. దాడులకు కారణమైన వారందరిపై తగిన చర్యలు తీసుకోవాలని ఫిర్యాదులో గవర్నర్ను అభ్యర్థించారు. మంత్రి బొత్స సత్యన్నారాయణ మాట్లాడుతూ చంద్రబాబు ప్రోద్బలంతోనే టీడీపీ కార్యకర్తలు దాడులకు దిగారు. చంద్రబాబుతో పాటు హింసకు కారణమైన వారిపై చర్యలు తీసుకోవాలి. పోలింగ్ తర్వాత జరుగుతున్న హింస ఆందోళన కలిగిస్తోంది. ఆయా ప్రాంతాల్లో ఉన్న పోలీసుల పనితీరుపై ఫిర్యాదు చేశాం. ఎన్నికల అబ్జర్వర్ దీపక్ మిశ్రా పక్షపాతంగా వ్యవహరిస్తున్నారు. టీడీపీ వాళ్లు ఫిర్యాదు చేస్తే విచారణ లేకుండా చర్యలు తీసుకున్నారు. అబ్జర్వర్గా ఉన్న దీపక్ మిశ్రా పై న్యాయ విచారణ చేయాలి. ఎన్నికల సంఘం నుంచి రిపోర్ట్ తెప్పించుకుని దీపక్ మిశ్రాను మార్చాలని గవర్నర్ను కోరామని అన్నారు. మంత్రి మేరుగు నాగార్జున మాట్లాడుతూ★ రాష్ట్రంలో ఎన్నికలు జరగక ముందు జరిగిన తరువాత పరిణామాలను గవర్నర్ కు వివరించామన్నారు.కొందరు పోలీసు అధికారులు టీడీపీకి కొమ్ము కాశారు.పోలీసు అధికారులుగా ఉన్న భక్షి, త్రిపాఠి, బిందు మాధవ్ పై చర్యలు తీసుకోవాలని కోరామని వివరించారు.పోలిసు అబ్జర్వర్ గా వచ్చి దీపక్ మిశ్రా టీడీపీ నేతలతో కుమ్మక్కయారు.కౌంటింగ్ ను ప్రభావితం చేయాలని చూసే అవకాశం ఉంది. వైయస్సార్ సిపి నేతలే టార్గెట్ గా దీపక్ మిశ్రా ఎపిలో ఉన్న పోలీసుఅధికారులపై ఒత్తిడి తెస్తున్నారని అన్నారు. ఎంపీ మోపిదేవి వెంకటరమణ మాట్లాడుతూ★ శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా దీపక్ మిశ్రా వ్యవహరిస్తున్నారు.దీపక్ మిశ్రా తనకున్న అధికారాలను దుర్వినియోగం చేస్తున్నారు.అల్లర్లు జరిగిన ప్రాంతాల్లో ప్రధాన కారణం దీపక్ మిశ్రానే గొడవలు ఆగకుండా మరింత ప్రేరేపించేలా దీపక్ మిశ్రా చూస్తున్నారని వివరించారు.కౌంటింగ్ ప్రక్రియ సజావుగా సాగేలా ఉండాలి అంటే దీపక్ మిశ్రాను తొలగించాలని కోరారు. మాజి మంత్రి పేర్నినాని మాట్లాడుతూ దీపక్ మిశ్రా అధికారులను బెదిరిస్తున్నారని అన్నారు. ఉద్దేశ పూర్వకంగా దీపక్ మిశ్రాను ఏపీలో ఎన్నికల కోసం బీజేపీ–టీడీపీ తెచ్చింది. అతని వల్లే ఈ విధ్వంసం జరిగింది. రాష్ట్రంలో టీడీపీ దాడులకు పాల్పడుతున్న ప్రాంతాల్లోని మా పార్టీ నాయకులతో సీఎం వైయస్ జగన్ ఇప్పటికే మాట్లాడారు. సంయమనంతో ఉండాలని పార్టీ శ్రేణులకు సీఎం వైయస్ జగన్ సూచించారు. దీపక్ మిశ్రా విజయవాడ వచ్చిన దగ్గర నుంచి టీడీపీ సానుభూతి పరులైన రిటైర్డు అధికారులను కలిశారు. జిల్లా ఎస్పీలను కూడా దీపక్ మిశ్రా బెదిరిస్తున్నారు. పోలింగ్ పూర్తయినా కూడా దీపక్ మిశ్రా ఏపీ వదిలి వెళ్లటం లేదు. జిల్లాల్లో ఉన్న అందరూ అధికారులను లొంగ తీసుకునే ప్రయత్నాలు చేస్తున్నారు.దీపక్ మిశ్రా కాల్ డేటా బయట పెట్టాలని కోరారు. దీపక్ మిశ్రా స్థానంలో సర్వీస్లో ఉన్న అధికారిని నియమించాలని గవర్నర్ను కోరామని అన్నారు.



# రాష్ట్రంలో డెంగ్యూ నివారణకు పటిష్టమైన చర్యలు

### వైద్య ఆరోగ్య శాఖ స్పెషల్ సియస్ ఎం.టి.కృష్ణ బాబు

అమరావతి, సూర్య బ్యూరో ప్రతినిధి : రాష్ట్రంలో గెంగ్యూ నివారణకు వైద్య ఆరోగ్య శాఖ పటిష్టమైన చర్యలు తీసుకుంటోందని ఆ శాఖ స్పెషల్ చీఫ్ సెక్రటరీ ఎం.టి.కృాఎష్ణ బాబు అన్నారు. గురువారం జాతీయ డెంగ్యూ దినోత్సవం సందర్భంగా వైద్య ఆరోగ్య, కుటుంబ సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో డెంగ్యూ వ్యాధి పై పోస్టర్స్ ను స్పెషల్ చీఫ్ సెక్రటరీ కృాఎష్ణ బాబు గురువారం మంగళగిరి ఎపిఐఐసి టవర్స్ ఏడో ఫ్లోర్ కాన్ఫరెన్స్ హాలులో ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో కమిషనర్ ఆఫ్ హెల్త్ అండ్ ఫ్యామిలి వెల్ఫేర్ డాక్టర్ వెంకటేశ్వర్ , డైరెక్టర్ ఆఫ్ పబ్లిక్ హెల్త్ అండ్ ఫ్యామిలీ వెల్ఫేర్ డాక్టర్ పద్మావతి , డిసీజ్ కంట్రోల్ ప్రోగ్రాం అడిషనల్ డైరెక్టర్ డాక్టర్ సుబ్రమణ్యేశ్వరి , నేషనల్ హెల్త్ మిషన్ స్టేట్ ప్రోగ్రామ్ మేనేజర్ డాక్టర్ దుంపల వెంకట రవి కిరణ్ , ఎన్వీబీడీసీబీ సిబ్బంది పాల్గొన్నారు. ఈ సందర్భంగా స్పెషల్ చీఫ్ సెక్రటరీ కృాఎష్ణ బాబు మాట్లాడుతూ అన్ని ప్రభుత్వ ఆసుపత్రులతో పాటు ఆరోగ్యశ్రీ నెట్వర్క్ ఆసుపత్రులలో అనుమానస్పద డెంగ్యూ జ్వరాల రక్త నమూనాలను సేకరించి రాష్ట్ర వ్యాప్తంగా వున్న 54 డెంగ్యూ నిర్ధారణ కేంద్రాల్లో పరీక్షించి తగు చికిత్స, నివారణా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అనంతరం ఆరోగ్య కుటుంబ సంక్షేమ శాఖ కమీషనర్ డాక్టర్ ఎస్. వెంకటేశ్వర్ మాట్లాడుతూ రానున్న వర్షాకాలాన్ని దృాఎష్టి లో ఉంచుకుని దోమల ద్వారా వచ్చే వ్యాధుల పై ప్రజలకు వివిధ మాధ్యమాల ద్వారా పూర్తి అవగాహన కల్పించాలన్నారు.



### ఏపీలో ఇసుక తవ్వకాలపై సుప్రీంకోర్టు మార్గదర్శకాలు

న్యూఢిల్లీ, సూర్య ప్రధాన ప్రతినిధి : ఏపీలో ఇసుక తవ్వకాలపై సుప్రీంకోర్టు మార్గదర్శకాలు విడుదల చేసింది. ఫిర్యాదుల స్వీకరణ, పరిష్కారం కోసం ప్రతి జిల్లాలో పోలీసు అధికారులతో కమిటీ ఏర్పాటు చేయాలని ఆదేశించింది. టోల్ఫ్రీ నంబర్, ఈమెయిల్ ఏర్పాటు చేసి విస్తృాఎత ప్రచారం కల్పించాలని సూచించింది. కేంద్ర పర్యావరణశాఖ తరచూ తనిఖీలు చేపట్టాలని.. ఆ సమాచారాన్ని రాష్ట్ర అధికారులకు ఇవ్వాల్సిన అవసరం లేదని స్పష్టం చేసింది. సుప్రీంకోర్టు చెప్పాక కూడా యంత్రాలు వాడారని కేంద్ర పర్యావరణశాఖ తరఫు న్యాయవాది తెలపగా.. కోర్టు ఉత్తర్వులను ఉల్లంఘిస్తే చర్యలకు వెనుకాడవద్దని ఆదేశించింది.ఎన్జీటీ తీర్పులోని ప్రతి అంశాన్ని తప్పక పాటించాలి. కేంద్ర అధికారులు గుర్తించిన మైనింగ్ ప్రదేశాల వివరాలను రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాలి. ఆయా ప్రదేశాలను జిల్లా కలెక్టర్లు తనిఖీ చేయాలి. ఉల్లంఘనలపై కేసులు నమోదు చేసి క్రిమినల్ చర్యలు చేపట్టాలి. జూన్ 9లోవు ఆదేశాల అమలుపై కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అఫిడవిట్ సమర్పించాలని సుప్రీంకోర్టు స్పష్టం చేసింది. అనంతరం తదుపరి విచారణ జులై 15కి వాయిదా వేసింది.

Muthoot Finance

వేలం ప్రకటన ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్

GSTN - 36AABCT0343B1ZZ

Registered Office: 2nd Floor, Muthoot Chambers, Banerji Road, Kochi-682 018, Kerala, India. CIN:L65910KL1997PLC011300, Ph:+91 484 2396478. 2394712, Fax:+91 484 2396506. mails@muthootgroup.com, www.muthootfinance.com

కంపెనీ యొక్క క్రింద తెలుపబడిన బ్రాంచిలనుండి మీరు పొందిన గోల్డ్ లోను యొక్క గడువు మించినప్పటికీ మీరు ఎటువంటి బకాయి చెల్లింపులు జరుపలేదు. అలానే పలుమార్లు నోటీసులు పంపించినప్పటికీ మీరు స్పందించలేదు మరియు చెల్లింపులు జరుపలేదు. అందు కారణంగా మీ యొక్క బంగారు ఆభరణాలను ఆయా బ్రాంచీలలో **21.05.2024, 10 AM** అను తేదీన వేలం వేయుటకు కంపెనీ వారు అను తేదీన వేలం వేయుటకు కంపెనీ వారు నిర్ణయించినారు. ఏదైనా కారణంచేత తెలుపబడిన తేదీలో వేలం జరగని పక్షాన, వేలందారుడు మీకు ఎటువంటి తదుపరి నోటీసు జారీచేయకుండా వేలమును వాయిదా వేసి తిరిగి వేలమును క్రింద తెలిపిన 2 వ వేలం తేదీలో లేదా తదుపరి ఏదైనా తేదీలలో క్రింద తెలిపిన చిరునామా వద్ద వేలం నిర్వహించడానికి అర్హత కలిగి ఉంటారు. వేలం తేదీలలో ఏమైనా మార్పులు ఉంటే జరపబడు స్థలంలో ఆ విషయం ప్రచురించబడును.

**2వ వేలం తేదీ: 27.05.2024, 04:00 PM, ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, డి. నెం. 6-4-88, 1వ అంతస్తు, వెంకటేశ్వర సదన్, గణేష్ బస్తీ, కొత్తగూడెం-507101 (కొత్తగూడెం జిల్లా) (1627).**

అశ్వరావుపేట- (AP)(3279)- MAL- 4762, 5879, 6048, 8195, 8343, 8372, 8399, భద్రచలం(4223)- MAL- 7231, 9944, 10071, 10270, కొత్తగూడెం (AP)(1627)- MAL- 7665, పాల్వంచ (AP)(2492)- MAL- 14743, MTL- 1060, ఎల్లందు- (AP)(3435)- MAL- 15645, 17408, 17412, 17717, 18214, 18758.

**2వ వేలం తేదీ: 27.05.2024, 02:00 PM, ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, 8-2-162, మొదటి అంతస్తు, నార్త్ కార్పరేషన్ బ్యాంక్, వైరా రోడ్, ఖమ్మం, 507001 (ఖమ్మం జిల్లా) (4265).**

ఖమ్మం - డిపో రోడ్డు(5036)- MAL- 346, MSL- 1072, ZIL- 10, ఖమ్మం(1015)- MAL- 6814, 8871, 9151, MML- 1833, ZIP- 32, మధిర-(AP)(2311)- MAL- 7922, 7937, MSL- 13798, సత్తుపల్లి- (AP)(3138)- MAL- 8101, MSL- 13059, ZIL- 81, వైర- (TE)(4751)- MAL- 1428, 2006, వైరా రోడ్ - ఖమ్మం(4265)- MAL- 7588.

గమనిక:- వేలం వేసే తేదీ (21.05.2024) కి ముందు కస్టమర్ గోల్డ్ ఆభరణాలను విడుదల చేయవచ్చు.
గమనిక:- గుర్తింపు కార్డ్/పాన్ (PAN) కార్డ్ నం./జీఎస్టీ సర్టిఫికెట్ ను సమర్పించ వలసిందిగా బిడ్డర్స్ కు అభ్యర్థన చేయబడింది.
(రిజిస్టర్డ్ డీలర్స్ అయిన సందర్భం లో) విజయవంతులైన బిడ్డర్స్ పూర్తి వేలం మొత్తాన్ని RTGS ద్వారా బదిలీ చేయాలి

Place : వరంగల్
Date : 17.05.2024

For Muthoot Finance Ltd,
M/s. SSR & Co., Law Associates, 1-19-72/1/2, Rukminipuri Colony,
Behind Spencers, ECIL Post, Hyderabad - 62.

ఇంటర్నేషనల్ లెస్బియన్ అండ్ గే అసోసియేషన్ (ఐయల్జిఏ)'తో పాటు 'ఇంటర్నేషనల్ గే అండ్ లెస్బియన్ హూమన్ రైట్స్ కమీషన్' సంయుక్తంగా 17 మే 2005న ప్రారంభించిన 'అంతర్జాతీయ హెూమోఫోబియా వ్యతిరేక దినం' సందర్భంగా ట్రాన్స్జెండర్ (లింగ మార్పిడి) వర్గ పౌరులు ఎదుర్కొంటున్న వివక్ష, చిన్న చూపు, నిరాదరణ, ఎగతాళికి గురి కావడం, పరుష మాటలను ప్రయోగిం చడం, భౌతిక దాడులు చేయడం, హింసాత్మక పోకడలకు వ్యతిరేకంగా లోతైన అవగాహన కల్పించుట జరుగుతోంది. 17 మే 1990న ఐరాస, డబ్ల్యూహెచ్ఓ నిర్ణయం ప్రకారం హెూమోసెక్సువాలిటీ (స్వలింగ సంపర్కం) అనేది మానసిక రుగ్మత కాదని తీర్మానించడానికి గుర్తుగా 17 మే రోజును ఈ దినం పాటించుట జరుగు

## 'థర్డ్ జెండర్' వర్గాలకు మానవ హక్కులు లేవా ?

తున్నది. ఫ్రాన్స్ లాంటి దేశాలు ఏక-లింగ లైంగిక సంపర్క వ్యక్తుల (సేమ్ సెక్స్) మధ్య వివాహాలను కూడా అనుమతించడం జరిగింది. హెూమోఫోబియా, బయో ఫోబియా, ట్రాన్స్ఫోబియా వర్గ ప్రజల సమస్యల్ని అర్థం చేసుకొని, వారి మానవ హక్కులకు విఘాతం కలుగకుండా తగు చర్యలు తీసుకోవాలనే సందేశాన్ని ఈ వేదిక కల్పిస్తున్నది. లెస్బియన్, గే, బయోసెక్సువల్, ట్రాన్స్జెం డర్లు (యల్జిబిటి) స్వతంత్రంగా, స్వేచ్ఛగా జీవించలేక పోతున్నారని, వీరిని నేరస్థులుగా చూసే దేశాలు కూడా ఉన్నాయని తెలుసుకోవాలి. యల్జిబిటి వర్గ ప్రజలు సభ్య సమాజానికి దూరంగా, పలు మానసిక సమస్యలతో సతమతం అవుతూ, అనునిత్యం భయం భయంగా బతుకుత ున్నారని, దీనినే హెూమోఫోబియా అంటారని తెలుసు కోవాలి. లెస్బిఫోబియా, గేఫోబియా, బయోఫోబియా, ట్రాన్స్ఫోబియా లాంటివి అన్నీ హెూమోఫోబియా పరిధిలోకి వస్తాయని అర్థం చేసుకోవాలి. యల్జిబిటి వర్గానికి చెందిన ప్రజల్ని ఆదరించడం, పరుషంగా మాట్లాడక పోవడం, సున్నితంగా ప్రవర్తించడం, సాధారణ జన జీవన స్రవంతిలో కలుపుకోవడం, వారి హక్కుల్ని కాపాడటం, వారితో స్నేహితుల్లా మెలగడం, వారికి అన్ని వసతులు కల్పించడం, సాధారణ మనుషులుగా చూడడం, సంఘీభావాన్ని తెలియచేయటం లాంటి కార్యక్రమాలను చేపట్టాలి. అంతర్జాతీయ హెూమోఫోబియా వ్యతిరేక దినం - 2024 నినాదంగా 'ఎవ్వరినీ నిర్లక్ష్యం చేయవద్దు : అంతరికీ సమానత్వం, స్వేచ్ఛ, న్యాయం' అనే అంశాన్ని తీసుకున్నారు. హెూమోఫోబియాకు లోనైన ప్రజల్లో మానసిక ఒత్తిడి పెరిగి ఆత్మహత్యలు చేసుకునే దుస్థితి కూడా రావచ్చని మనందరం గమనించి వారి మానవ హక్కులను గౌరవించాలి. ఇండియాలో 2.5 మిలియన్ల యల్జిబిటి వర్గ ప్రజలు ఉన్నారని, అనేకులు బయటకు చెప్పడానికి భయపడుతూ, హెూమోఫోబియాకు లోనవుతున్నారని తెలుస్తున్నది. భారత సమాజంలో 'థర్డ్ జెండర్' భావన విస్తృతంగా వినియోగించుట జరుగుతుంది. 2017లో సుప్రీమ్ కోర్టు యల్జిబిటి వర్గాన్ని గుర్తించడం, 2018లో 'గే సెక్స్'ను చట్టబద్ధం చేయడం, స్వతంత్ర భావనలను వ్యక్తం చేయడానికి అనుమతిని ఇచ్చింది. భారత యల్జిబిటి వర్గం మానసిక, భౌతిక, భావోద్వేగ, ఆర్థిక వివక్షకు గురికావడమే కాకుండా కుటుంబ ఆదరణ, పోలీసుల రక్షణ కూడా కోల్పోవడం విచారకరం. కౌమార దశలోని యువతకు నిర్వహిస్తున్న 'సాథియా' విద్యా పథకంలో భాగంగా స్వలింగ సంపర్కం గూర్చి కూడా భోధించడం జరుగుతోంది. యల్జిబిటి సమూహాలు హింస, నిరుద్యోగం, వివక్ష, కుటుంబం వెలివేయడం, పాఠశాలల్లో వేదింపులు, సమాజ చిన్న చూపు లాంటి అసంఖ్యాక సమస్యలతో హెూమోఫోబియాకు గురికావడం అనాదిగా జరుగుతోంది. ఇలాంటి పరిస్థితుల్లో యల్జిబిటి జనులు నిరక్షరాస్యత, పేదరికం, మానసిక శారీరక అనారోగ్యం, శ్రమ దోపిడి, హక్కుల తరిగి పోవడం, హింసాత్మక దాడులు పెరగడం లాంటి సమస్యలు ఉత్పన్నం అవుతున్నాయి. హెూమోఫోబియా ఉచ్చులో చిక్కి మనిషిలా గుర్తించబడని దుస్థితిలో దుర్భర బతుకులు ఈడ్చుతున్న యల్జిబిటి వర్గాల ప్రజలను చులకనగా చూడకుండా సాటి మనుషులుగా ఆదరిస్తూ మానవత్వాన్ని ప్రదర్శిద్దాం.

పాఠకులు, విశ్లేషకులు, రచయితలు తమ రచనలు క్రింది చిరునామాకు గానీ సూర్య దినపత్రిక ఎడిటోరియల్ మెయిల్ ఐడికి గాని పంపవలసినదిగా మనవి మెయిల్ :
suryaeditpage@gmail.com

SPR publications, Surya Soudha, Plot.No: 185, M.C.H. NO.258/1/185, siddi vinayaka nagar, Ayyappa Society Opp: Hi-Tech City, Hyderabad - 500 072.


# ఏ సిద్ధాంతం లేని తెలంగాణ (జాతీయ) పార్టీ

- జాతీయ రాజకీయాలు శాసిస్తామని చతికిల్లపడ్డ వైనం
- శాసనసభ్యులను సైతం కాపాడుకోలేని పరిస్థితి
- లోక్ సభకు అభ్యర్ధులను వెతుక్కునే స్థితి
- దేశ పరిస్థితులపై విమర్శలు తప్ప తన వ్యవహారంపై వెనకడుగు
- తెలంగాణ రాష్ట్రంలో ఎన్ఈపి 2020 ని అమలు చేయని అధినేత

డా. శ్రీరాములు గోసికొండ
81069 86902

ఒక సంవత్సర క్రితం దేశ రాజకీయాల్లో చక్రం తిప్పుదామని ఉవ్విళ్ళూరిన బిఆర్ఎస్ పార్టీ, ఇప్పుడు వాటి జోలికే పోవడంలేదు. ఈ మధ్య కాలంలో బిఆ ర్ఎస్ అగ్ర నాయకత్వం ఎన్నడూ జాతీయ రాజకీయాల గురించి మాట్లాడకపోగా, సొంత రాష్ట్రంలోనే లోక్ సభ స్థానాల్లో పోటీ చేయడానికి అభ్యర్థుల కోసం దేవులాడే పరిస్థితి కొనితెచ్చుకుంది. టి(బి)ఆర్ఎస్ పార్టీ, పేరుకైతే జాతీయ పార్టీగా మారిందిగానీ,తన మ్యానిఫెస్టో విడుదల చేయలేదు. దేశం ఎదుర్కొంటున్న ముఖ్య సమస్యలను పరిష్కరించడంతో పాటుగా, దేశ ప్రజల సంక్షేమానికి ఎటువంటి పథకాలు తీసుకువస్తారో విపులంగా వివరించాలి. అంటే జాతీయ స్థాయిలో బిఆర్ఎస్ పార్టీ యొక్క విధానాలు దేశ ప్రజల ముందుంచాలి. రోజురోజుకూ పడిపోతున్న రూపాయి విలువను కాపాడి ద్రవ్యోల్బణాన్ని అదుపులోకి తెచ్చే వ్యూహాన్ని, ఆర్థికరేటు పెంపుదలకు మార్గాలను వెల్లడంచాలి. పొరుగు దేశాలతోపాటుగా అభివృద్ధి చెందిన దేశాలతో, గల్ఫ్ దేశాలతో సత్సంబంధాలు కొనసాగించడానికి ఎటువంటి విదేశీ విధానాన్ని పాటిస్తారో బిఆర్ఎస్ వివరించాల్సి ఉంటుంది. విదేశాల్లో గుట్టలుగా పోగైన నల్లధనం, మాదక ద్రవ్యాల కట్టడి, తీవ్రవాదుల చొరబాట్లు, ఉమ్మడి పౌర స్మృతి, పౌర సవరణ బిల్లు, కులగణన, మద్యపాన నిషేధం వంటి అంశాలపై బిఆర్ఎస్ ఒక స్పష్టమైన ప్రకటన చేయాలి. పెట్రోల్, డీజిల్ ధరలు, వంటగ్యాస్ ధరలు, ఉల్లి రేట్లు సామాన్యున్ని ఉక్కిరిబిక్కిరి చేస్తున్నాయి. వీటిని ఏ రకంగా కట్టడి చేస్తారో దేశ ప్రజల ముందుంచాలి. మరోవైపు పునరుద్ధరించబడే పర్యావరణహిత వనరుల వాడకాన్ని ప్రోత్సహించడానికి ఎటువంటి చర్యలు తీసుకుంటారో చెప్పాలి. దీనివల్ల సాంప్రదాయ శిలాజ ఇంధనాల వాడకం తగ్గుతూ, దేశంలోని మెట్రో నగరాలతోపాటు పెద్ద నగరాల్లో నివాసముండే ప్రజానీకం యొక్క ఆయుర్దాయం పెరుగుతుంది. బిఆర్ఎస్ పార్టీ అధికారంలో ఉన్నప్పుడు తెలంగాణ రాష్ట్రంలో అమలు చేసిన సంక్షేమ పథకాలన్నింటినీ అన్ని రాష్ట్రాల్లో అమలుచేస్తారా లేక ఆయా రాష్ట్రాల ఆర్థిక-సామాజిక నేపథ్యాన్ని దృష్టిలో పెట్టుకొని వేర్వేరు స్కీములు తెస్తారా అనే విషయం స్పష్టంగా చెప్పాలి. దేశం ఎన్నో ఏళ్ళుగా ఎదుర్కొంటున్న ప్రధాన సమస్యలైన పేదరికం, నిరుద్యోగం, నిరక్షరాస్యత, జనాభా నియంత్రణ, తాగునీటి సమస్యలకు ఏ చర్యలు తీసుకుంటారో బిఆర్ఎస్ పార్టీ వివరించాలి. అలాగే, రాష్ట్రాల మధ్య నదీ జలాల పంపకం, నదుల అనుసంధానం, వ్యవసాయాభివృద్ధి కోసం భారీ-మధ్య తరహా సాగునీటి ప్రాజెక్టుల నిర్మాణం, ప్రధాన పంటలకు మద్దతు ధరలు వంటి వాటిపై విస్పష్ట విధానాన్ని ప్రకటించాలి. కునారిల్లుతున్న గ్రామీణ ఆర్థిక వ్యవస్థకు ఎలా ఊతం ఇస్తారో చెప్పాలి. ముఖ్యంగా వ్యవసాయం రంగం, చేనేత రంగం, కులవృత్తులు, హస్తకళలపై ఆధార పడ్డ వర్గాలకు వెన్నుదన్నుగా నిలుస్తూ, వారికి స్వాంతన ఎలా చేకూర్చుతారో దేశ ప్రజలకు తెలియజెప్పాలి, మరోవైపు ఉపాధి కల్పనకు ఎటువంటి విధానాలు తీసుకుంటారో వివరించాలి. దేశంలో పరిశోధన, నవకల్పన, ఆవిష్కరణలను ఏ విధంగా ప్రోత్సహిస్తారో చెప్పాలి.

దేశవ్యాప్తంగా పరిశ్రమలు స్థాపించడానికి విదేశీ పెట్టుబడిదారులకు ఎటువంటి ప్రోత్సాహకాలు కల్పిస్తారో వివరించాలి. మహిళలపె అత్యాచారాల కట్టడికి, దళితులపై దాడులు నిర్మూలనకు, ఆదివాసుల అభివృద్ధికి, మైనారిటీల సంక్షేమానికి తీసుకునే చర్యల గురించి



తెలియపరచాలి. దేశ సమగ్రత దెబ్బతినకుండా, అన్ని రాష్ట్రాల ప్రయోజనాలు ఎలా కాపాడుతారో దేశ ప్రజలకు వివరించాలి. పరిపాలనా సౌలభ్యం కోసం దేశంలో కొత్త రాష్ట్రాల ఏర్పాటు, అర్హతున్న రాష్ట్రాలకు ప్రత్యేక హెూదా ఇవ్వడం, సమాఖ్య వ్యవస్థను సమర్థవంతంగా కొనసాగిస్తూ ఎటువంటి పక్షపాతం లేకుండా అన్ని రాష్ట్రాలకు నిధుల కేటాయింపు చేసే విధానాన్ని దేశ ప్రజలకు చెప్పాలి. బిఆర్ఎస్ హయాంలో ఎన్ఈపి 2020 ని తెలంగాణ రాష్ట్రంలో అమలు చేయనేలేదు. అందువల్ల దేశాభివృద్ధిలో ప్రధాన పాత్ర పోషించే విద్యారంగంపై వారి జాతీయ విధానాన్ని వెల్లడించాలి. కంద్ర ఎన్నికల సంఘం లోక్ సభ ఎన్నికల నగారా మోగించి నెల రోజులు దాటి, మొదటి దశ లోక్ సభ ఎన్నికలు మిగిసినా కూడా బిఆర్ఎస్ పార్టీ తన జాతీయ విధానాలు వెల్లడించనే లేదు. ప్రతీ జాతీయ పార్టీకి ఒక సిద్ధాంతం, విధానమంటూ ఉంటుంది. ఒకప్పుడు సిపిఐ, సిపిఎం లను తోక పార్టీలని ఎద్దేవా చేసిన ఆ పార్టీ అధినాయకత్వం, ఇప్పుడు జాతీయ స్థాయిలో వారిదే తోక పార్టీగా మారిపోయింది. ఏది ఏమైనా, తనకు పురుడుపోసిన తెలంగాణను మరచిపోయి, ఎటువంటి సిద్ధాంతం లేకుండానే బిఆర్ఎస్ గా జాతీయ రాజకీయాల్లోకి రావడం ఒక చారిత్రక తప్పిదం. తెలంగాణ అసెంబ్లీ ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాతగానీ జ్ఞానోదయం గాని ఆ పార్టీ పెద్దలు, బిఆర్ఎస్ ను టిఆర్ఎస్ గా మార్చే ఆలోచనలు చేస్తున్నామని చెప్పడం కొసమెరుపు.

# ప్రజాస్వామ్య పాలకులపై ప్రజల నమ్మకం సడలుతోందా ?

- నిరంకుశ లేదా అధికారవాద పాలకులు కావాలన్న యోచనలు
- ప్రజాస్వామ్యం వద్దు, పెట్టుబడిదారీ వ్యవస్థలే ముద్దు తీరుగా ఆలోచనలు
- మానవీయ విలువలు పలుచబడేలా చేస్తున్న జనాభా విస్ఫోటనం
- పర్యావరణ పరిరక్షణ యజ్ఞంలో భారత్ది అథమ స్థానం ఆందోళనకరం
- లాభాలతో బడా కార్పొరేట్లు - కుటుంబ శ్రేయస్సు చూడలేని స్థితిలో పేదలు

డా: బుర్ర మధుసూదన్ రెడ్డి
9949700037

ప్రపంచవ్యాప్తంగా 24 ప్రముఖ దేశాల్లో నిర్వహించిన సర్వే వివరాల ప్రకారం సగటున 59 శాతం ప్రజలు బహు-పార్టీ ప్రజాస్వామ్య దేశ పాలకుల పాలనపై అసంతృప్తితో ఉన్నారని, 74 శాతం జనులు ఎన్నికైన నాయకులు పౌరుల ఆలోచనలు/అభిప్రాయాలను బుట్టదాఖలా చేస్తున్నారని, ఏ ఒక్క రాజకీయ పార్టీ కూడా తమ అవసరాలను పట్టించుకోవడంలో విఫలం అయ్యాయని 42 శాతం ప్రజలు తేల్చారు. ప్రజాస్వామ్య వ్యవస్థలపై అసంతృప్తి అధికంగా ఉండడమే కాకుండా పలు దేశాల్లో క్రమంగా పెరగడం జరిగిందని ఇటీవల విడుదలైన "ప్యూ రీసెర్చ్ సెంటర్" అధ్యయనాలు వెల్లడిస్తున్నాయి. ప్రజల కనీస అవసరాలైన ఆర్థిక వెసులుబాటు, ఉద్యోగ ఉపాధులు, కనీస వేతనాలు, ద్రవ్యోల్బణ అదుపు, సామాజిక భద్రత, మౌళిక వసతుల కల్పన, ప్రజారోగ్యం, పేదరికం, అవిద్య లాంటి సమస్యలకు సమాధానాలు వెతకడంలో ప్రజాస్వామ్య పాలకులు ఆశించిన స్థాయిలో పని చేయడం లేదని తేలింది. ప్రజాస్వామ్య వ్యవస్థలో ఎన్నికైన నాయకులు నిష్పాక్షిక పాలనను అందించడానికి ఆరోగ్యకర ప్రజాస్వామ్య పాలనకు మరి కొన్ని వ్యవస్థీకృత మార్పులు తీసుకురావాలని ప్రజలు అభిప్రాయపడుతున్నారు. అర్హత కలిగిన మహిళలు/పేద వర్గాల ప్రజలు ఎన్నికైనట్లైతే పాలన మెరుగ్గా ఉంటుందని, మత విశ్వాసాలు మెండుగా ఉన్న పాలకుల పట్ల అధిక ప్రజలు సదాభిప్రాయంతో లేరని కూడా తేలడం విశేషం. బలమైన నాయకత్వం ఉంటేనే మేలు ఎక్కువగా జరుగుతుందని కూడా ప్రజలు నమ్మడం గమనించారు. ప్రజాస్వామ్య పాలకుల కన్న నిరంకుశ లేదా అధికారవాద పాలకులు కావాలని ఇండియాలో 85 శాతం, ఇండోనేషియాలో 77 శాతం, దక్షిణ ఆఫ్రికాలో 66 శాతం, బ్రెజిల్లో 57 శాతం అభిప్రాయపడగా యూకెలో 37 శాతం, యూఎస్లో 32 శాతం మంది నమ్మడం విచిత్రంగా ఉన్నది. ప్రజాస్వామ్య ప్రభుత్వాల ఆర్థిక పథకాల రచనపై నమ్మకం సడలడం, సగటు తలసరి ఆదాయాలు పెరిగినప్పటికీ ధనికులు త్వరగా అత్యధిక సంపన్నులుగా ఎదుగుతున్నారని, పేదలు పేదరికంతోనే సంసార సాగరాల్లో కష్టంగా ఈదుతూ అసమానతలను పెంచడం జరుగుతున్నట్లు గమనించారు. పాలకుల ప్రయోజనాల కోసం పర్యావరణ విచ్ఛిన్న పథకాలు, సంపన్న కార్పొరేట్లకు పన్నుల్లో అధిక రాయితీలు, కార్మికుల వేతనాల్లో స్వల్ప వృద్ధి లాంటి ఆలోచనలే రాజ్యమేలుతున్నాయని తెలుస్తున్నది. పెరుగుతున్న ప్రపంచ ఆర్థిక వ్యవస్థ, జనాభా విస్ఫోటనం వల్ల మానవీయ విలువలు పలుచబడుతున్నాయని స్పష్టం అవుతున్నాయి. రాజకీయాలు, ఆర్థిక వ్యవస్థ విడదీయరాని సంబంధాన్ని పెనవేసుకుంటున్నాయి. ఆధునిక రాజకీయ నాయకులు, సంపన్నులు ఆస్తులను అపరిమితంగా పెంచుకోవడానికి ప్రజాస్వామ్య చట్టాలను చుట్టాలుగా మార్చుకుంటున్నారని అధ్యయనాలు తెలుపుతున్నాయి. ప్రజాస్వామ్య సంస్థలు బలహీనపడుతూ పెట్టుబడిదారీ వ్యవస్థలను ప్రోత్సహిస్తున్నారు. గుండె నిపుణులు మార్పిడితో ప్రాణం పోస్తున్నారు. మెదడు నిపుణులు పని తీరును మెరుగుపర్చుతున్నారు. కాని మానవీయ విలువలను, బడుగుల ఆకలి కేకలను, పర్యావరణ అనారోగ్యాలను మెరుగు పరిచే నాథుడే కరువైనాడు. ఆధునిక జీవనశైలి భ్రాంతిలో శిలాజ ఇంధనాలను విచక్షణారహితంగా వాడడంతో పర్యావరణ విధ్వంసం, వాతావరణ ప్రతికూల మార్పులు అనుభవంలోకి వస్తున్నాయి. నీటి నిల్వల పట్ల నిర్లక్ష్యంతో నేడు గుక్కెడు నీటికి నానాతిప్పలు పడాల్సిన అగత్యం ఏర్పడింది. ఆధునిక భారతం తాగు నీటికి సహితం తహతహలాల్సిన దుస్థితి రావడం ఖండనీయం.

ప్రపంచ జనాభాలో భారతం 17.5 శాతం ఉన్నది. ప్రపంచ నేల విస్తీర్ణంలో భారత్ 2.4 శాతం మాత్రమే ఉన్నది. పాలకుల పుణ్యమా అని 2014 వివరాల ప్రకారం 178 దేశాల పర్యావరణ నిర్వహణ సూచీలో భారత్కు 155వ స్థానం దక్కగా, 2022లో 180 దేశాల జాబితాలో భారత్ చివరన 180వ స్థానానికి దిగజారడం పాలకుల పాలనకే కాకుండా ప్రజలకు ప్రమాద హెచ్చరికగా తీసుకోవాలి. మన




పాలకుల అప్రాధాన్య పథకాలతో వాతావరణ ప్రతికూల మార్పులు చోటు చేసుకుంటూ ఆర్థికాభివృద్ధికి అడ్డుకట్ట వేస్తూ అసమానతల అగాధాలను పెంచుతూ తమ ఉనికినే ప్రమాదంలోకి నెట్టుతున్నారని జనం అభిప్రాయపడుతున్నారు. నేటి రాజకీయ నాయకులు కొన్ని సందర్భాల్లో అన్ని విషయాలు తెలిసి 'నక్కల' వలె మరి కొన్ని సందర్భాల్లో ఒకే విషయంలో పూర్తి అవగాహన కలిగిన 'ముళ్ల పందుల' వలె పాలన నిర్ణయాలు తీసుకోవాలి. దురదృష్టవశాత్తుగా పాలకులు ఏ పథకాలు చేపట్టినా దాని వెనుక ఓటర్ల ఆకర్షణ, స్వార్థపూరిత ఆలోచనలు దాగి ఉంటున్నాయి.

బడా వ్యాపారవేత్తలు లాభాల లెక్కల్లో సాధారణ కుటుంబాలు సభ్యులందరి శ్రేయస్సును కోరుకుంటున్నారు. మహిళలు సంపాదించినా ఆర్థిక స్వేచ్ఛకు ఆమడ దూరంలో నిలుస్తున్నారు. కుటుంబ యోగక్షేమాలకు మహిళలే పునాదులుగా నిలుస్తున్నారు. పురుషుల కన్న స్త్రీలు ఎక్కువ కష్టపడుతున్నప్పటికీ ప్రాధాన్యంలో పాతాళాన నిలుస్తున్నారు. ప్రపంచ మానవాళి అధిక సంరక్షణ, తక్కువ పోటీని కలిగి ఉండే విధంగా పాలకుల పాలన కొనసాగాలి. పురుషులను చూసి మహిళలు నేర్చుకోవడానికి బదులు మహిళల ఓపిక, ఆర్థిక క్రమశిక్షణ, కుటుంబ శ్రేయో చర్యల విషయాలను చూసి పురుష పుంగవులు నేర్చుకొని సమానత్వ సుస్థిర సమాజ నిర్మాణానికి దోహదపడే రీతిలో పాలకులు అడుగులు వేయాలని కోరుకుందాం.

# హిందూపురంలో తక్కువ ఓటింగ్ ఎందుకట?

- రాష్ట్రంలో 81.86శాతం పోలింగ్ నమోదైనట్టు ఈసీ లెక్క
- హిందూపూర్ లో ఈ సారి 77.82 శాతం పోలింగ్
- ఇది గతం కంటే రెండు శాతం తక్కువే
- ఓటర్ మొబలైజేషన్ జరగలేదంటున్న జనం
- అయినా హేట్రిక్ కొడతానంటున్న బాలయ్య

జొన్నలగడ్డ కామేశ్వరరావు
99499 12714

ఆంధ్రప్రదేశ్ లో పోలింగ్ ముగిసి నాలుగు రోజులైంది. రాష్ట్రంలో పోలింగ్ శాతం ఎంతన్నది అధికారికంగా ఎన్నికల సంఘం ప్రకటించింది. రాష్ట్రంలో మొత్తం 81.86శాతం పోలింగ్ నమోదైంది. ఇది 2019 ఎన్నికలలో నమోదైన పోలింగ్ కంటే రెండు శాతం ఎక్కువ. సాధారణంగా అధిక ఓటింగ్ యాంటీఇంకంబెన్సీకి తార్కానమని రాజకీయ పండితులు చెబుతారు. ఫలితాలు కూడా అలాగే వస్తుంటాయి. ఈ సారి ఆంధ్రప్రదేశ్ లో రాష్ట్ర సగటు ఓటింగ్ కంటే కీలక నియోజకవర్గాలలో అధిక పోలింగ్ జరిగింది. ఉదాహరణకు చెప్పాలంటే తెలుగుదేశం అధినేత పోటీ చేసిన కుప్పంలో, వైసీపీ అధినేత పోటీ చేసిన పులివెందులలో, అలాగే జనసేనాని పోటీలో ఉన్న పిఠాపురంలో, తెలుగుదేశం జాతీయ కార్యదర్శి పోటీలో ఉన్న మంగళగిరిలో రాష్ట్ర సగటు కంటే అధిక పోలింగ్ నమోదైంది. అయితే ఆశ్చర్యకరంగా నందమూరి బాలకృష్ణ పోటీ చేసిన హిందుపూర్ నియోజకవర్గంలో మాత్రం ఓటింగ్ తగ్గింది. హిందూపూర్ లో ఈ సారి 77.82 శాతం పోలింగ్ నమోదైంది. ఇది 2019 ఎన్నికలలో నమోదైన పోలంగ్ కంటే కూడా స్వల్పంగా తక్కువ. దీంతో హిందూపూర్ లో తక్కువ ఓటింగ్ నమోదు కావడానికి కారణాలపై విస్తృత చర్చ జరుగుతోంది. ఇక్కడ నుంచి 2014, 2019 ఎన్నికలలో తెలుగుదేశం అభ్యర్థి బాలకృష్ణ విజయం సాధించారు. ఈ సారి ముచ్చటగా మూడో సారి కూడా విజయకేతం ఎగురవేసి హ్యాట్రిక్ కొట్టాలన్న ఉత్సాహంతో ఉన్నారు. అయితే హిందూపూర్ లో రాష్ట్ర సగటు కంటే పోలింగ్ తక్కువ నమోదు కావడానికి కారణం ఏమిటి? ఇక్కడ పరిస్థితి వైసీపీకి అనుకూలంగా ఏమైనా ఉందా అన్న సందేహాలు కొందరిలో వ్యక్తం అయ్యాయి. అయితే హిందూపుర్ తెలుగుదేశం పార్టీకి కంచుకోట. తెలుగుదేశం ఆవిర్భావం నుంచీ ఇక్కడ ఆ పార్టీ ఓడిపోయిన పరిస్థితి లేదు. ఇక బాలకృష్ణ విషయానికి వస్తే ఆయన హిందూపూర్ నుంచి 2014, 2019 ఎన్నికలలో విజయం సాధించారు. రాష్ట్ర వ్యాప్తంగా జగన్ గాలి వీచిన 2019 ఎన్నికలలో కూడా ఆయన ఘన విజయం సాధించారు. అంతే కాదు 2014 ఎన్నికలలో సాధించిన మెజారిటీ కంటే ఎక్కువ సాధించారు. ఆ ఎన్నికలలో రాయలసీమ మొత్తంలో తెలుగుదేశం కేవలం మూడంటే మూడు స్థానాలలోనే విజయం సాధించింది. అంతే కాదు ఆ ఎన్నికలలో చంద్రబాబు మెజారిటీ కూడా భారీగా తగ్గింది. అటువంటి ప్రతికూల పరిస్థితుల్లో కూడా బాలకృష్ణకు హిందుపూర్ ఓటర్లు బ్రహ్మరథం పట్టారు. మరి అటువంటిది అంతా సానుకూలంగా ఉన్న ఈ సమయంలో హిందుపూర్ లో ఓటింగ్ శాతం తక్కువ నమోదు కావడమేమిటన్న ప్రశ్నకు పరిశీలకులు హేతుబద్ధంగా ఇస్తున్న విశ్లేషణ ఏమిటంటే.. హిందుపూర్ లో వైసీపీ ప్రచారం సమయంలోనే కాడె వదిలేసింది. ఈ నియోజకవర్గంలో విజయంపై వైసీపీకి ఆశల్లేకపోవడంతో ఆ పార్టీ ప్రచారం కూడా పేలవంగా సాగింది. ఇక్కడ బాలకృష్ణ ప్రత్యర్థిగా తెలుగుదేశం తరఫున దీపిక నిలబడ్డారు. నియోజకవర్గంలో ఆమె ప్రచారం అత్యంత పేలవంగా ఉంది. అంతే కాకుండా హిందుపూర్ నియోజకవర్గ వైసీపీలో గ్రూపు విబేదాలు తీవ్రంగా ఉన్నాయి. ఆ పార్టీ నేతల మధ్య ఐక్యత లేదు. తన విజయం పట్ల పూర్తి విశ్వాసంతో ఉన్న బాలకృష్ణ హిందూపూర్ తో పాటు కూటమి అభ్యర్థుల విజయానికి రాష్ట్ర వ్యాప్తంగా పర్యటించారు. ఇక షెడ్యూల్ ప్రకటనకు ముందు వెలువడిన దాదాపు డజనుకు పైగా సర్వేలన్నీ కూడా హిందూపూర్ లో బాలకృష్ణ విజయం నల్లేరు మీద బండినడకేనని పేర్కొన్నాయి. ఇక పోల్ మేనేజ్ మెంట్ విషయంలో కూడా హిందుపూర్ లో వైసీపీ ఘోరంగా విఫలమైంది. ఓటర్లను పోలింగ్ బూత్ లకు తీసుకువచ్చే ప్రయత్నం కూడా ఆ పార్టీ చేయలేదు. ఇక పోలింగ్ శాతం తక్కువగా ఉండడానికి హిందూపురం అర్బన్ ఓటర్లు పోలింగ్ బూత్ లకు రాలేదనీ, అలాగే ఇక్కడ నుంచి వలస వెళ్లిన వారికి ఓటింగ్ కు వచ్చేలా చేయడానికి పెద్దగా ప్రయత్నాలు జరగలేదనీ అంటున్నారు. సిట్టింగ్ ఎమ్మెల్యే విజయంపై ధీమా ఉండటంతో తెలుగుదేశం పార్టీ కూడా వలస వెళ్లిన వారిని



రప్పించేందుకు పెద్దగా కృషి చేయలేదని అంటున్నారు. హిందుపూర్ లో బాలయ్య పై ఎలాంటి వ్యతిరేకతా లేకపోవడం వల్లనే ఓటింగ్ శాతం పెరగలేదనీ, పడిన ఓటంతా సానుకూల ఓటేనని పరిశీలకులు విశ్లేషిస్తున్నారు. కాగా హిందూపురంలో తాను ప్రారంభించిన ఆరోగ్య రథం ప్రతీ రోజు ఓ గ్రామానికి వెళ్తి.. ప్రజలకు ఉచితంగా వైద్య సేవలు అందించి.. మందులిస్తారు. అయితే ఆరోగ్య పరంగా పెద్ద సమస్య ఉంటే.. పెద్ద ఆసుపత్రులకు వెళ్లాలంటూ వారిని రిఫర్ చేసి.. తక్కువ ఖర్చుతో అక్కడ వైద్యం అందేలా చర్యలు సైతం తీసుకొంటారు. పల్లెటూళ్లులో ప్రాథమిక ఆరోగ్య కేంద్రాలు సరిగ్గా పని చేయడం లేదు. దీంతో టీడీపీ తీసుకు వచ్చిన ఆరోగ్య రథాలకు ప్రజల్లో భారీగా డిమాండ్ ఏర్పడుతోంది. ప్రజల ఆకలిని తీర్చడంతో పాటు వారి ఆరోగ్య సమస్యలు పరిష్కరించేందుకు మామా అల్లుళ్లు నడుం కట్టారు. గత ప్రభుత్వ హాయాంలో ప్రభుత్వాసుపత్రుల్లో మెరుగైన సేవలు అందేవనీ, కానీ జగన్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత.. ప్రభుత్వ వైద్యం సరిగా అందడం లేదనీ ప్రజల నుంచి ఫిర్యాదులు వెల్లువెత్తుతున్న నేపథ్యంలో బాలయ్య, లోకేశ్ ప్రజారోగ్యంపై దృష్టి పెట్టి ఆరోగ్య రథాలను జనంలోకి పంపించడం పట్ల జనంలో హర్షం వ్యక్తం అవుతోంది.

# మూడు రోజుల వరుస లాభాలకు విరామం.

మూడు రోజుల వరుస లాభాలకు విరామం.. నష్టాల్లో సూచీలు ముంబయి: దేశీయ స్టాక్ మార్కెట్ సూచీలు నష్టాల్లో ముగిశాయి. హెచ్డీఎఫ్సీ బ్యాంక్లో అమ్మకాల ఒత్తిడి, విదేశీ మదుపరుల విక్రయాలు సూచీలను పడేశాయి. దీంతో మూడు రోజుల వరుస లాభాలకు బ్రేక్ పడింది. నిఫ్టీ 22,200 వద్ద ముగిసింది. సెన్సెక్స్ ఉదయం 73,200.23 (క్రితం ముగింపు 73,104.61) పాయింట్ల వద్ద లాభాల్లో ప్రారంభమైంది. రోజంతా ఒడుదొడుకులు ఎదుర్కొంది. ఇంట్రాడేలో 72,822.66 - 73,301.47 మధ్య కదలాడింది. చివరికి 117.58 పాయింట్ల నష్టంతో 72,987.03 వద్ద స్థిరపడింది. నిఫ్టీ 17.30 పాయింట్లు నష్టంతో 22,200.55 వద్ద ముగిసింది. డాలరుతో రూపాయి మారకం విలువ 83.50గా ఉంది.
సెన్సెక్స్లో భారతీ ఎయిర్టెల్, పవర్గ్రిడ్ కార్పొరేషన్, ఎన్టీపీసీ, మహీంద్రా అండ్ మహీంద్రా, హెచ్సీఎల్ టెక్నాలజీస్ లాభపడగా.. ఏషియన్ పెయింట్స్, టాటా మోటార్స్, హెచ్డీఎఫ్సీ బ్యాంక్, జేఎస్డబ్ల్యూ, సన్ ఫార్మా షేర్లు నష్టాల్లో ముగిశాయి. అంతర్జాతీయ మార్కెట్లో బ్రెంట్ క్రూడ్ బ్యారెల్ ధర 82.46 డాలర్ల వద్ద కొనసాగుతోంది. ఆసియా మార్కెట్లలో టోక్యో లాభపడగా.. షాంఘై మార్కెట్లు నష్టపోయాయి. హాంకాంగ్, దక్షిణ కొరియా మార్కెట్లకు ఇవాళ సెలవు.




## నైకా పింక్ సమ్మర్ సేల్




నైకా ఫ్రైవ్ ప్లాటినం మరియు గోల్డ్ వినియోగదారులకు మే 9న ప్రారంభ యాక్సెస్ ప్రారంభమవుతుంది మరియు అందరికీ మే 10, ఇది సంవత్సరంలో ఆ సమయం నీరు వెచ్చగా ఉన్నప్పుడు, ఒప్పందాలు వేడిగా ఉంటాయి, కాబట్టి ఇది పొదువును నానబెట్టడానికి సమయం! మీరు, మేము, మే 10ఇది ఒక తేదీ! కాబట్టి, మీ కోరికల జాబితాలను సిద్ధంగా ఉంచుకోండి ఎందుకంటే నైకా మరియు నైకా ఫ్యాషన్ యొక్క పింక్ సమ్మర్ సేల్ ఇక్కడ ఉంది! మీకు ఇష్టమైన చర్మ సంరక్షణ సేవకులు, మేకప్ తప్పనిసరిగా కలిగి ఉండాలి. హెయిర్కేర్ హీరోలు మరియు వారాంతపు ఫిట్లు, అన్నీ మీ వాలెట్ని నవ్వించే ధరలకు! పట్టణంలోని అత్యుత్తమ అందం మరియు ఫ్యాషన్ దొంగతనాలతో పాటు, మేము మా పింక్ సమ్మర్ సేల్ షాపర్ల కోసం ప్రత్యేకమైన బహుమతులు, ఆశ్చర్యకరమైన విందులు మరియు ప్రత్యేక పెర్కతో కొన్ని అదనపు ఆనందాన్ని అందజేస్తున్నాము. మేము మీకు అన్ని వేసవి సౌందర్య సాధనాలను అందిస్తున్నాము. కల్ట్ ఫేవరెట్ల నుండి బ్యూటీ స్టేపుల్స్ వరకు విలాసవంతమైన ఆనందాల వరకు, లాక్మే, మేబెల్లైన్, నైకా కాస్మెటిక్స్ మరియు లోరియల్ ప్యారిస్ వంటి 3000+ బ్రాండ్లపై 50% వరకు తగ్గింపును పొందండి.

## ఏపీఎల్ అపోలో 'రూఫ్ టఫ్' కొత్త టీవీసీ లాంచ్




భారతదేశంలోని ప్రముఖ బ్రాండెడ్ స్టీల్ ట్యూబ్ తయారీదారు ఎపిఎల్ అపోలో స్టీల్ ట్యూబ్స్ లిమిటెడ్ బాలీవుడ్ సూపర్ స్టార్ అక్షయ్ కుమార్ నటించిన కొత్త టెలివిజన్ వాణిజ్య ప్రకటనను ప్రారంభించింది. వారి వినూత్న ఉత్పత్తి రూఫ్ టఫ్-కలర్ కోటెడ్ కాయిల్స్ లు ప్రదర్శించింది. క్రేయాన్స్ సహకారంతో నిర్మించిన 60 సెకన్ల ఈ యాడ్ లో అక్షయ్ కుమార్ 'ది టఫ్ హీరో' పాత్రలో నటించారు. థ్రిల్లింగ్ పార్కోర్ విన్యాసాలలో పాల్గొంటారు. అదే సమయంలో ఎపిఎల్ అపోలో యొక్క రూఫ్ టఫ్ యొక్క మెరుగైన మన్నిక మరియు బలాన్ని ప్రదర్శిస్తారు.సత్రంగ' అనే కల్పిత పట్టణంలో జరిగే ఈ టీవీసీలో అక్షయ్ కుమార్ తన కూతురికి తన తల్లిని ఎలా కలిశాడనే యాక్షన్ ప్యాక్డ్ కథను చెబుతాడు. పన్నెండేళ్ల క్రితం అక్షయ్ కుమార్ తన కాబోయే భార్య నెక్లెస్ ను దొంగిలించే దొంగను వెంబడించడం ప్రేక్షకులు చూస్తారు. అక్షయ్ కుమార్ అడ్డంకులను అధిగమిస్తూ తన చురుకుదనాన్ని, దృఢత్వాన్ని ప్రదర్శిస్తూ, ఏపీఎల్ అపోలో రూఫ్ టఫ్ మన్నికను ప్రదర్శిస్తూ పైకప్పులపై ఆడ్రినలిన్ ఆధారిత ఛేజింగ్ సాగుతుంది.ఎపిఎల్ అపోలో ట్యూబ్స్ లిమిటెడ్ చైర్మన్ మరియు మేనేజింగ్ డైరెక్టర్ సంజయ్ గుప్తా తన ఉత్సాహాన్ని పంచుకున్నారు, ఎపిఎల్ అపోలోలో, మేము సృజనాత్మకత మరియు అత్యున్నత నాణ్యత కలిగిన ఉత్పత్తులను అందించడానికి కట్టుబడి ఉన్నాము. రూఫ్ టఫ్ టివిసి కోసం అక్షయ్ కుమార్ తో మా సహకారం శ్రేష్టత మరియు దృఢత్వానికి మా అంకితభావానికి నిదర్శనం, మా కస్టమర్లు ఉత్తమమైన వాటిని మాత్రమే పొందేలా చూస్తాము. వీలైనన్ని ఎక్కువ పరిశ్రమల్లో ఈ ప్రొడక్ట్ ను ప్రమోట్ చేయడమే లక్ష్యంగా ఈ ప్రోమోను లాంచ్ చేయడం ఆనందంగా ఉంది" అన్నారు.


## టిసిఎల్ ఇండియా బ్రాండ్ అంబాసిడర్గా రోహిత్ శర్మ




టెలివిజన్ మరియు గృహోపకరణాల విభాగంలో ప్రముఖ గ్లోబల్ బ్రాండ్ టిసిఎల్ తన బ్రాండ్ అంబాసిడర్గా భారత క్రికెట్ జట్టు కెప్టెన్ రోహిత్ శర్మను ప్రకటించింది మార్కెట్లో శర్మ యొక్క సద్భావనను మరియు దేశంలోని అత్యంత ప్రజాదరణ పొందిన క్రీడతో అతని అనుబంధాన్ని పెంచుకోవడం ద్వారా, టిసిఎల్ భారతీయ మార్కెట్లో ముఖ్యంగా టెలివిజన్లు మరియు వాషింగ్ మెషీన్ల కోసం బ్రాండ్ దృశ్యమానతను మరియు విశ్వసనీయతను పెంచాలని లక్ష్యంగా పెట్టుకుంది.టి20 టోర్నమెంట్లో ఆరు టైటిల్లు మరియు 20 ఓవర్ల ప్రపంచ కప్లో అద్భుతమైన ప్రదర్శనతో, భారత క్రికెట్ చరిత్రలో అత్యుత్తమ క్రికెట్ ఆటగాళ్ళలో ఒకరిగా, శర్మ ప్రతి గేమ్తో సజావుగా సాగాలనే ఆశయం టిసిఎల్ గో బిగ్' మార్కెటింగ్ వ్యూహానికి అనుగుణంగా ఉంది. పెద్ద స్క్రీన్-పరిమాణ టీవీలపై దృష్టి పెడుతుంది. టిసిఎల్ ఇండియా జనరల్ మేనేజర్ ఫిలిప్ జియా మాట్లాడుతూ, టిసిఎల్ ఇండియా కుటుంబానికి ఒకే ఒక్క హిట్మ్యాన్ని స్వాగతిస్తున్నందుకు మేము సంతోషిస్తున్నాము. ప్రతిష్టాత్మకమైన చిహ్నంగా, అతను ప్రతి లాంచ్తో సాంకేతికత మరియు ఉత్పత్తులలో శ్రేష్ఠత యొక్క సరిహద్దులను ముందుకు తెస్తున్నట్లే, అతను అభిమానులను శ్రేష్ఠత కోసం ప్రయత్నించమని ప్రేరేపిస్తాడు. ప్రపంచ కప్ సమీపిస్తున్నందున, రోహిత్ శర్మ నిస్సందేహంగా అత్యుత్తమ భాగస్వామి, అతనితో మనం మన భారతీయ సమాజాన్ని వృద్ధి చేయగలం.తన భారతీయ ప్రేక్షకులతో కనెక్ట్ అవ్వడానికి మరియు అసాధారణమైన అనుభవాన్ని అందించాలనే కంపెనీ ఆశయాన్ని ఆధారం చేస్తూ, ఈ భాగస్వామ్యం 'హిట్మ్యాన్' నటించిన అధిక-ప్రభావ ఆన్లైన్ మరియు ఆఫ్లైన్ మార్కెటింగ్ ప్రచారాలను కలిగి ఉంటుంది. రోహిత్ శర్మ మరియుటిసిఎల్ కలయిక శక్తి, ప్రభావం మరియు టెక్-అవగాహన ఉన్న జీవనశైలిని సూచిస్తుంది, వినియోగదారు ఎలక్ట్రానిక్స్ మార్కెట్లో డైనమిక్ ప్లేయర్గా కంపెనీ స్థానాన్ని బలోపేతం చేయడంలో కీలకంగా ఉంటుంది.

# యమజాన్ బెడ్రాక్ ఆసియా పసిఫిక్‌లో జెనరేటివ్ ఏఐ సేవలు

బెంగుళూరు, యమజాన వెబ్ సర్వీసెస్( ఏ డబల్యు ఎస్ ) బెంగుళూరు సమిట్ లో యమజాన బెడ్ రాక్ వినియోగదారులకి సులువైన , వేగవంతమైన మరియు అత్యంత సూరక్షితమైన ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ జెనెరేటివ్ దరఖాస్తులను మరియు అనుభవాలను నిర్మించడానికి ఉపయోగపడుతుంది మరియు ఇది సహజంగా ఏ డబ్ల్యూ ఎస్ ఆసియా పసిఫిక్( ముంబై) ప్రాంతంలో అందుబాటులో ఉంటుంది. ఈ కొత్త టెక్నాలజీ యొక్క లాభాన్ని అతర్జాతీయంగా వినియోగదారులు వాడుకోవడానికి యమజాన్ బెడ్రాక్ 2023 లో ఎంచుకున్న ప్రాంతాలలో అందరి వినియోగదారులకి అందుబాటులోకి వచ్చింది. . వేగవంతమైన ప్రాసెసింగ్ మరియు ప్రతిస్పందన సమయాలను అందించడంలో ఉత్పాదక ఏఐ అప్లికేషన్లకు తక్కువ జాప్యం చాలా ముఖ్యం, ఇవి ఆన్-ది-ఫ్లై కంటెంట్




జనరేషన్, ఇంటరాక్టివ్ యూజర్ అనుభవాలు మరియు నిజ-సమయ సంభాషణ అంతర్దృష్టుల వంటి ఏ ఐ పనులకు అవసరం.

వినియోగదారులు తమ ఉత్పాదక ఏ ఐ ప్రయాణాన్ని ప్రయోగాల నుండి ఉత్పత్తికి సమర్థవంతమైన మరియు సురక్షితమైన మార్గంలో వేగవంతం చేయడంలో సహాయపడటానికి ఏ డబ్ల్యూ ఎస్ కట్టుబడి ఉంది. మా కస్టమర్లు ఎంపికకు విలువ ఇస్తారు; కొందరు స్క్రాచ్ నుండి నిర్మించడానికి ఇష్టపడతారు, మరికొందరు నిర్దిష్ట వినియోగ సందర్భాల కోసం రూపొందించిన నమూనాలను ఇష్టపడతారు. మేము భారతదేశంలోని సంస్థలకు ఉత్పాదక ఏఐ తో నిర్మించాల్సిన పనితీరు, తక్కువ ఖర్చుతో కూడిన మౌలిక సదుపాయాలను అందించాలనుకుంటున్నాము, అని ఏ డబ్ల్యూ ఎస్ ఇండియా మరియు దక్షిణ ఆసియా యొక్క ఏ పి జె పబ్లిక్ విభాగ చీఫ్ టెక్నాలజిస్ట్ శాలిని కపూర్ అన్నారు.

# హ్యుందాయ్ సోయిరీ వచ్చేసింది




గురుగ్రామ్ : హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ ప్రత్యేకంగా అన్ని-ఎలక్ట్రిక్ హ్యుందాయ్ ఐయోనిక్ 5 వినియోగదారుల కోసం ప్రత్యేకంగా రూపొందించబడిన హ్యుందాయ్ సోయిరీని ప్రారంభించినట్లు సగర్వంగా ప్రకటించింది. హ్యుందాయ్ యొక్క అద్భుతమైన విజయాన్ని పురస్కరించుకుని రూపొందించబడింది మోడల్ - ఐయోనిక్ 5, ఖరీదైన ఈవెంట్ ఆవిష్కరణ, శైలి మరియు శ్రేష్ఠత పట్ల భాగస్వామ్య అభిరుచితో ఐక్యమైన ఆలోచనలు గల వ్యక్తుల సంఘాన్ని పెంపొందించడం లక్ష్యంగా పెట్టుకుంది.హ్యుందాయ్ సోయిరీ అధునాతన ఐయోనిక్ 5 క్లయింట్లను అందించడానికి కస్టమర్లను ఖచ్చితమైన రీతిలో రూపొందించిన ఎంగేజ్మెంట్ అనుభవంలో ముంచెత్తుతుంది.
అనుభవాన్ని మరింత పెంచుకోవడానికి హెచ్ఐఎల్ ఏడాది పొడవునా ఢిల్లీ, బెంగళూరు, హైదరాబాద్ మరియు చెన్నైతో సహా కీలక నగరాల్లో మరో నాలుగు హ్యుందాయ్ సోయిరీ ఈవెంట్లను నిర్వహిస్తుంది. ఈ ఈవెంట్లు దాని ప్రీమియం ఐయోనిక్ 5 కస్టమర్లకు మెరుగైన సేవలందించడమే కాకుండా భారతదేశం అంతటా తమ కస్టమర్లలో ఆనందం మరియు ఆనందాన్ని పంచేందుకు కంపెనీ అంకితభావాన్ని ఉదహరించాయి.
హ్యుందాయ్ మోటార్ ఇండియా లిమిటెడ్ ఎడిపి వర్టికల్ హెడ్ మిస్టర్ విరాట్ ఖుల్లార్ తన ఉత్సాహాన్ని వ్యక్తం చేస్తూ, హ్యుందాయ్ సోయిరీ మా విలువైన ఐయోనిక్ 5 కస్టమర్లకు మరపురాని అనుభవాన్ని అందించి, చక్కదనం మరియు ఆనందం యొక్క సమ్మేళనాన్ని కలిగి ఉంది. ఇది సుస్థిరమైన భవిష్యత్తు వైపు ఛార్జ్ని నడిపించే, అధునాతనత మరియు ఆకాంక్షల దృష్టిని పంచుకునే వ్యక్తుల సంఘాన్ని ప్రోత్సహించడంలో మా అంకితభావాన్ని ప్రతిబింబిస్తుంది. హ్యుందాయ్ సోయిరీ ద్వారా, మేము మా కస్టమర్లతో లోతుగా కనెక్ట్ అవ్వడానికి ప్రయత్నిస్తాము, వారి యాజమాన్య ప్రయాణాన్ని మెరుగుపరుస్తాము. ఈవెంట్లో, పాల్గొనేవారు ఐయోనిక్ 5 యొక్క సారాంశాన్ని పరిశోధించారు, దాని అత్యాధునిక ఫీచర్లు మరియు సాంకేతికతను అన్వేషించారు. వారు పరిధి ఆందోళన గురించి ఏవైనా ఆందోళనలను తగ్గించి, దాని విశేషమైన పరిధిపై అంతర్దృష్టులను పంచుకున్నారు. అదనంగా, మేము ఈవెంట్లో కొత్త ఐయోనిక్ 5ని ప్రదర్శించాము మరియు ఇది అద్భుతమైన ప్రశంసలను అందుకుంది. ఈ అమూల్యమైన అంతర్దృష్టులు మా ఆఫర్లను మెరుగుపరచడంలో మాకు మార్గనిర్దేశం చేస్తాయి, మా అధునాతన ఐయోనిక్ 5 కస్టమర్లకు అసమానమైన అనుభవాన్ని అందిస్తాయన్నారు.

# కేనన్ నుంచి కలర్ ఇమేజోఫోగ్రాఫ్ ప్రో సిరీస్

డిజిటల్ ఇమేజింగ్ సొల్యూషన్స్లో అగ్రగామిగా ఉన్న కేనన్ ఇండియా, ఆరు కొత్త అత్యాధునిక పెద్ద-ఫార్మాట్ ప్రింటర్లను ప్రారంభించినట్లు ప్రకటిం చింది. వీటిలో, ప్రకాశవంతమైన, కంటికి ఆకట్టుకునే ముద్రణ నాణ్యతను అందించడానికి కొత్త లుకియా పాఆర్ఓ 2 పిగ్మెంట్ ఇంక్ని ఉపయోగించి గ్రాఫిక్స్ ఆర్ట్ మార్కెట్ కోసం రూపొందించబడిన ఇమేజ్ ప్రోగ్రాఫ్ పిఆర్ఓ జిపి సిరీస్ (జిపి-526ఎస్/546ఎస్/566ఎస్)లో భాగంగా కొత్త 7-రంగు వర్గం ప్రకటించ బడింది. ఫోటోగ్రఫీ మరియు ఫైన్ ఆర్ట్ అప్లికేషన్ల కోసం అత్యుత్తమ ముద్రణ నాణ్యతతో మూడు కొత్త ప్రింటర్లు (పిఆర్ఓ-526/546/566) ఆవిష్కరించబడ్డాయి లాంచ్పై కేనన్ ఇండియా, ప్రెసిడెంట్ మనబు యమజాకి మాట్లాడుతూ, సాంకేతిక ఆవిష్కరణల కారణంగా భారతదేశంలో ప్రొఫెషనల్ ప్రింటింగ్ పరిశ్రమ అద్భుతమైన వృద్ధిని సాధిస్తున్నందున, మా తాజా లాంచ్లు నాణ్యమైన ఉత్పత్తికి పెరుగుతున్న డిమాండ్కు ప్రతిస్పందనగా ఉన్నాయి. గ్రాఫిక్స్ ఆర్ట్, ఫోటోగ్రఫీ మరియు ఫైన్ ఆర్ట్ రంగాల్లోని నిపుణుల కోసం డిజిటల్ ఇమేజింగ్ యొక్క సరిహద్దులను పెంచే సాధనాలను



అందించడం ద్వారా భారతదేశం యొక్క శక్తివంతమైన సృజనాత్మక కమ్యూనిటీని బలోపేతం చేయడం ఈ పురోగమనాల లక్ష్యం అన్నారు
కొత్త లైనప్ గురించి వ్యాఖ్యానిస్తూ, కేనన్ ఇండియా, ప్రొడక్ట్స్ కమ్యూనికేషన్ సీనియర్ డైరెక్టర్ సి. సుకుమారన్ మాట్లాడుతూ, మా కొత్త జిపిసిరీస్లో 7-రంగు లుకియా పార్ఓ 2 పిగ్మెంట్ ఇంక్ల పరిచయం రంగు ఖచ్చితత్వంలో గణనీయమైన పురోగతిని సూచిస్తుంది మరియు గ్రాఫిక్ ఆర్ట్స్ మార్కెట్ కోసం ముద్రణ నాణ్యత. ఈ ప్రింటర్లు మెరుగైన రంగు లోతు మరియు చక్కటి అల్లికలతో అధిక-నాణ్యత ఫోటోగ్రాఫిక్ కంటెంట్ను ఉత్పత్తి చేయడానికి రూపొందించబడ్డాయి. మరోవైపు, లలిత కళ మరియు వృత్తిపరమైన ఫోటోగ్రఫీకి కీలకమైన సాటిలేని రంగుల శ్రేణి మరియు దీర్ఘాయువును అందించడంలో మా పిఆర్ఓ సిరీస్ రాణిస్తూనే ఉంది. కొత్త అపారదర్శక కవర్లు మరియు ఇంటీరియర్ లైటింగ్ వంటి రెండు సిరీస్ల యొక్క వినూత్న డిజైన్ ఫీచర్లు వినియోగదారు అనుభవాన్ని మరియు కార్యాచరణ సామర్థ్యాన్ని పెంపొందించడంపై మా దృష్టిని ప్రతిబింబిస్తాయన్నారు.

# పిన్ అవసరం లేకుండా పేటీఎం యూపీఐ లైట్ వాలెట్

భారతదేశంలోని ప్రముఖ చెల్లింపులు మరియు ఆర్థిక సేవల పంపిణీ సంస్థ మరియు క్యూఆర్, సౌండ్బాక్స్, మొబైల్ చెల్లింపుల మార్గదర్శి అయిన పేటీఎం బ్రాండ్ను కలిగి ఉన్న వన్97 కమ్యూనికేషన్స్ లిమిటెడ్ ఇప్పుడు తక్కువ-విలువ కలిగిన రోజువారీ చెల్లింపుల కోసం వాలెట్ను ఇష్టపడే వినియోగదారుల కోసం యూపీఐ లైట్ వాలెట్పై దృష్టి సారిస్తోంది. పేటీఎం యూపీఐ లైట్ ఆన్-డివైస్ వాలెట్గా పనిచేస్తుంది, వినియోగదారులు




ప్రయాణంలో నిధులను నిల్వ చేయడానికి మరియు చెల్లింపులు చేయడానికి వీలు కల్పి స్తుంది. ఇది పిన్ అవసరం లేకుండానే ఎప్పుడూ విఫలం కాకుండా మెరుపు-వేగవంతమైన చెల్లింపులను అందిస్తుంది.
పేటీఎం యొక్క యూపీఐ లైట్ వాలెట్ వేగవంతమైన, సురక్షితమైన, విశ్వసనీయమైన చెల్లింపుల కోసం రూపొందించబడింది. తద్వారా వినియోగదారులు ఒక్కొక్కటి రూ.500 వరకు తక్షణ, విఫలం కాని లావాదేవీలు చేయడానికి వీలు కల్పిస్తుంది. కిరాణా సామాగ్రిని కొనుగోలు చేయడం, పార్కింగ్ కోసం చెల్లించడం లేదా రోజువారీ ప్రయాణ ఛార్జీలను చెల్లించడం వంటి చిన్న చెల్లింపులను తరచుగా నిర్వహించే వారికి ఈ సేవ ప్రత్యేకంగా ఉపయోగపడుతుంది. ఇది చెల్లింపుల సంఖ్యతో సంబంధం లేకుండా ఒకే ఒక్క ఎంట్రీతో బ్యాంక్ స్టేట్మెంట్ను అయోమయ రహితంగా ఉంచుతుంది, ఇది క్లీన్ ఫైనాన్షియల్ ఓవర్వ్యూను ఇష్టపడే వినియోగదారులకు ముఖ్యమైన సౌలభ్యం. అంతేకాకుండా, వినియోగదారులు తమ వాలెట్కు రోజుకురెండుసార్లు గరిష్టంగా రూ.2,000 వరకు జోడించుకునే సౌలభ్యాన్ని కలిగి ఉన్నారు, మొత్తం రోజువారీసామర్థ్యం రూ.4,000కి చేరుకుంటుంది. ఈ స్ట్రీమ్లైన్డ్ విధానం వినియోగదారులు తమ బ్యాంక్ పాస్ బుక్ లలో ఎన్నో నమోదుల ఇబ్బంది లేకుండా, ఎటువంటి పిన్ అవసరం లేకుండా, వ్యవస్థీకృత, సరళీకృత ఆర్థిక ట్రాకింగ్ను నిర్ధారిస్తూ వారి చిన్న రోజువారీ ఖర్చులను సమర్థవంతంగా నిర్వహించడంలో సహాయపడుతుంది.

# జంబో ఆఫరు ప్రకటించిన రాయల్ ఓక్

హైదరాబాద్ : ఆకర్షణీయమైన మరియు ఫంక్షనల్ ఫర్నిచర్ లో అగ్రగామిగా ఉన్న రాయల్ఓక్ ఫర్నిచర్, బంజారాహిల్స్, కూకట్పల్లి, అత్తాపూర్, రామచంద్ర పురం, నేరేడ్మెట్, వనస్థలిపురంలో ఉన్న తమ హైదరాబాద్ స్టోర్లలో భారీ ఆఫర్ను ఆవిష్కరించింది . ఈ ఉత్తేజకరమైన అవకాశం కస్టమర్లకు విస్తృత శ్రేణి ఫర్నిచర్ మరియు గృహాలంకరణ ఉత్పత్తులపై 70% వరకు అద్భుతమైన తగ్గింపుతో తమ ఇళ్లను ఆధునీకరించుకునే అవకాశాన్ని అందిస్తుంది. . ఈ జంబో ఆఫర్ , వివిధ విభాగాలలో నమ్మశక్యం కాని ధరలలో పలు ఉత్పత్తులు అందిస్తోంది: సోఫాలు కేవలం రూ. 19,000/- నుండి ప్రారంభమవుతాయి, బెడ్లు చెప్పుకోదగిన రీతిలో రూ. 14,990/-తో ప్రారంభం కానుండగా మీ అనుభవాన్ని మెరుగుపరిచేందుకు డైనింగ్ సెట్లు రూ. 19,000/- నుండి ప్రారంభం కానున్నాయి. కేవలం రూ. 200/- నుండి మీ ఇంటి స్థలాన్ని ఆహ్లాదీకరించడం చేయవచ్చు. ఇవిగాక మరెన్నో ఆఫర్లు ఇక్కడ అందుబాటులో వున్నాయి ! సాటిలేని ధరల వద్ద విస్తృత శ్రేణి ఫర్నిచర్ విభాగాలను అన్వేషించండి. ఈ సరసమైన ధరలు హైదరాబాద్ వాసులు తమ నివాస స్థలాలను ఆకర్షణీయంగా మరియు ఫంక్షనల్ ఫర్నీచర్తో పునరుద్ధరించడాన్ని గతంలో కంటే సులభతరం చేస్తాయి. జంబో ఆఫర్ పట్ల కంపెనీ యొక్క సంతోషాన్ని రాయల్ఓక్ యొక్క చైర్మన్ విజయ సుబ్రమణ్యం వ్యక్తం చేస్తూ, ఈ అద్భుతమైన అవకాశాన్ని హైదరాబాద్ వాసులకు చేరువ చేస్తున్నందుకు మేము సంతోషిస్తున్నాము. వేసవి వేడి గరిష్ట స్థాయి కి చేరిన వేళ , అందమైన మరియు సౌకర్యవంతమైన ఇంటి వాతావరణాన్ని సృష్టించుకోవడంలో ప్రతి ఒక్కరికి సహాయం చేయాలనుకుంటున్నాము. ఈ జంబో ఆఫర్ రాయల్ఓక్ యొక్క అధిక-నాణ్యత ఫర్నిచర్ను గతంలో కంటే మరింతగా అందుబాటులోకి తెచ్చింది అని అన్నారు .




## ఐక్యూ జెడ్9ఎక్స్ ను ఆవిష్కరించిన ఐక్యూ



హై పెర్ఫార్మెన్స్ స్మార్ట్ ఫోన్ బ్రాండ్ అయిన ఐక్యూ తాజాగా ఫుల్ లోడెడ్ జెడ్ సిరీస్ ఐక్యూ జెడ్9ఎక్స్ ను ఇండియాలో లాంచ్ చేసింది. సెగ్మెంట్ లో స్లిమ్ స్మార్ట్ ఫోన్ (7.99 ఎంఎం) ఐక్యూ జెడ్ 9ఎక్స్ భారీ 6000 ఎంఏహెచ్ బ్యాటరీతో వస్తుంది. ఇది ఒకే ఛార్జ్ తో వరుసగా రెండు రోజులు ఉంటుంది. ఇది 44 వాట్ ఫ్లాష్ ఛార్జ్తో నిండి ఉంది. ఇది కేవలం 37 నిమిషాల్లో 50% వరకు ఛార్జ్ చేస్తుంది. 560కె+ కంటే ఎక్కువ బెంచ్ మార్క్ స్కోర్ తో సాటిలేని పనితీరును అందించే తాజా 4 ఎన్ఎమ్ ప్రాసెస్ టెక్నాలజీతో క్వాల్ కామ్ స్నాప్ఎ డ్రాగన్ 6 జెన్ 1 మొబైల్ ప్లాట్ ఫామ్. దీంతో ఈ సెగ్మెంట్లో అత్యంత వేగవంతమైన ఫోన్లలో ఒకటిగా ఐక్యూ జెడ్9ఎక్స్ నిలిచింది. ఇందులో 6.72 అంగుళాల అల్ట్రా బ్రైట్ 120 హెర్ట్జ అడాప్టివ్ డిస్ ప్లే, డ్యూయల్ స్టీరియో స్పీకర్లు ఉన్నాయి. అమెజాన్ లో ఈ స్మార్ట్ ఫోన్ తన విభాగంలో ఐపి 64 డస్ట్ మరియు వాటర్ రెసిస్టెన్స్ రేటింగ్ ను కలిగి ఉన్న ఏకైక డివైజ్ గా నిలుస్తుంది. ఆండ్రాయిడ్ 14 ఆధారిత సరికొత్త ఫన్ టచ్ ఓఎస్ 14ను ఇందులో అందించారు. ఐక్యూ జెడ్9ఎక్స్ 2+3 సంవత్సరాల ఆండ్రాయిడ్, సెక్యూరిటీ అప్డేట్లను కూడా అందిస్తుంది. 4 జిబి+128జిబికి రూ 12,999 (సమర్థవంతమైన ధరరూ11,999), 6జిబి+128జిబికి రూ 14,499 (సమర్థవంతమైన ధర రూ 12,999) మరియు 6జిబి+128జిబికి మరియురూ 15,999 ( రూ 12,899) ఐక్యూ జెడ్ 9ఎక్స్ డైనమిక్ ఎనర్జీని సూచించే రెండు కలర్ వేరియంట్లలో టోర్నడో గ్రీన్ మరియు స్టార్మ్ గ్రే అమెజాన్.ఇన్, ఐక్యూ ఇ-స్టోర్ లో లభిస్తుంది.

## 1 మిలియన్ కు పైగా వ్యాపారులకు తోడ్పాటు అందించిన ఉబెర్ ఈట్స్




హైదరాబాద్ : ప్రపంచవ్యాప్తంగా ఒక మిలియన్ వ్యాపారులను అధిగమించిన మైలురాయిని ఉబెర్ జరుపుకుంటున్న వేళ, ఈ విజయాన్ని సాధ్యం చేయడంలో కీలక పాత్ర పోషించిన భారతదేశం లో ఉన్న దాని ఇంజినీరింగ్ టీమ్ సంతోషిస్తుంది. ఉబెర్ ఈట్స్ లోని వ్యాపారులలో రెస్టారెంట్లు, కేఫ్లు, కిరాణా దుకాణాలు మరియు యాప్ ద్వారా కస్టమర్లను చేరుకునే ఇతర సౌకర్యవంతమైన అవుట్లెట్లను కలిగి ఉన్న వారు వున్నారు. ఇండియాకు చెందిన టెక్ టీమ్లు ప్రపంచవ్యాప్తంగా మిలియన్ల వ్యాపారుల నెట్వర్క్కు మద్దతు ఇచ్చేలా ఉబెర్ ఈట్స్ సాంకేతికతను రూపొందించాయి. ఉబెర్ ఈట్స్ ప్రయాణం ఒక దశాబ్దం క్రితం, లాస్ ఏంజిల్స్లో కేవలం కొన్ని రెస్టారెంట్లతో ఉబెర్ ఫ్రెష్ గా ప్రారంభమైంది. అప్పటి నుండి, ఈ వ్యాపారం విశేషమైన వృద్ధి మరియు ఆవిష్కరణలను చూసింది. ప్రస్తుతం , 45 దేశాలలో 6,000 నగరాల్లో ప్రముఖ ఆహార పంపిణీ వేదికగా అభివృద్ధి చెందింది.ఈ మైలురాయిపై ఉబర్ ఇంజినీరింగ్ డైరెక్టర్ మరియు ఈట్స్ ఇంజినీరింగ్ హెడ్ జైతీర్థ్ పట్వారీ మాట్లాడుతూ, ఈ మైలురాయి ఉబెర్ అంతటా ఉన్న జట్ల కృషికి నిదర్శనం. మా మర్చంట్ టెక్ భారతదేశం నుండి మద్దతు అందిస్తుంది . మా విజయం లో అంతర్భాగమైన వ్యాపారులను సానుకూలంగా ప్రభావితం చేయడానికి మేము చేస్తున్న ప్రయత్నాల పట్ల మేము గర్విస్తున్నాము. భారతదేశంలోని అత్యంత ప్రతిభావంతులైన సాంకేతిక బృందాలు ఫుడ్ డెలివరీ యొక్క భవిష్యత్తును పునర్నిర్వచించడం తో పాటుగా ప్రపంచవ్యాప్తంగా వ్యాపారులు మరియు కస్టమర్ల జీవితాలను మెరుగుపరుస్తూనే ఉన్నాయి... అని అన్నారు

## 98 భాషలలో జెన్ ఏఐ ప్లాట్ఫారమ్ హనూమాన్




ముంబై, - దేశం యొక్క విభిన్న భాషా మరియు సాంస్కృతిక వారసత్వం పై ఆ ధారపడి ఎస్ఎంఎల్ ఇండియా మరియు 3ఏఐ హోల్డింగ్ లిమిటెడ్ లు భారతదేశం కోసం జెన్ ఏఐ పర్యావరణ వ్యవస్థను నిర్మించడానికి 12 భారతీయ భాషలతో సహా 98 అంతర్జాతీయ భాషలలో అత్యంత సరసమైన జెన్ ఏఐ ప్లాట్ఫారమ్ 'హనూమాన్'ని ప్రారంభించినట్లు ప్రకటించాయి. జెన్ ఏఐ యొక్క శక్తిని మంచి కోసం ఉపయోగించాలనే వేదిక యొక్క నిబద్ధతను సూచిస్తూ భగవంతుడైన హనుమంతుని పేరు నుండి ఈ హనూమాన్ ఉద్భవించింది. హనూమాన్ను ఎస్ఎంఎల్ ఇండియా 3ఏఐ హోల్డింగ్ సంయుక్తంగా అభివృద్ధి చేశాయి. ప్రారంభించిన మొదటి సంవత్సరంలోనే 200 మిలియన్ల వినియోగదారులను చేరుకోవాలని ఈ ప్లాట్ఫారమ్ లక్ష్యంగా పెట్టుకుంది.వెబ్ మరియు యాప్ లలో అందుబాటులో ఉన్న 12 భారతీయ భాషలలో హిందీ, మరాఠీ, గుజరాతీ, బెంగాలీ, కన్నడ, ఒడియా, పంజాబీ, అస్సామీ, తమిళం, తెలుగు, మలయాళం మరియు సింధీ ఉన్నాయి. అదనంగా, హనూమాన్ ఇంగ్లీష్, స్పానిష్, ఇటాలియన్, జర్మన్, జపనీస్, కొరియన్ మరియు ప్రపంచవ్యాప్తంగా 80 ఇతర భాషలతో సహా అనేక ప్రపంచ భాషలకు మద్దతు ఇస్తుంది. 3ఏఐ హోల్డింగ్ మేనేజింగ్ డైరెక్టర్ అర్జున్ ప్రసాద్ మాట్లాడుతూ, ఏఐ అనేది కొందరికి మాత్రమే కాకుండా, ప్రతి భారతీయుడికి అందుబాటులో ఉండే సాధనంగా నిర్ధారించడం మా లక్ష్యం. అత్యాధునిక సాంకేతిక పరిజ్ఞానాన్ని ప్రజా స్వామ్యీకరించే ఈ నిబద్ధతను హనూమాన్ ప్రదర్శిస్తుంది. హనూమాన్ను ప్రత్యేకంగా నిలిపే అంశం ఏమిటంటే , ఇది భారతదేశంలో, భారతదేశం కోసం నిర్మించబడింది, భారతదేశంలో స్టోర్ (డేటా) చేయబడుతుంది. ఎస్ఎంఎల్ ఇండియాతో మా వ్యూహాత్మక భాగస్వామ్యం ద్వారా, మేము ఏఐ అందరికీ అందుబాటులో ఉంచనున్నాము. జెన్ ఏఐ తో వ్యక్తులను శక్తివంతం చేయడం ద్వారా, మేము ఆవిష్కరణకు అపూర్వమైన అవకాశాలను తెరువ గలమని, తద్వారా దేశ వృద్ధికి దోహదపడగలమని గట్టిగా నమ్ముతున్నాము అని అన్నారు. ఎస్ఎంఎల్ ఇండియా సహ-వ్యవస్థాపకుడు సీఈఓ డాక్టర్ విష్ణు వర్ధన్ మాట్లాడుతూ, భారతదేశంలో ఏఐ ఆవిష్కరణ యొక్క కొత్త శకానికి హనూమాన్ ప్రాతినిధ్యం వహిస్తున్నాడు. మేము మొదటి సంవత్సరంలోనే 200 మిలియన్ల వినియోగదారుల జీవితాలను ప్రభావితం చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నాము. 80% భారతీయులు ఇంగ్లీషను ఉపయోగించలేరు, అందువల్ల, భారతీయ భాషలకు మద్దతు ఇవ్వడానికి హనూమాన్ యొక్క సామర్థ్యాలు భారతదేశంలోని ప్రతి ఒక్కరికీ జెన్ ఏఐ ని అందుబాటులోకి తెస్తాయి. జెన్ ఏఐ ఉత్పత్తులను మార్కెట్లోకి తీసుకువచ్చే కంపెనీలు మరియు స్టార్టప్లకు భారీ అవకాశాలను తెరుస్తాయి... అని అన్నారు.

## ఎన్నికల సంఘం అనుమతితో బదిలీలు, పదోన్నతులు, రిలీవింగ్ నిర్వహిస్తాం

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: ఉపాధ్యాయుల పదోన్నతులకు న్యాయపరమైన ఆటంకాలు తొలగిపోయినందున పదోన్నతులు, బదిలీలు, బదిలీ అయిన వారి విడుదలకు ఎన్నికల కమీషన్ అనుమతి తీసుకుని వీలైనంత త్వరగా షెడ్యూలును విడుదల చేసి పాఠశాలల ప్రారంభం నాటికి పూర్తి చేయటానికి విద్యాశాఖ ముఖ్య కార్యదర్శి బుర్ర వెంకటేశం అంగీకరించారు. గురువారం నాడు ఎమ్మెల్సీ అలుగుబెల్లి నర్సిరెడ్డి రాష్ట్ర ముఖ్యమంత్రిని కలిసి పాఠశాలల పునః ప్రారంభానికి ముందే విద్యారంగంలో నెలకొన్న సమస్యలు పరిష్కరించాలని కోరగా, విద్యాశాఖ ముఖ్య కార్యదర్శితో చర్చించి నిర్దిష్టమైన ప్రతిపాదనలు ప్రభుత్వానికి పంపాలని సూచించి వెంటనే విద్యాశాఖ కార్యదర్శికి ఫోన్ చేసి చెప్పారు. సిఎం సూచన మేరకు ఎమ్మెల్సీ నర్సిరెడ్డి ఉపాధ్యాయ సంఘాల పోరాట కమిటీ (యుయస్పిసి), ఉపాధ్యాయ సంఘాల సంయుక్త కార్యాచరణ సమితి( జాక్టో) నాయకులు మధ్యాహ్నం సచివాలయంలో బుర్ర వెంకటేశం గారిని కలిసి చర్చలు జరిపారు. ఎన్నికల సంఘం అనుమతి తీసుకుని బదిలీ అయి రిలీవ్ కాకుండా ఉన్న ఉపాధ్యాయులను వెంటనే విడుదల చేస్తామని స్పష్టం చేశారు. మోడల్ స్కూల్స్, ఆశ్రమ, గురుకుల పాఠశాలల్లో బదిలీలు, పదోన్నతుల ప్రక్రియను పునః ప్రారంభంలోగా చేపడతామన్నారు. సిఎం సూచన మేరకు ఆయా శాఖల అధికారులతో మాట్లాడతానని తెలిపారు. పాఠశాలల్లో సర్వీసు పర్సన్స్ నియామకం, ఉచిత విద్యుత్తు పై నిర్ణయం తీసుకున్నామన్నారు. పర్యవేక్షణాధికారుల పదవుల భర్తీ పై న్యాయ సలహాలు తీసుకుని ప్రత్యామ్నాయ వ్యవస్థను ఏర్పాటు చేసే ఆలోచనలో ఉన్నట్లు వెల్లడించారు. మోడల్ స్కూల్ టీచర్లకు 010 పద్దు క్రింద వేతనాలు ఇవ్వాలని కోరగా మోడల్ కోడ్ ముగిసిన అనంతరం నిర్ణయం తీసుకుంటామన్నారు. పాఠశాలల్లో విద్యార్థుల నమోదు పెంపు, ప్రమాణాల మెరుగుదలకు ఉపాధ్యాయులను సంఘ నాయకులు మోటివేట్ చేయాలని సూచించారు. ఢిల్లీలో ప్రభుత్వ పాఠశాలలు కార్పొరేట్ విద్యాలయాలను తలదన్నే రీతిలో ఉన్నాయని, ఢిల్లీ మోడల్ ను తెలంగాణలో అమలు జరపాలనుకుంటున్నామన్నారు. ఉపాధ్యాయ సంఘాల నాయకులను పాఠశాలల సందర్శనకు ఢిల్లీ తీసుకువెళ్ళే ఆలోచన ఉందన్నారు. ఈ సమావేశంలో యుయస్పిసి, జాక్టో నాయకులు కె జంగయ్య, వై అశోక్ కుమార్, టి లింగారెడ్డి, జి సదానందం గౌడ్, ఎం రాధాకృష్ణ, యు పోచయ్య, కొమ్ము రమేశ్, కె కృష్ణుడు, జాడి రాజన్న, బి కొండయ్య, ఎస్ హరికృష్ణ, జె వెంకట్రావ్, చావ రవి, పి నాగిరెడ్డి, ఎం సోమయ్య, వి శ్రీను నాయక్, గీతాంజలి, వెంకన్న, లక్ష్మారెడ్డి, మల్లికార్జున్ తదితరులు పాల్గొన్నారు.





# మోడీ రిటైర్మెంట్ ఖాయం

- బిజెపికి ఈ సారి 220 కూడా కష్టమే..
- అమిత్ షాని ప్రధానిని చేసే ప్రయత్నాలు ఆరంభం
- అందు కోసమే మోడీ ఓట్లడుగుతున్నారు
- ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ వ్యాఖ్యలు

లఖ్నవూ: ప్రధాని మోదీ రిటైర్మెంట్ గురించి ఆప్ అధినేత అరవింద్ కేజ్రీవాల్ మరోసారి కీలక వ్యాఖ్యలు చేశారు. కేంద్ర హోంమంత్రి అమిత్షాను ప్రధానిని చేసేందుకు మోదీ ఓట్లడుగుతున్నారని చెప్పారు. యూపీ సీఎంగా యోగి ఆదిత్యనాథ్ను కూడా తొలగిస్తారని జోస్యం చెప్పారు. సమాజ్వాదీ పార్టీ అధ్యక్షుడు అఖిలేశ్ యాదవ్తో కలిసి నిర్వహించిన సంయుక్త ప్రెస్మీట్లో ఆయన మాట్లాడారు. మనీలాండరింగ్ కేసులో విడుదలైన తర్వాత తొలిసారి కేజ్రీవాల్.. మోదీ రిటైర్మెంట్ గురించి ప్రస్తావించారు. దీన్ని అమిత్ షా ఖండించారు. అధికారంలోకి వస్తే మూడోసారీ మోదీనే ప్రధానిగా కొనసాగుతారని చెప్పారు. మరో మూడు విడత ఎన్నికలు మిగిలిన ఉన్న వేళ దీని గురించి మరోసారి కేజ్రీవాల్ మాట్లాడారు.యూపీ ప్రజలకు కొన్ని విషయాలు చెప్పాలనుకుంటున్నా. అమిత్ షాను ప్రధాన మంత్రిని చేసేందుకే మోదీ ఓట్లడుగుతున్నారు. వచ్చే ఏడాది సెప్టెంబర్ 17 నాటికి ఆయనకు 75 ఏళ్లు నిండుతాయి. మళ్లీ గెలిస్తే తన వారసుడిగా అమిత్ షాను మోదీ కూర్చోబెడతారు. ఎందుకంటే ఈ నిబంధన పెట్టిందే ఆయన. కాబట్టే దీని గురించి ఎక్కడా మోదీ మాట్లాడడం లేదు. అంతే కాదు.. ఒకవేళ మూడోసారి భాజపా అధికారంలోకి వస్తే రెండు మూడు నెలల్లో యూపీ సీఎం యోగి ఆదిత్యనాథ్ను కూడా ఆ పదవి నుంచి తొలగిస్తారు. రాజ్యాంగాన్ని మార్చేసి ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్లను రద్దు చేస్తారు అని కేజ్రీవాల్ అన్నారు.
భాజపా అనుకున్నట్లు ఆ పార్టీ మరోసారి కేంద్రంలో ప్రభుత్వం ఏర్పాటు చేసే పరిస్థితి లేదని కేజ్రీవాల్ అన్నారు. జూన్ 4న అధికారంలోకి వచ్చేది ఇండియా కూటమేనని విశ్వాసం వ్యక్తంచేశారు. ప్రస్తుత ట్రెండ్స్ ప్రకారం చూస్తే.. భాజపాకు 220కు మించి సీట్లు రావని చెప్పారు. హరియాణా, దిల్లీ, పంజాబ్, కర్ణాటక, మహారాష్ట్ర, పశ్చిమ బెంగాల్, యూపీ, బిహార్, ఝార్ఖండ్, రాజస్థాన్లో ఆ పార్టీకి సీట్లు భారీగా తగ్గబోతున్నాయని చెప్పారు. అందుకే కేంద్రంలో భాజపా అధికారం చేపట్టడం కష్టమని కేజ్రీవాల్ వ్యాఖ్యానించారు.

# ఇండియా ప్రభుత్వానికి బయటి నుంచి మద్దతు

- బీజేపీ కోరుకుంటున్నట్లు ప్రజలు ఓటు వేయడం లేదు
- వారికి 400 పైగా సీట్లు రావడం అసాధ్యం
- ప్రధాని ఆదేశాల మేరకు పనిచేస్తున్న కీలుబొమ్మ ఈసీ
- తృణమూల్ కాంగ్రెస్ చీఫ్, పశ్చిమ బెంగాల్ సీఎం మమత బెనర్జీ



కోల్కతా: 2024 లోక్ సభ ఎన్నికల్లో 400కు పైగా సీట్లు గెలుచుకుంటామని భారతీయ జనతా పార్టీ (బీజేపీ) చెప్పడాన్ని పశ్చిమ బెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ తోసిపుచ్చారు. వారు (బీజేపీ) ఆశించినట్లు ఓటర్లు ఓట్లు వేయడం లేదని వ్యాఖ్యానించారు. ఈ సారి కేంద్రంలో ఇండియా కూటమి అధికారంలోకి వస్తుందని ధీమా వ్యక్తం చేశారు. ఇండియా కూటమి ఆధ్వర్యంలో కేంద్రంలో ఏర్పడబోయే ప్రభుత్వానికి తృణమూల్ కాంగ్రెస్ బయటి నుంచి మద్ధతు ఇస్తుందని తృణమూల్ కాంగ్రెస్ చీఫ్, పశ్చిమ బెంగాల్ సీఎం మమత బెనర్జీ వెల్లడించారు. ఆ ప్రభుత్వంలో తాము చేరబోవడం లేదని అన్యాపదేశంగా స్పష్టం చేశారు. 400 సీట్లు గెలుస్తామని బీజేపీ చెబుతోందని, కానీ ఈసారి అలా జరగదని ప్రజలు చెబుతున్నారని మమతా బెనర్జీ అన్నారు. కేంద్రంలో ప్రభుత్వాన్ని ఏర్పాటు చేయడానికి మేము (టీఎంసీ) బయటి నుంచి ఇండియా కూటమికి మద్దతిస్తాం అని మమత బెనర్జీ పేర్కొన్నారు. 2024 లోక్ సభ ఎన్నికల్లో ఇండియా కూటమి కనీసం 315 సీట్లు గెలుచుకుంటుందని, బీజేపీ 190-195 సీట్లకే పరిమితమవుతుందని మమతా బెనర్జీ అన్నారు. ఇదే విషయాన్ని ఆమె గతంలో కూడా చెప్పారు.
ఎన్నికల సంఘంపై కూడా తృణమూల్ కాంగ్రెస్ చీఫ్, పశ్చిమ బెంగాల్ సీఎం మమత బెనర్జీ విమర్శలు చేశారు. ఎన్నికల సంఘం ప్రధాని నరేంద్ర మోదీ ఆదేశాల మేరకు పనిచేసే 'కీలుబొమ్మ'గా వ్యవహరిస్తోందన్నారు. రెండున్నర నెలలుగా ఎన్నికలు జరుగుతున్నాయని, సామాన్య ప్రజల కష్టాన్ని మీరు (ఎన్నికల అధికారులు) ఎప్పుడైనా గ్రహించారా అని పశ్చిమబెంగాల్ సీఎం ప్రశ్నించారు. హుగ్లీ టీఎంసీ అభ్యర్థి, నటి రచనా బెనర్జీకి మద్దతుగా మమత బెనర్జీ ప్రచారం చేశారు.

# తెలంగాణలో నేడు, రేపు వర్షాలు..

- అన్ని జిల్లాలకు అరెంజ్ అలర్ట్ జారీ
- ఈదురు గాలులతో తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు
- అప్రమత్తంగా ఉండాలని హెచ్చరించిన వాతావరణ శాఖ



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః రాష్ట్రంలో గురు, శుక్రవారాలు అక్కడక్కడ వర్షాలు కురుస్తామని హైదరాబాద్ వాతావరణ కేంద్రం తెలియజేసింది. ఈ మేరకు అన్ని జిల్లాలకు అధికారులు అరెంజ్ అలర్ట్ జారీ చేశారు. ఉరుములు, మెరుపులతో పాటు గంటకు 40 నుంచి 50 కి.మీ. వీచే ఈదురుగాలులతో కూడిన తేలికపాటి నుంచి మోస్తరు వర్షాలు కురిసే అవకావముందని వాతావరణశాఖ అధికారులు వెల్లడించారు. మరోవైపు భారత వాతావరణ శాఖ అన్నదాతకు చల్లని కబురు చెప్పింది. ఏ ఏడాది నైరుతి రుతుపవనాలు మే 31న కేరళ తీరాన్ని తాకుతాయని ప్రకటించింది. సాధారణంగా నైరుతి రుతుపవనాలు జూన్ 1 కేరళకు వస్తాయి. అయితే ఈ ఏడాది ఒకరోజు ముందుగా (నాలుగు రోజులు అటూ ఇటుగా) రానున్నాయని ఐఎండీ డైరెక్టర్ జనరల్ మృత్యుంజయ్ మహాపాత్రా తెలిపారు. గతనెలలో ఇచ్చిన నివేదిక ప్రకారం నైరుతి సీజన్లో సాధారణానికి మించి వర్షాలు కురుస్తాయని పేర్కొన్నారు. 4 నెలల నైరుతి సీజన్లో జూన్, జూలై నెలలు అత్యంత కీలకం. ఈ నెలల్లోనే ఖరీఫ్ సాగు ఎక్కువగా సాగుతుంది. ఈ రెండు నెలల్లో వర్షాలు సంతృప్తికరంగా ఉంటాయని మహాపాత్రో వివరించారు. ఈ ఏడాది నైరుతి రుతుపవనాల సీజన్లో దేశంలో సాధారణానికి మించి వర్షాలు కురుస్తాయని కేంద్రం ప్రకటించింది.

నగరాన్ని ముంచెత్తిన వాన

ఎండలతో ఉక్కిరి బిక్కిరి అవుతున్న ప్రజలకు వాతావరణ శాఖ చల్లని కబురు చెప్పింది. దక్షిణ భారత దేశంలో గురువారం నుంచి ఆరు రోజుల పాటు వర్షాలు కురుస్తాయని ప్రాంతీయ వాతావరణశాఖ తెలిపింది. పలు ప్రాంతాల్లో ఈదురు గాలులతో మోస్తరు నుంచి భారీ వర్షాలు పడతాయని వెల్లడించింది.
వాతావరణం ఒక్కసారిగా మారిపోయింది. ఉదయం కొన్ని గంటల పాటు భానుడి తాపంతో భగభగమంటూ మండిపోయి నగరం.. మధ్యాహ్నం నుంచి చల్లబడింది. మేఘాలు కమ్మేసి, నగరాన్ని చల్లార్చాయి. బహుశా వర్షం పడొచ్చు అని అనుకునేలోపే.. చిరుజల్లులతో కూడిన వర్షం కురవడం ప్రారంభమయ్యింది. ఇక చూస్తుండగానే.. ఈదురుగాలులతో కూడిన భారీ వర్షం పడింది. ఏకధాటిగా గంటసేపు కుండపోత వర్షం కురవడంతో.. నగరవ్యాప్తంగా రోడ్లన్నీ జలమయం అయ్యాయి. కొన్ని ప్రాంతాల్లో అయితే రోడ్లు నదులను తలపిస్తున్నాయి. ఈ నేపథ్యంలోనే జీహెచ్ఎంసీ నగరవాసులకు ఓ హెచ్చరిక జారీ చేసింది. భారీ వర్షం కురుస్తుండటం, నగరమంతా జలమయం కావడంతో.. ప్రజలు బయటకు రావొద్దని సూచించింది. అత్యవసరమైతే తప్ప.. ఇంటి నుంచి కాలు బయటపెట్టొద్దని తెలిపింది. ఇదే సమయంలో సహాయం కోసం టోల్ ఫ్రీ నంబర్లను అందుబాటులో ఉంచింది. 040-21111111 లేదా 9000113667 నంబర్లకు ఫోన్ చేయాలని పేర్కొంది. డీఆర్ఎఫ్ (డిజాస్టర్ రెస్పాన్స్ ఫోర్స్) బృందాలను సైతం సిద్ధం చేసింది. అటు.. మేయర్ గద్వాల విజయలక్ష్మి సైతం అధికారుల్ని అప్రమత్తం చేశారు. టెలికాన్ఫరెన్స్ నిర్వహించి.. అధికారులతో మాట్లాడారు. మ్యాన్హోల్స్ వద్ద ప్రమాద హెచ్చరికల్ని ఏర్పాటు చేయాలని, ఆ ప్రాంతాల్లో సిబ్బంది అప్రమత్తగా ఉండాలని ఆదేశాలు జారీ చేశారు. కాగా.. నగరంలో మరో రెండు గంటల పాటు వర్షం కురిసే అవకాశం ఉందని తెలుస్తోంది. ఇప్పటికే ఈ భారీ వర్షం కారణంగా లోతట్టు ప్రాంతాలు మునిగిపోయాయి. రోడ్లు కూడా నిండకుండల్లా నిండిపోవడంతో.. నగరవ్యాప్తంగా భారీగా ట్రాఫిక్ జాం ఏర్పడింది. కిలోమీటర్ల మేర వాహనాలు నిలిచిపోయాయి. ఈ దెబ్బతో వాహనదారులందరూ తీవ్ర ఇబ్బందులు ఎదుర్కుంటున్నారు. ఈ పరిస్థితిని సమీక్షించిన తర్వాత.. నగరవాసులు అవసరమైతేనే బయటకు రావాలని, లేకపోతే ఇళ్లల్లోనే జాగ్రత్తగా ఉండాలని మేయర్ విజయలక్ష్మి విజ్ఞప్తి చేశారు. డీఆర్ఎఫ్ బృందాలు రెడీగా ఉండాలని ఆదేశించారు.

## బీఆర్ఎస్ రైతుల కోసం
# ధర్నాలు చేయడం సిగ్గు చేటు

కాంగ్రెస్ ఎమ్మెల్సీమహేశ్ కుమార్



తెలంగాణ బ్యూరో/ప్రతినిదిః త్వరలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులకు గుడ్ న్యూస్ చెబుతారని కాంగ్రెస్ ఎమ్మెల్సీ మహేశ్ కుమార్ అన్నారు. రైతుల కోసం బీఆర్ఎస్ ధర్నాలు చేయడం సిగ్గుచేటు అని మండిపడ్డారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... బీఆర్ఎస్ పదేళ్ల కాలంలో రైతులకు ఏం చేశారని ప్రశ్నించారు. రైతులకు సంకెళ్లు వేసింది బీఆర్ఎస్ ప్రభుత్వం కాదా? అని నిలదీశారు. గజదొంగల్లా రైతులకు బేడీలు వేశారన్నారు. నేరెళ్ల ఘటన ఎవరి హయాంలో జరిగిందన్నారు. రైతులను బీఆర్ఎస్ ప్రభుత్వం ఇబ్బంది పెట్టిందని... ఈ విషయాన్ని ఎవరూ మరిచిపోలేరన్నారు. వరి వేస్తే ఉరి అని కేసీఆర్ అన్నారని గుర్తు చేశారు. రైతులను వరి సాగు చెయ్యొద్దని చెప్పి కేసీఆర్ తన ఫామ్ హౌస్లో వరి వేయలేదా? అని నిలదీశారు. గతంలో కంటే అదనంగా ధాన్యం కొనుగోళ్ల కేంద్రాలు తెరిచింది తమ ప్రభుత్వమే అన్నారు. కేసీఆర్ లాగా రైతుల విషయంలో మోసం చేసే ప్రభుత్వం తమది కాదన్నారు. బీఆర్ఎస్ నేతలు సిగ్గు, లజ్జా లేకుండా ధర్నాలు చేస్తున్నారని మండిపడ్డారు. బీఆర్ఎస్ పాలకులు రాష్ట్రాన్ని అప్పుల కుప్పగా మార్చినప్పటికీ రేవంత్ రెడ్డి సమర్థవంతంగా పాలన సాగిస్తున్నారన్నారు. కానీ బీఆర్ఎస్ ఇప్పుడు ధర్నాల పేరుతో రైతులను మరోసారి మోసం చేసే పనిలో పడిందని విమర్శించారు. దేశంలో రైతుల ఆత్మహత్యలో రాష్ట్రాన్ని రెండో స్థానానికి తీసుకొచ్చింది కేసీఆర్ ప్రభుత్వమేనని మండిపడ్డారు. తెలంగాణలో ఇప్పుడు కాంగ్రెస్ హవా నడుస్తోందని... లోక్ సభ ఎన్నికల్లో డబుల్ డిజిట్ సాధించడం ఖాయమన్నారు. పదేళ్లు పాలన చేసిన మోదీ సెంటిమెంట్ పైనే ఓట్లు అడుగుతున్నారని విమర్శించారు.

# నా గెలుపు తథ్యం

- రైతులను రేవంత్ సర్కార్ చీటింగ్ చేసింది
- బూర నర్సయ్య గౌడ్



తెలంగాణ బ్యూరో ప్రతినిధి: తెలంగాణ రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం రేవంత్ సర్కార్ రైతులను చీటింగ్ చేసిందని మాజీ ఎంపీ బూర నర్సయ్య గౌడ్ విమర్శించారు. బిజెపి తెలంగాణ రాష్ట్ర కార్యాలయంలో నిర్వహించిన మీడియా సమావేశంలో మాజీ ఎంపీ డాక్టర్ బూర నర్సయ్య గౌడ్ మాట్లాడుతూ అసెంబ్లీ ఎన్నికల ముందు కాంగ్రెస్ ఎంతో ఆర్భాటంగా 6 గ్యారంటీల పేరుతో అనేక హామీలు, వరాలు ఇచ్చిందన్నారు.
కాంగ్రెస్ ప్రభుత్వం రైతులకు ఆరు గ్యారంటీల పేరుతో ఆరు మోసాలు చేసిందని, రైతులకు రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తామని వాగ్దానం చేశారు. ఇవ్వకుండా రైతులకు ద్రోహం చేశారు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే వరి ధాన్యానికి క్వింటాలుకు రూ.500 చొప్పున బోనస్ ఇస్తామన్నరు ఇచ్చింది లేదన్నారు.రైతు భరోసా కింద ప్రతి ఏటా రైతులకు, మరియు కౌలు రైతులకు 15000 చొప్పున ఇస్తామన్నారు. ఇంతవరకు ఇవ్వలేదు. రైతు కూలీలకు భరోసాగా ప్రతియేటా రూ.12000 ఇస్తామని గొప్పలు చెప్పారు. అమలు చేసింది లేదు.ఫసల్ బీమా యోజనతో పంటనష్ట పరిహారం అందిస్తామని మభ్యపెట్టారు. అధికారంలోకి వచ్చాక బాధిత రైతులను పట్టించుకున్న పాపానపోలేదన్నారు.డిసెంబర్ 9వ తేదీన ఏకకాలంలో రూ. 2 లక్షల రుణమాఫీ అన్నారు.. ధాన్యాన్ని కనీస మద్దతు ధరకు కొనుగోలు చేస్తూ క్వింటాకు రూ.500 బోనస్ చెల్లిస్తామన్నరు. చెల్లించకుండా మోసం చేశారు.రైతు భరోసా పేరుతో ఎకరానికి 10 నుంచి 15 వేల వరకు పరిహారం అందిస్తామంటూ ప్రకటించారు. ప్రతి ఏటా రైతులకు, మరియు కౌలు రైతులకు 15000,వ్యవసాయ కూలీలకు భరోసాగా ప్రతియేటా రూ.12000 అందిస్తామన్నారు.. అమలు చేయకుండా మోసం చేశారు. రైతుకూలీలను ఆదుకుంటామంటూ ఉత్తరప్రగల్భాలు పలికి అధికారంలోకి వచ్చాక మోసం చేశారు. ఫసల్ బీమా యోజన అమలు చేసి నష్టపోయిన ప్రతి ఎకరాకు నష్టపరిహారం రూ. 25 వేలు అందిస్తామని చెప్పి ఆదుకోకుండా మోసం చేశారు.
ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రైతులను డబుల్ చీటింగ్ చేశారు. భువనగిరి పార్లమెంటు ఎన్నికల ప్రచారంలో సీఎం రేవంత్ రెడ్డి సాక్షాత్తు యాదాద్రి లక్ష్మీనృసింహస్వామి దేవుడు మీద ఒట్టుపెట్టి ప్రమాణం చేసి ఆగస్టు 15న రూ. 2 లక్షల రుణమాఫీ చేస్తామన్నారు..
ఎన్నికలు అవగానే రైతు కార్పోరేషన్ ఏర్పాటు చేసి రుణాలు ఇస్తామని కాంగ్రెస్ నాయకులు కొత్తగా మాటలు చెబుతున్నారు. అంటే.. బ్యాంకులు రుణాలు ఇవ్వకుంటే అమలు చేయలేరా..? సాధారణంగా ఏడాదికి ఒకసారి ఏప్రిల్ ఫూల్ డే ఉంటుంది.. కాని, రేవంత్ రెడ్డి పుణ్యమా అంటూ ఆగస్టు 15న కూడా ఏప్రిల్ ఫూల్ డే గా చేయనున్నారని ఆయన మాటల ద్వారా తెలుస్తోంది.రైతులను మోసం చేసిన ఏ నాయకుడు బాగుపడరనే గుర్తుంచుకోవాలి.రైతు రుణమాఫీ అమలు చేయాలంటే దాదావు రూ. 40 వేల కోట్లు అప్పు తీసుకురావాలి. కాని, అనేక సాకులు వెతుకుతూ రైతులను మళ్లీ మళ్లీ మోసం చేయాలనుకుంటున్నారు.రాష్ట్రంలో యాసంగిలో 54 లక్షల ఎకరాల్లో వరి పంట పండింది. అందులో కోటి 50 లక్షల టన్నుల ధాన్యం ఉత్పత్తి అవుతోంది. అంటే.. కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన హామీ ప్రకారం ప్రతి క్వింటాలుకు రూ. 500 చొప్పున బోనస్ ఇవ్వాలి. మొత్తం రూ. 7,500 కోట్లు రైతులకు బకాయిపడిందన్నారు.పార్లమెంటు ఎన్నికల్లో భువనగిరి పార్లమెంటు నియోజకవర్గంలో ఖచ్చితంగా గెలిచి తీరుతామని ధీమా వ్యక్తం వ్యక్తం చేశారు.

# త్వరలో టీపీసీసీకి కొత్త బాస్

- ఆశావాహులు ఎదురు చూపు
- రేసులో కోమటిరెడ్డి, జగ్గారెడ్డి, మధు యాష్కీ, సంపత్ కుమార్, షబ్బీర్ అలీ, ముకేష్ కుమార్, అంజన్ కుమార్



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః ప్రస్తుతం దేశవ్యాప్తంగా లోక్ సభ ఎన్నికల సందడి నెలకొన్న సంగతి తెలిసిందే. ఇందులో ప్రధానంగా రెండు తెలుగు రాష్ట్రాల్లోనూ ఎన్నికలు ముగిసాయి. జూన్ 4న విడుదలయ్యే ఫలితాల కోసం రెండు తెలుగు రాష్ట్రాల ప్రజలూ తీవ్ర ఉత్కంఠతో ఎదురుచూస్తున్నారు. ఆ సంగతి అలా ఉంటే... తెలంగాణలో లోక్ సభ ఎన్నికల ఫలితాలపై మూడు పార్టీలూ ధీమాగానే ఉన్న సంగతి తెలిసిందే. అటు బీఆరెస్స్, ఇటు బీజేపీలు తమకు మెజారిటీ స్థానాలు వస్తాయని చెబుతున్నారు. ఇదే సమయంలో అసెంబ్లీ ఎన్నికల్లో మాదిరిగానే లోక్ సభ ఎన్నికల్లోనూ సత్తాచాటబోతున్నామని తెలంగాణ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ధీమాగా చెబుతున్నారు. ఇదే క్రమంలో... ఇక ఎన్నికలు, రాజకీయాలూ ముగిసాయని.. ఇక దృష్టంతా పాలనపైనే అని ప్రకటించారు. అయితే... లోక్ సభ ఎన్నికల ఫలితాల అనంతరం టీపీసీసీ కొత్త అధ్యక్షుడి నియామకం ఉండొచ్చని చెబుతున్నారు. అవును... తెలంగాణ కాంగ్రెస్ పార్టీకి పీసీసీ చీఫ్ గా ప్రస్తుతం రేవంత్ రెడ్డి ఉన్న సంగతి తెలిసిందే. ఇదే సమయంలో ముఖ్యమంత్రి పదవిలోనూ ఆయనే ఉన్నారు. అయితే... లోక్ సభ ఎన్నికల అనంతరం టీపీసీసీ చీఫ్ గా కొత్త వారిని నియమించబోతున్నారని తెలుస్తుంది. దీంతో... తెలంగాణ కాంగ్రెస్ పార్టీ కొత్త అధ్యక్ష పదవి కోసం పోటీ భారీగా ఉందనే చర్చ తెరపైకి వచ్చింది. ఇందులో భాగంగా రేవంత్ రెడ్డితో సీఎం పదవికి సైతం పోటీ పడినట్లు చెప్పే భట్టి విక్రమార్క పేరు ఈ జాబితాలో ప్రథమంగా వినిపిస్తుందని అంటున్నారు. రేవంత్ కి పీసీసీ బాధ్యతలు తప్పించేదే... భట్టికి ఇవ్వడానికనే చర్చా నడుస్తుంది. ఇదే సమయంలో కోమటిరెడ్డి రాజగోపాల్ రెడ్డి, జగ్గారెడ్డి, మధు యాష్కీ, సంపత్ కుమార్, షబ్బీర్ అలీ, ముకేష్ కుమార్, అంజన్ కుమార్ మొదలైన నేతలు రేసులో ఉన్నారని అంటున్నారు. ఇదే క్రమంలో సీతక్క పేరు కూడా వినిపిస్తుంది. దీంతో... టీపీసీసీ కొత్త చీఫ్ ఎంపిక విషయంలో ఏఐసీసీ ఏయే విషయాలను పరిగణలోకి తీసుకోబోతొందనేది ఆసక్తిగా మారింది.

# తెలంగాణ ప్రభుత్వం వద్ద ఖజానా ఖాళీ



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః తెలంగాణ ప్రభుత్వం వద్ద ఖజానా లేదని... ఉద్యోగులకు వేతనాలు ఇవ్వలేని పరిస్థితులు నెలకొన్నాయని బీజేపీ నేత, చేవెళ్ల లోక్ సభ అభ్యర్థి కొండా విశ్వేశ్వర్ రెడ్డి అన్నారు. గురువారం బీజేపీ రాష్ట్ర కార్యాలయంలో ఆయన మీడియాతో మాట్లాడుతూ... కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ఆరు గ్యారెంటీలు అసాధ్యమైన హామీలే అన్నారు. రేవంత్ రెడ్డి ప్రభుత్వం బాధ్యతారాహిత్యంగా వ్యవహరిస్తోందని మండిపడ్డారు. రైతుల రుణమాఫీకి రూ.32వేల కోట్లు అవసరమవుతాయని... అది సాధ్యమయ్యే పనేనా? అని ప్రశ్నించారు. కాంగ్రెస్ అధికారంలోకి వస్తే రేషన్ దుకాణాల్లో ఇప్పుడు ఇస్తున్న ఐదు కిలోల బియ్యానికి బదులు పది కేజీలు ఇస్తామని ఆ పార్టీ జాతీయ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే చెబుతున్నారని... ఆయన కనీసం ఆలోచన లేకుండా మాట్లాడుతున్నారన్నారు. 2047 వరకు భారత్ను ప్రపంచపటంలో మొదటి స్థానంలో నిలబెట్టాలనే లక్ష్యంతో పని చేస్తున్నారన్నారు.

## కవితకు బెయిల్ కోసం కేసీఆర్ పాట్లు : కేకే మహేందర్ రెడ్డి



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః లిక్కర్ రాణి, కూతురు కవితను జైలు నుంచి విడిపించడానికి బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ బీజేపీకి ఓట్లు వేయించారని కాంగ్రెస్ పార్టీ నేత కేకే మహేందర్ రెడ్డి ఆరోపించారు. తన దగ్గర ఇందుకు సంబంధించి ఆధారాలు ఉన్నాయని పేర్కొన్నారు. బీజేపీకి ఓటు వెయ్యండని బీఆర్ఎస్ నేతలే చెప్పారని పేర్కొన్నారు.పద్మశాలీలు నిరోద్లు అమ్ముకోవాలని తాను అన్నట్లుగా అబద్ధపు ప్రచారం చేస్తున్నారని మండిపడ్డారు. తాను పద్మశాలీలను అనలేదని... ఒక వ్యక్తితో వేరే సందర్భంలో మాట్లాడిన మాటలను కట్ అండ్ పేస్ట్ చేసి వైరల్ చేశారని ఆరోపించారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ... అసలు ప్రభుత్వం అనుమతించిన వాటిని అమ్ముకుంటే తప్పేమిటని వ్యాఖ్యానించారు. కూతురు కోసం, రాజకీయ భవిష్యత్తు కోసం ప్రధాని మోదీ వద్ద మోకరిల్లిన పార్టీ బీఆర్ఎస్ అని విమర్శించారు. కేసీఆర్ ప్రధాని మోదీ కనుసన్నుల్లోనే ఉన్నారన్నారు. కేటీఆర్ను ముఖ్యమంత్రిగా చేయాలని స్వయంగా కేసీఆర్ తనను అడిగినట్లు ప్రధానే చెప్పారని గుర్తు చేశారు. బీజేపీ, బీఆర్ఎస్ మధ్య ఉన్న ఫెవికాల్ బంధం ఏమిటో తెలియాలన్నారు. కేసీఆర్ కొడుకు కాకపోతే కేటీఆర్ ఎవరు కోన్ కిస్కా అని మండిపడ్డారు. కేటీఆర్ మతిభ్రమించి మాట్లాడుతున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బీఆర్ఎస్ నేతల మాటలు దెయ్యాలు వేదాలు వల్లించినట్లుగా ఉందన్నారు. అధికారంలో ఉన్నప్పుడు జల దోపిడీ చేశారని, సిరిసిల్ల జిల్లా పొలాలను ఎండబెట్టి ఆయన పొలాలకు నీళ్లు తీసుకెళ్లాడని ఆగ్రహం వ్యక్తం చేశారు. బతుకమ్మ చీరల పేరుతో కేటీఆర్ దోపిడీకి పాల్పడ్డారన్నారు.

# కాంగ్రెస్ పాలనపై కర్షకుల కన్నెర్ర..

- రాష్ట్ర వ్యాప్తంగా ఆందోళనలు
- అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో నిరసన



తెలంగాణ బ్యూరో/ప్రతినిది : రాష్ట్ర ప్రభుత్వ పనితీరుపై రైతులు కన్నెర్రజేశారు. వ్యవసాయానికి కరెంటు, నీళ్లు ఇవ్వకుండా ఏడిపించిన ప్రభుత్వం ఇప్పుడు పండించిన వడ్లు కొనకుండా గోస పెడుతున్న తీరుపై అన్నదాతలు)మండిపడుతున్నారు. కాంగ్రెస్ ప్రభుత్వ రైతాంగ వ్యతిరేక చర్యలకు నిరసనగా బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ పిలువు మేరకు..గురువారం రాష్ట్ర వ్యాప్తంగా అసెంబ్లీ నియోజకవర్గ కేంద్రాల్లో నిరసన కార్యక్రమాలు చేపట్టారు. రైతులు, బీఆర్ఎస్ శ్రేణులు నిరసన కార్యక్రమాల్లో స్వచ్ఛందంగా పాల్గొన్నారు. నల్లబ్యాడ్జీలు ధరించి ప్రభుత్వ కార్యాలయాలు, రహదారులపై ధర్నా చేపట్టారు.వడ్లకు రూ.500ల బోనస్ ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వ విధానాలకు వ్యతిరేకంగా నినాదాలు చేశారు. ప్రభుత్వ తీరు మారకుంటే ఆందోళన ఉధృతం చేస్తామని హెచ్చరించారు.

# పేద విద్యార్థులకు చదువు దూరమేనా?

- ఫీజు రీయంబర్స్‌మెంట్ నిధులు విడుదల చేయాలి
- బీసీ విద్యార్థి సంఘం రాష్ట్ర అధ్యక్షుడు రామకృష్ణ



తెలంగాణ బ్యూరో/ప్రతినిధిః ఫీజు రీయంబర్స్మెంట్ బకాయిలను వెంటనే విడుదల చేసి, పేద విద్యార్థుల చదువులకు ఆటంకం లేకుండా చూడాలని రాష్ట్ర బీసీ విద్యార్థి సంఘం అధ్యక్షుడు వేముల రామకృష్ణ రాష్ట్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. గురువారం ఆయన మీడియాతో మాట్లాడుతూ రాష్ట్రంలోని డిగ్రీ, పీజీ, ఇంజనీరింగ్, వృత్తి విద్యా కళాశాలల్లో పరిస్థితి దుర్భరంగా మారింది . దీని అన్నిటికీ మెంబర్స్ మెంట్ చెల్లింపులు ఆలస్యం కారణం అని ఆవేదన వ్యక్తం చేశారు
ప్రభుత్వం ఫీజు నెంబర్స్ స్కాలర్షిప్ చెల్లించకపోవడంతో..విద్యార్థులు ఫీజులు చెల్లిస్తేనే హాల్ టికెట్లు ఇస్తామని ఆయా కాలేజీ యాజమాన్యాలు తెగేసి చెబుతున్నాయి
అప్పటికప్పుడే విద్యార్థులు వాళ్ళ తల్లిదండ్రుల పుస్తెలతాడు అమ్మి, ఫీజులు చెల్లించే దుస్థి నెలకొందదని రామకృష్ణ ఆవేదన వ్యక్తం చేశారు డిగ్రీ ఇంజనీరింగ్ మెడిసిన్ పీజీ తదితర కోర్సులకు టైం కి హాల్ టికెట్ ఇవ్వకపోవడంతో ఆ ప్రభావం ఎగ్జామ్ మీద ఉంటదని ఇంటర్ పాస్ అయిన విద్యార్థులకు సర్టిఫికెట్లు ఇవ్వడంతో కౌన్సిలింగ్లో సీట్ కోల్పోయే అవకాశం ఉందని రామకృష్ణ అన్నారు. దీనివల్ల విద్యార్థుల భవిష్యత్తు దెబ్బతినే అవకాశం ఉందని అన్నారు. కాంట్రాక్టర్లకు వ్యాపారవేత్తలకు కమిషన్లు వచ్చే వాటికి బిల్లు చెల్లిస్తూ బావి భారత దేశ పౌరులను విద్యార్థులకు స్కాలర్షిప్లు, ఫీజు రీయింబర్స్మెంట్, మెస్ చార్జీలు చెల్లించరా అని రాష్ట్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. వెంటనే ఫీజు బకాయిలను విడుదల చేయాలని లేని పక్షంలో రాష్ట్ర వ్యాప్తంగా ఉద్యమిస్తామని రామకృష్ణ హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో అనంతయ్య , చంద్రశేఖర్, దివ్య, శిరీష, స్వాతి, రేఖ, ప్రశాంతి, రమ్య తదితరులు పాల్గొన్నారు.

# పట్టభద్రుల ఎమ్మెల్సీగా బిజెపి అభ్యర్థి ప్రేమేందర్ రెడ్డిని గెలిపించాలి



తెలంగాణ బ్యూరో ప్రతినిధి పట్టణ నియోజకవర్గం ఎమ్మెల్సీగా బిజెపి అభ్యర్థి ప్రేమేందర్ రెడ్డిని గెలిపించాలని బిజెపి సీనియర్ నాయకులు ఈటెల రాజేందర్ కోరారు. వరంగల్ నల్లగొండ ఖమ్మం పట్టభద్రులు ఎమ్మెల్సీ ఎన్నిక సందర్భగా నల్లగొండ జిల్లాకేంద్రంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో పాల్గొన్న ఈటల రాజేందర్, జిల్లా అధ్యక్షుడు హర్షిత్ రెడ్డి, ఎమ్మెల్సీ అభ్యర్థి ప్రేమేందర్ రెడ్డి, రామచందర్ రావు, వెంకటేష్ నేత, సైదిరెడ్డి, రామరాజు యాదవ్, మధుసూదన్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు. బీజేపీ అభ్యర్థి ప్రేమేందర్ రెడ్డి విద్యార్థి దశనుండి వారి సమస్యల గురించి పోరాడినవారు. నలభై ఏళ్లుగా నమ్మిన సిద్ధాంతం కోసం పనిచేస్తున్నారు. 34 నియోజకవర్గాలకు 34మంది ఇంచార్జిలను నియమించుకొని పనిచేస్తున్నాం. బీజేపీ చారిత్రాత్మక సన్నివేశంలోకి ప్రవేశించింది. ఈ రాష్ట్రంలో ప్రజలకు నాయకత్వం వహించే పార్టీ బీజేపీ అని ప్రజలు భావిస్తున్నారు. మోదీ పదేళ్ల పాలన చూసి ప్రజలందరూ ఆయనవైపు మొగ్గుచూపుతున్నారు. ఖమ్మంలో సైతం బీజేపీ ప్రభావం ఉంది. బుద్ధిజీవులు, యువకులు, చదువుకున్నవారు బీజేపీవైపు ఉన్నారు. ప్రపంచపటం మీద భారత ఔన్నత్యాన్ని సమున్నతంగా నిలిపిన వ్యక్తి మోడీ అని అన్నారు.వరంగల్ నల్లగొండ ఖమ్మం పట్టభద్రులు కూడా బీజేపీని గెలిపించాలని భావిస్తున్నారు. భారత రాష్ట్ర సమితి పార్టీ ఇప్పుడు ఇర్రెలవెంట్. ప్రజాస్వామ్యం పరిఢవిల్లాలి అంటే ప్రతిపక్షంకూడా గట్టిగా ఉండాలి. ప్రేమేందర్ రెడ్డి మీ గొంతుక అవుతున్నారు. అతి తక్కువకాలంలో ప్రజలచేత ఛీ కొట్టించుకున్న సీఎం రేవంత్ రెడ్డి. అబద్దాల హోరు అలవవి కానీ హామీలతి బురిడీ కొట్టించారు ఛీ అని ప్రజలు అంటున్నారు. కెసిఆర్ ను ఓడించడానికి కాంగ్రెస్ ను గెలిపించారు తప్ప వీళ్ళని చూసి కాదు. మళ్ళీ ఎండి పోతున్నపంటలు, కాలిపోతున్న మోటార్లు దర్శనమిస్తున్నాయి. 10 శాతం కమీషన్ లేనిది బిల్లులు చెల్లించడం లేదు. దందాలు, పైసల వసూళ్లు తప్ప నిజాయితీ లేదు దీనిని అర్థం చేసుకోగలిగిన వారు పట్టభద్రులు. తర్కించుకొని ఓటు వేయండి. ఎవరు ప్రజల పక్షాన ఉంటారో తెల్సుకొని ఓటు వేయండి. ప్రజలు ఎప్పుడు ఒకవైపే ఉండరు.. మంచి నాయకున్ని, పార్టీని చూసి ఓటు వేస్తారు. 2014 లో కూడా కాంగ్రెస్ అనేక చిల్లర ఆరోపణలు చేసారు.. ఇప్పుడు మళ్ళీ రిజర్వేషన్ల రద్దు అంటూ అబద్ధపు ప్రచారం చేసారు.దేశంలో ఉన్న వారందరు భారతీయులే అని నిన్ననే మోదీ చెప్పారు. కాంగ్రెస్ కి నిజమైన ప్రజాబలం లేక అబద్ధాలని నమ్ముకున్నారు. ఒకప్పటి కాంగ్రెస్ కు కంచుకోట అయిన యూపీ లో ఇప్పుడు బీజేపీ కి మద్దతు పలుకుతుంది. కాంగ్రెస్ పాలన స్కామ్ ల మయం . ఇందిరాగాంధి ఇచ్చిన గరీబీహటావో నినాదమే ఇప్పుడు రాహుల్ గాంధీ కూడా ఇస్తున్నారు. దేశంలో పేదరికానికి కారణమే కాంగ్రెస్. మోడీ పాలనా వారి తప్పులన్నీ సరి చేసుకుంటూ వస్తున్నారన్నారు.

## మాధవీలతపై దాడి చేశారని అనుచరుడు నసీం ఫిర్యాదు
# మజ్లిస్ నాయకులపై కేసు నమోదు

తెలంగాణ బ్యూరో, ప్రతినిధి: హైదరాబాద్ లోక్ సభ నియోజకవర్గం బీజేపీ అభ్యర్థి మాధవీలతపై దాడి కేసులో మజ్లిస్ పార్టీ నేతలపై కేసు నమోదైంది. రెండు రోజుల క్రితం పోలింగ్ రోజున తనపై మజ్లిస్ పార్టీ నాయకులు దాడి చేశారని మాధవీలత ఆరోపణలు చేశారు. ఈ దాడికి సంబంధించి మాధవీలత అనుచరుడు నసీం ఇచ్చిన ఫిర్యాదు మేరకు మొఘల్పుర పోలీసులు కేసు నమోదు చేశారు. 147, 506, 509, 149 సెక్షన్ల కింద కేసు నమోదు చేశారు.పోలింగ్ రోజున మాధవీలత వివిధ ప్రాంతాల్లో తిరిగి బూత్లను తనిఖీ చేశారు. ఈ క్రమంలో యాకుత్పురా మజ్లిస్ పార్టీ ఇంఛార్జ్ యాసిర్ అర్ఫాత్ దాడి చేసేందుకు ప్రయత్నించినట్లు మాధవీలత అనుచరుడు నసీం ఆరోపించారు. ఆమె కారులో వెళుతున్న సమయంలోనూ పలువురు వెంబడించి దాడి చేసేందుకు ప్రయత్నం చేశారన్నారు. అలాగే బీబీ బజార్లో మాధవీలతను పెద్ద సంఖ్యలో మజ్లిస్ నాయకులు, కార్యకర్తలు చుట్టుముట్టారని వెల్లడించారు. ఈ నేపథ్యంలో వీరికి పోలీసులు 41సీఆర్పీసీ కింద నోటీసులు జారీ చేయనున్నారు.




## యూఎస్‌లో మరో వాంఖెడే స్టేడియం: రోహిత్ శర్మకు పండగే..!!

ఐపీఎల్ 2024 ముగియబోతోంది. ఈ నెల 27వ తేదీన ఫైనల్. దీని తరువాత టీ20 వరల్డ్ కప్ 2024 టోర్నమెంట్ మొదలు కానుంది. సుమారు నెల రోజుల పాటు ఉర్రూతలూగించనుంది. దీనికి సంబంధించిన ఏర్పాట్లు చురుగ్గా సాగుతున్నాయి.జూన్ 2వ తేదీన టీ20 వరల్డ్ కప్ 2024 టోర్నమెంట్ ఆరంభం కానున్న విషయం తెలిసిందే. 29వ తేదీ వరకు కొనసాగుతుంది. వెస్టిండీస్, అమెరికా.. సంయుక్తంగా ఈ మెగా ఈవెంట్ను నిర్వహిస్తోన్నాయి. ఈ రెండు దేశాలు కలిపి మొత్తంగా ఏడు స్టేడియాల్లో మ్యాచ్లు షెడ్యూల్ కానున్నాయి. తొలి సగం మ్యాచ్లు వెస్టిండీస్లోని ఆంటిగ్వా అండ్ బార్బుడా, బార్బడోస్, గయానా, సెయింట్ లూసియా, సెయింట్ విన్సెంట్, గ్రెనడైన్స్, ట్రినిడాడ్ అండ్ టొబాగోల్లో మ్యాచ్లు జరుగనున్నాయి. మిగిలిన సగం మ్యాచ్లు- అమెరికాలోని డల్లాస్, ఫ్లోరిడా, న్యూయార్క్ స్టేడియాల్లో నిర్వహించనుంది ఇంటర్నేషనల్ క్రికెట్ కౌన్సిల్. ట్రినిడాడ్, గయానాల్లో రెండు సెమీ ఫైనల్స్, బార్బడోస్లో ఫైనల్ మ్యాచ్ జరుగనుంది.ఈ మెగా టోర్నమెంట్లో భారత్- పాకిస్తాన్ తలపడనున్నాయి. జూన్ 9వ తేదీన ఈ దాయాదుల మధ్య పోరు ఉంటుంది. న్యూయార్క్.. దీనికి ఆతిథ్యాన్ని ఇవ్వబోతోంది. న్యూయార్క్లోని నస్సౌ కౌంటీ ఇంటర్నేషనల్ క్రికెట్ స్టేడియంలో అక్కడి కాలమానం ప్రకారం రాత్రి 8 గంటలకు మ్యాచ్ మొదలవుతుంది.మన్హట్టన్ నుంచి సుమారు 45 కిలోమీటర్ల దూరంలో ఉంటుంది నస్సౌ కౌంటీ స్టేడియం. యునైటెడ్ స్టేట్స్ క్రికెట్, ఐసీసీ సంయుక్తంగా దీన్ని నిర్మించాయి. ఆరు నెలల కాలంలో ఈ స్టేడియం నిర్మాణం మొత్తం పూర్తయింది. ఒకేసారి 34,000 వేలమంది మ్యాచ్ చూసేలా దీన్ని అందుబాటులోకి తీసుకొచ్చింది.జమైకన్ స్ప్రింటర్ ఉసేన్ బోల్ట్ బుధవారం ఈ స్టేడియాన్ని ప్రారంభించారు. పిచ్ను సెంటర్ పాయింట్గా తీసుకుంటే.. తూర్పు-పశ్చిమం ఎండ్లో 75 గజాలు, ఉత్తరం- దక్షిణ వైపున 67 గజాల విస్తీర్ణంలో ఫీల్డ్ అందుబాటులో ఉంటుంది. టీ20 వరల్డ్ కప్లో ఎనిమిది మ్యాచ్లు ఇదే స్టేడియంలో జరుగుతాయి. ఈ స్టేడియంలో జరిగే తొలి మ్యాచ్.. జూన్ 3వ తేదీన షెడ్యూల్ అయింది.

## ఉప్పల్‌ను కమ్మేసిన దట్టమైన మేఘాలు...

# ఆందోళనలో సన్ రైజర్స్ అభిమానులు

- హైదరాబాద్‌లో అనేక ప్రాంతాల్లో భారీ వర్షం
- ఉప్పల్ స్టేడియంలో పిచ్‌ను కవర్లతో కప్పేసిన సిబ్బంది
- రాత్రి 7 గంటలకు సన్ రైజర్స్, గుజరాత్ మ్యాచ్



ఐపీఎల్ 2024 సీజన్లో భాగంగా ఉప్పల్ వేదికగా మరికాసేపట్లో ప్రారంభం కావాల్సిన సన్రైజర్స్ హైదరాబాద్ వర్సెస్ గుజరాత్ టైటాన్స్ మ్యాచ్కు భారీ అడ్డంకి ఏర్పడింది. ఉప్పల్లో భారీ వర్షం కురుస్తుండటంతో ఈ మ్యాచ్పై నీలి నీడలు కమ్ముకున్నాయి. ప్రస్తుతం ఉప్పల్ మైదానాన్ని కవర్లతో కప్పి ఉంచగా.. వర్షం గ్యాప్ లేకుండా పడుతోంది.మరో రెండు గంటల పాటు ఇదే పరిస్థితి ఇలానే ఉంటే ఈ మ్యాచ్ రద్దయ్యే అవకాశాలు ఉన్నాయి. ఇప్పటికే మైదానంలోకి వర్షపు నీరు భారీగా చేరింది. వర్షం ఆగినా.. ఔట్ ఫీల్డ్ చిత్తడిగా మారే అవకాశం ఉంది. ఈ మ్యాచ్ రద్దయితే ఇరు జట్లకు చెరో పాయింట్ కేటాయించనున్నారు. అప్పుడు ఎలాంటి సమీకరణాలు లేకుండా సన్రైజర్స్ హైదరాబాద్ ప్లే ఆఫ్స్ బెర్త్ దక్కించుకోనుంది. పంజాబ్ కింగ్స్తో వచ్చే ఆదివారం ఇదే మైదానంలో జరగాల్సిన మ్యాచ్ ఓడినా సన్రైజర్స్ హైదరాబాద్ ప్లే ఆఫ్స్ బెర్తు వచ్చే సమస్య ఏం లేదు.

ఇప్పటికే కోల్కతా నైట్రైడర్స్ ప్లే ఆఫ్స్ బెర్త్ దక్కించుకోగా.. రాజస్థాన్ రాయల్స్ మరో బెర్త్ను దాదాపు ఖరారు చేసుకుంది.

మరో రెండు స్థానాల కోసం సీఎస్కే, సన్రైజర్స్ హైదరాబాద్, ఆర్సీబీ, లక్నో సూపర్ జెయింట్స్ పోటీ పడుతున్నాయి.

అయితే పేలవ రన్ రేట్ ఉన్న లక్నో సూపర్ జెయింట్స్ ఆఖరి మ్యాచ్లో గెలిచినా ప్లే ఆఫ్స్ చేరే అవకాశాలు లేవు. ప్రస్తుతం సీఎస్కే, సన్రైజర్స్ 14 పాయింట్లతో మూడు, నాలుగు స్థానాల్లో ఉన్నాయి.

సీఎస్కేతో బెంగళూరు వేదికగా జరిగే మ్యాచ్లో ఆర్సీబీ 18 పరుగుల తేడాతో లేదా 18.1 ఓవర్లలో లక్ష్యాన్ని పూర్తి చేస్తే సీఎస్కేను వెనక్కు నెట్టి ప్లే ఆఫ్స్ చేరుతోంది. సన్రైజర్స్ ప్లే ఆఫ్స్ చేరాలంటే గుజరాత్ టైటాన్స్తో జరిగే నేటి మ్యాచ్తో పాటు పంజాబ్ కింగ్స్తో జరిగే ఆఖరి మ్యాచ్లో ఒక్కటి గెలిచినా ముందడుగు వేస్తోంది.

అయితే వర్షం కారణంగా గుజరాత్తో మ్యాచ్ రద్దయితే సన్రైజర్స్ ఖాతాలో ఓ పాయింట్ చేరి 15 పాయింట్స్తో ప్లే ఆఫ్స్ బెర్తు ఖరారు చేసుకుంటుంది. ఆఖరి మ్యాచ్లో ఓడినా, గెలిచినా ఆ జట్టు ప్లే ఆఫ్స్ బెర్తు వచ్చే నష్టం ఏం ఉండదు.

## ముంబై ఇండియన్స్‌లో గ్రూపిజం



ఐపీఎల్ 2024 సీజన్లో వరుస పరాజయాలతో ముంబై ఇండియన్స్ కుదేల్ అవుతోంది. తన స్థాయికి తగ్గ ఆటతీరును ప్రదర్శించట్లేదీ మోస్ట్ సక్సెస్ఫుల్ టీమ్. గెలిచి తీరాల్సిన మ్యాచ్లన్నింట్లోనూ చతికిలపడుతూ వస్తోంది. ఫలితంగా ప్లేఆఫ్స్ చేరే అవకాశాలను చేతులారా మట్టిపాలు చేసుకుంది. ఇప్పటివరకు ఆడిన 13 మ్యాచ్లల్లో ఓడినవే ఎక్కువ. నాలుగింట్లో గెలిచింది. తొమ్మిది మ్యాచ్లల్లో ఘోర పరాజయాన్ని చవి చూసింది. ప్రస్తుతం ఆ జట్టు ఖాతాలో ఉన్నవి ఎనిమిది పాయింట్లే. పాయింట్ల పట్టికలో పదో స్థానంలో నిలిచింది. అందరికంటే ముందుగానే ప్లేఆఫ్స్ రేసు నుంచి అవుట్ అయిందీ టీమ్.లీగ్లో తన చివరి మ్యాచ్ శుక్రవారం ఆడబోతోంది ముంబై ఇండియన్స్. లక్నో సూపర్ జెయింట్స్ను ఢీకొట్టబోతోంది. ముంబై వాంఖెడే స్టేడియం దీనికి వేదిక. సాయంత్రం 7:30 గంటలకు మ్యాచ్ మొదలవుతుంది. ఈ మ్యాచ్లో ముంబై ఇండియన్స్ ఓడిపోతే పెద్దగా ఒరిగేదేమీ లేదు గానీ.. గెలిస్తే మాత్రం లక్నో సూపర్ జెయింట్స్కు కొద్దో గొప్పో ఉండే ప్లేఆఫ్స్ అవకాశాలకు గండికొట్టినట్టవుతుంది. ముంబై ఇండియన్స్ ఇంత దారుణస్థితికి పడిపోవడానికి అసలు కారణాలు ఏమిటనేది అభిమానులకు ముందు నుంచీ తొలుస్తోన్న ప్రశ్న. రోహిత్ శర్మను కాదని.. హడావుడీగా గుజరాత్ టైటాన్స్ కెప్టెన్ హార్దిక్ పాండ్యాను జట్టులోకి తీసుకోవడం, అతన్ని కెప్టెన్ చేయడం వంటి పరిణామాలన్నీ కూడా జట్టు ప్లేయర్ల ఆత్మ విశ్వాసాన్ని దెబ్బతీసినట్టయిందనేది టాక్.హార్దిక్ పాండ్యా ముంబై జట్టులోకి వచ్చిన తరువాత గ్రూపిజం ఏర్పడిందనే సమాచారం బయటికొచ్చింది. దీని వల్లే ప్లేయర్లు తమ ఆటతీరుపై దృష్టి సారించలేకపోయారని, ప్రత్యేకించి- కెప్టెన్గా రోహిత్ శర్మను తొలగించడం, అతని స్థానంలో హార్దిక్ పాండ్యాకు జట్టు పగ్గాలను అప్పగించడాన్ని జీర్ణించుకోలేకపోయారని తెలుస్తోంది. ఈ గ్రూపిజంలో- ముంబై ఇండియన్స్లో ఉన్న భారత ఆటగాళ్లందరూ రోహిత్ శర్మ వైపు, ఓవర్సీస్ ప్లేయర్లందరూ హార్దిక్ పాండ్యా వైపు నిలిచారని సమాచారం. హార్దిక్ పాండ్యా కెప్టెన్సీని ఏ మాత్రం అంగీకరించలేకపోతున్న వారిలో సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ, ఆకాష్ మధ్వాల్, ఇషాన్ కిషన్.. వంటి ప్లేయర్లు రోహిత్ కెప్టెన్సీని కోరుకుంటోన్నారని చెబుతున్నారు.ఒకదశలో ముంబై ఇండియన్స్ డ్రెస్సింగ్ రూమ్లో తిలక్ వర్మ- హార్దిక్ పాండ్యా మధ్య గొడవలు సైతం చోటు చేసుకున్నాయని సమాచారం. ఇది- టీమ్ హెడ్ కోచ్ మార్క్ బౌచర్ దృష్టికీ వెళ్లిందని అంటున్నారు. ఈ గ్రూపిజం, గొడవల వల్లే ముంబై ఇండియన్స్ ఈ సీజన్లో చతికిలపడిందనే అంచనాలు ఉన్నాయి.నెట్ ప్రాక్టీస్ చేస్తోన్న సమయంలో హార్దిక్ పాండ్యా వచ్చిన కొద్దిసేపటికే సూర్యకుమార్ యాదవ్, తిలక్ వర్మ.. అక్కడి నుంచి డ్రెస్సింగ్ రూమ్కు వెళ్లిపోయిన సందర్భాలు కూడా ఉన్నాయి.

## ధోనీ రిటైర్మెంట్‌పై ఓ క్లారిటీ వచ్చింది భయ్యా



ఐపీఎల్ 2024లో భాగంగా ఈ శనివారం మరో హైఓల్టేజ్ మ్యాచ్ జరుగనుంది. రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు.. చెన్నై సూపర్ కింగ్స్ను ఢీ కొట్టబోతోంది. ప్లేఆఫ్స్ ఆశలను సజీవంగా నిలుపుకోవాలంటే- ఈ రెండు జట్లకూ గెలిచి తీరాల్సిన మ్యాచ్ ఇది. ఈ రెండు జట్లకూ ఇదే చివరి మ్యాచ్.

ఇందులో ఓడితే ఆర్సీబీ ప్రస్థానం 12 పాయింట్ల వద్దే స్తంభించిపోతుంది. చెన్నై సూపర్ కింగ్స్ ప్లేఆఫ్స్కు చేరువ అవుతుంది. ఈ మ్యాచ్ కోసం చెన్నై సూపర్ కింగ్స్ జట్టు- ఈ ఉదయం బెంగళూరుకు చేరుకుంది కూడా. ఈ రెండు రోజులూ నెట్ ప్రాక్టీస్లో మునిగి తేలనున్నాయి ఆర్సీబీ, సీఎస్కే.

ఈ పరిస్థితుల్లో సీఎస్కే బ్యాటింగ్ కోచ్ మైక్ హస్సీ.. స్పోర్ట్స్ వెబ్సైట్ ఈఎస్పీఎన్ క్రిక్ఇన్ఫోకు ఇచ్చిన ఇంటర్వ్యూలో మాట్లాడాడు. చెన్నై సూపర్ కింగ్స్ ఆటతీరు, మాజీ కెప్టెన్ మహేంద్ర సింగ్ ధోనీ రిటైర్మెంట్ సహా.. పలు అంశాలను ప్రస్తావించాడు. ప్రత్యేకించి- ధోనీ రిటైర్మెంట్ గురించి తనకు ఉన్న అంచనాలను వెల్లడించాడు.


ధోనీ ఇప్పటికీ తన ఛర్మ్మను కోల్పోలేదని, ఇదివరకట్లాగే బ్యాటింగ్ చేస్తోన్నాడని మైక్ హస్సీ పేర్కొన్నాడు. ఈ సీజన్ అంతా ఫామ్లో ఉన్నాడని గుర్తు చేశాడు. డెత్ ఓవర్లల్లో ఎలా ఆడాలో సరిగ్గా అలాంటి ఆటే ప్రదర్శిస్తోన్నాడని చెప్పాడు. గత ఏడాది మోకాలికి శస్త్రచికిత్స చేసుకున్నప్పటికీ.. ఈ సీజన్ ఆరంభం నుంచీ దూకుడుగా ఆడుతున్నాడని ప్రశంసించాడు.

ధోనీ మరో రెండు ఐపీఎల్ సీజన్లు ఆడొచ్చని తాను వ్యక్తిగతంగా భావిస్తున్నట్లు చెప్పాడు మైక్ హస్సీ. మరో రెండు సీజన్లల్లో ఆడగలిగే ఫిట్నెస్కు ధోనీ ఉందని చెప్పాడు. ఆడాలని కూడా తాను ఆశిస్తున్నట్లు చెప్పాడు. అతను నిర్ణయం ఏమిటనేది వేచి చూడాల్సి ఉంటుందని, ఒక ఫైన్ మార్నింగ్ తన నిర్ణయాన్ని వెల్లడిస్తాడని వ్యాఖ్యానించాడు.

మోకాలి శస్త్ర చికిత్స వల్ల ధోనీ బ్యాటింగ్ ఆర్డర్లో ముందుకు రావట్లేదని వివరణ ఇచ్చాడు మైక్ హస్సీ. బ్యాటింగ్ ఆర్డర్లో ముందుకు రావాలని అభిమానులు కోరుకుంటోన్నారనే విషయం తనకు తన దృష్టికి వచ్చిందని, సర్జరీ వల్ల తాము నిర్ణయం ఆ నిర్ణయం తీసుకోవట్లేదని చెప్పాడు. డెత్ ఓవర్లల్లోనే వస్తాడని, ధోనీలాగా చివరి ఓవర్లల్లో క్లీన్ హిట్ ఎవరూ చేయలేరని అన్నాడు.

కెప్టెన్సీ మార్పు వ్యవహారం తనకూ ఆశ్చర్యపరిచిందని మైక్ హస్సీ వ్యాఖ్యానించాడు. సీఎస్కే కెప్టెన్గా రుతురాజ్ గైక్వాడ్ అపాయింట్ అవుతున్నట్లు చివరి వరకూ తనకు తెలియదని చెప్పాడు. కెప్టెన్సీ బదిలీ వ్యవహారం సజావుగా సాగిందని, ఎక్కడా ఎలాంటి అసమ్మతి తలెత్తలేదని అన్నాడు.

## క్రికెట్ కోసం నా సర్వస్వాన్నీ ధారపోస్తా



ఐపీఎల్ 2024 సీజన్ ప్లేఆఫ్స్ ముంగిట్లో నిలిచింది రాయల్ ఛాలెంజర్స్ బెంగళూరు. లీగ్స్ దశలో తన చివరి మ్యాచ్ను ఈ శనివారం ఆడబోతోంది. ప్లేఆఫ్స్ ఆశలు సజీవంగా నిలుపుకోవాలంటే గెలిచి తీరాల్సిన మ్యాచ్ ఇది. చెన్నై సూపర్ కింగ్స్ను మంచి రనట్తో ఓడించగలిగితే ప్రస్తుతం ఢిల్లీ కేపిటల్స్ బదులుగా తాను ప్లేఆఫ్స్ రేసులో ఉండగలుగుతుంది.

ఈ మ్యాచ్లో విజయం సాధించడానికి ఆర్సీబీ చెమటోడుస్తోంది. నెట్స్లో కఠోరంగా శ్రమిస్తోంది. ఈ మధ్యలో ఆర్సీబీ ప్లేయర్లు - ఖతర్ ఎయిర్వేస్ ఏర్పాటు చేసిన ఓ ఈవెంట్కు హాజరయ్యారు. ఇందులో విరాట్ కోహ్లీ.. తన క్రికెటింగ్ కెరీర్ గురించి ప్రస్తావించారు. ఓ స్పోర్ట్స్మెన్గా తన కెరీర్కు తెర పడటం ఖాయమేనని, అందరి విషయాల్లోనూ ఇదే జరుగుతుందని కోహ్లీ పేర్కొన్నాడు. తన కెరీర్ ఎలా ముగియాలనేది తన చేతుల్లో ఉందని, తన అంచనాలకు అనుగుణంగానే ఇది ఉంటుందనీ చెప్పాడు. ఒక్కసారి కెరీర్ ముగిసిన తరువాత ఇక మళ్లీ వెనక్కి తిరిగి చూడదలచుకోలేదని వ్యాఖ్యానించాడు.

ఫలానా రోజున ఇలా చేసి ఉంటే బాగుండేది..అని ఆలోచిస్తూ స్పోర్ట్స్ కెరీర్ను ముగించాలని కోరుకోవట్లేదని కోహ్లీ పేర్కొన్నాడు. ఒక్కసారి వీడ్కోలు పలికినప్పుడు ఇక మళ్లీ దాన్ని ఎప్పటికీ కొనసాగించలేమని, అందుకే ఎలాంటి పొరపాట్లు, తప్పులకు అవకాశం ఇవ్వకూడదనేది తన అభిప్రాయమని అన్నాడు.ఎలాంటి పశ్చాత్తాపం పడకుండా కెరీర్ను ముగించాలనుకుంట పొరపాట్లకు అవకాశం ఇవ్వకూడదని చెప్పాడు. తన కెరీర్లో ఎటువంటి పశ్చాత్తాపం కలిగి ఉండదని ఖచ్చితంగా భావిస్తున్నానని కోహ్లీ ధీమా వ్యక్తం చేశాడు. రిటైరయ్యాక.. ఏమి చేయాలనే విషయం గురించి ఇప్పుడిప్పుడే ఎలాంటి ఆలోచన చేయట్లేదని, దానికి ముందు సుదీర్ఘ విరామం తీసుకుంటానని అన్నాడు.ఎప్పటివరకు క్రికెట్ ఆడుతానో.. అప్పటివరకు దాని కోసమే తన సర్వస్వాన్ని ధారపోస్తానని కోహ్లీ చెప్పాడు. ఒక్కసారి రిటైర్ అయ్యాక.. ఇక మళ్లీ వెనక్కి రాలేమని, అప్పటివరకు ఒక స్పోర్ట్స్మెన్గా ప్రతి నిమిషాన్నీ ఎంజాయ్ చేస్తాననీ వివరించాడు.

### అత్యాచారం కేసులో నేపాల్

## స్టార్ క్రికెటర్‌ను నిర్దోషిగా తేల్చిన హైకోర్టు

అత్యాచారం కేసులో నేపాల్ క్రికెటర్ సందీప్ లామిచ్చేన్ను పఠాన్ హైకోర్టు నిర్దోషిగా తేల్చింది. జిల్లా కోర్టు ఇచ్చిన ఎనిమిదేళ్ల జైలు శిక్ష తీర్పును హైకోర్టు తోసిపుచ్చింది. బుధవారం ఈ మేరకు తీర్పును వెల్లడించింది. 2022లో కాఠ్ మాండూలోని ఓ హోటల్ లో సందీప్ తనపై అఘాయిత్యానికి పాల్పడ్డాడంటూ 17 ఏళ్ల ఓ మైనర్ కోర్టును ఆశ్రయించింది.

దీనిపై విచారణ చేపట్టిన నేపాల్ జిల్లా కోర్టు ఈ ఏడాది జనవరిలో అతడ్ని దోషిగా తేల్చింది. అతనికి ఎనిమిదేళ్ల జైలు శిక్షతో పాటు భారీ జరిమానా విధించింది. అయితే, ఈ తీర్పును సవాల్ చేస్తూ సందీప్ లామిచ్చేన్ హైకోర్టును ఆశ్రయించాడు. తాజాగా విచారణ చేపట్టిన జస్టిస్ సూర్య దర్శన్, జస్టిస్ దేవ్ భట్టా డివిజన్ బెంచ్, గతంలో జిల్లా కోర్టు ఇచ్చిన తీర్పును తోసిపుచ్చింది. ఈ కేసులో అతడ్ని నిర్దోషిగా తేల్చింది.

**సందీప్ లామిచ్చేన్పై ఉన్న కేసు ఇదే..!** : 2022 ఆగస్టు 21న కాఠ్ మాండూ, భక్తపూర్లో తనను పలు ప్రాంతాల్లో తిప్పి అదే రోజు రాత్రి కాఠ్ మాండు సినమంగల్ లోని ఓ హోటల్ కు తీసుకొచ్చి అత్యాచారం చేసినట్లు నేపాల్ కు చెందిన ఓ 17 ఏళ్ల మైనర్ఆ బాలిక ఆరోపించింది. అతడిపై అక్కడి స్థానిక పోలీసు స్టేషన్లో ఫిర్యాదు చేసింది. దీంతో కేసు నమోదు చేసిన అధికారులు అతడ్ని అదుపులోకి తీసుకునేందుకు ప్రయత్నించారు.

అటు నేపాల్ కోర్టు కూడా అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. దీంతో నేపాల్ క్రికెట్ బోర్డు సందీప్ లామిచ్చేన్ పై వేటు వేసింది. ఇక గతేడాది కరేబియన్ ప్రీమియర్ లీగ్ ముగించుకుని స్వదేశానికి తిరిగి వచ్చిన అతడ్ని పోలీసులు విమానాశ్రయంలోనే అరెస్టు చేశారు. ఈ క్రమంలో 2022 నవంబర్ లో అతడిని జైలుకు తరలించాలని కోర్టు ఆదేశించింది.

## టీ20 వరల్డ్ కప్‌కు నో ఛాన్స్

### కొత్త అవతారం ఎత్తిన టీమిండియా డాషింగ్ ఓపెనర్




ఐపీఎల్ 2024 సీజన్లో మరోసారి నిరాశ పరిచింది పంజాబ్ కింగ్స్. ఈ సీజన్లో కూడా ప్లేఆఫ్స్ వరకు వెళ్లలేకపోయింది. లీగ్స్ దశలోనే దాని ప్రస్థానం ముగిసింది. ఇంకో మ్యాచ్ చేతిలో ఉన్నప్పటికీ- అందులో గెలిచినా ఎలాంటి ఉపయోగం ఉండదా జట్టుకు.ఇప్పటివరకు ఆడిన 13 మ్యాచ్లల్లో గెలిచింది అయిదే. ఎనిమిదింట్లో ఓడింది పంజాబ్. మొత్తం 10 పాయింట్లతో పాయింట్ల పట్టికలో తొమ్మిదో స్థానంలో నిలిచింది. ఈ నెల 19వ తేదీన చివరి లీగ్ మ్యాచ్ ఆడబోతోంది. ఉప్పల్ స్టేడియంలో సన్రైజర్స్ హైదరాబాద్ను ఎదుర్కొనబోతోంది. ఈ జట్టుకు సారథ్యాన్ని వహిస్తోన్న టీమిండియా ఓపెనర్ శిఖర్ ధావన్ గాయం కారణంగా మ్యాచ్లు ఆడట్లేదు. అతని స్థానంలో తాత్కాలికంగా ఆల్రౌండర్ సామ్ కుర్రన్ జట్టు పగ్గాలను అందుకున్నాడు. అయినప్పటికీ- దాని తలరాత మారలేదు. వరుస పరాజయాలతో కుదేల్ అయిందా టీమ్.ఈ పరిస్థితుల మధ్య శిఖర్ ధావన్ నుంచి ఓ కొత్త అప్డేట్ వెలువడింది. అతను బుల్లితెరపై అడుగు పెట్టాడు. ఓ ఛాట్ షోనకు హోస్ట్గా వ్యవహరిస్తోన్నాడు. దీని పేరు ధావన్ కరెంగే. వన డిజిటల్ ఎంటర్టైన్మెంట్ ప్రొడ్యూస్ చేసిన ఈ ఛాట్ షో తొలి ఎపిసోడ్ ఈ నెల 20వ తేదీన టెలికాస్ట్ కానుంది. జియో సినిమా ప్రీమియంలో ఇది ప్రసారమౌతుంది.ఈ విషయాన్ని అతనే స్వయంగా వెల్లడించాడు. ఎంటర్టైన్మెంట్ సెగ్మెంట్లో అడుగుపెట్టినట్లు చెప్పాడు. క్రికెట్ ద్వారా మాత్రమే కాకుండా ఈ ఛాట్ షో ద్వారా అభిమానులతో కనెక్ట్ అయి ఉండాలనే ఉద్దేశంతోనే దీన్ని హోస్ట్ చేయడానికి అంగీకరించినట్లు చెప్పాడు.స్పోర్ట్స్, మూవీస్, ఇండస్ట్రీస్, బిజినెస్, ఎంటర్టైన్మెంట్.. ఇలా అన్ని రకాల ఫ్లేవర్ను ప్రజలకు అందించేలా ఈ ఛాట్ షోను డిజైన్ చేసినట్లు తెలిపాడు. అక్షయ్ కుమార్, తాప్సీ పన్ను, మాజీ క్రికెటర్ హర్భజన్ సింగ్, క్రికెటర్ రిషభ్ పంత్, కమేడియన్ భువన్ బమ్.. ఇలా వేర్వేరు రంగాలకు చెందిన సెలెబ్రిటీలతో నిర్వహించిన ఎపిసోడ్స్ ప్రేక్షకుల ముందుకు రానున్నాయని అన్నాడు.

# సత్యభామ మ్యూజికల్ ఈవెంట్



'క్వీన్ ఆఫ్ మాసెస్' కాజల్ అగర్వాల్ లీడ్ రోల్ లో నటిస్తున్న సినిమా సత్యభామ. నవీన్ చంద్ర అమరేందర్ అనే కీలక పాత్రను పోషిస్తున్నారు. ఈ చిత్రాన్ని అవురమ్ ఆర్ట్స్ పతాకంపై బాబీ తిక్క, శ్రీనివాసరావు తక్కలపల్లి నిర్మిస్తున్నారు. మేజర్ చిత్ర దర్శకుడు శశికిరణ్ తిక్క సమర్పకులుగా వ్యవహరిస్తూ స్క్రీన్ ప్లే అందించారు. క్రైమ్ థ్రిల్లర్ కథతో దర్శకుడు సుమన్ చిక్కాల రూపొందించారు. సత్యభామ సినిమా త్వరలో గ్రాండ్ థియేట్రికల్ రిలీజ్ కు వస్తోంది. ఈ రోజు హైదరాబాద్ లో సత్యభామ సినిమా మ్యూజికల్ ఈవెనింగ్ ఘనంగా నిర్వహించారు. ఈ ఈవెంట్ లో థర్డ్ సింగిల్ 'వెతుకు వెతుకు..' పాట రిలీజ్ చేశారు. ఈ కార్యక్రమంలో గర్ల్స్, బాయ్స్ పెద్ద సంఖ్యలో పాల్గొని సందడి చేశారు. మ్యూజిక్ డైరెక్టర్ శ్రీ చరణ్ పాకాల, అండ్ టీమ్ తమ పాటలతో హుషారెత్తించారు. లైవ్ ఆర్కెస్ట్రాలో సింగర్స్ పాడిన సాంగ్స్ ను ఈవెంట్ కు వచ్చిన ఆడియెన్స్ ఎంజాయ్ చేశారు. ఈ మ్యూజికల్ ఈవెంట్ లో స్పెషల్ కాంటెస్ట్ నిర్వహించి విజేతలకు గిఫ్టు అందజేశారు. ఈ సందర్భంగా హీరోయిన్ కాజల్ అగర్వాల్ మాట్లాడుతూ – సత్యభామ మ్యూజికల్ ఈవెనింగ్ ఈవెంట్ జరుపుకోవడం హ్యాపీగా ఉంది. 'వెతుకు వెతుకు..' నా సోలో సాంగ్. ఈ పాట చేస్తున్నప్పుడు ఎంజాయ్ చేశాం. సత్యభామగా నటించడం ఛాలెంజింగ్ గా అనిపించింది. ఇలాంటి క్యారెక్టర్ నా కెరీర్ లో చేయడం తొలిసారి. మా సినిమాలో ఎమోషన్, డ్రామా, పవర్ ఫుల్ నెస్ అన్నీ ఉన్నాయి. సత్యభామ మీ అందరికీ నచ్చుతుందని మనస్ఫూర్తిగా నమ్ముతున్నాను. ఈ సినిమా నా కెరీర్ లో ఓ స్పెషల్ ప్రాజెక్ట్ గా భావిస్తున్నా. సినిమా రిలీజ్ కోసం ఎగ్జైటెడ్ గా ఉన్నాను. నేను బిడ్డకు జన్మనిచ్చిన తర్వాత చేసిన మూవీ ఇది. ఈ సబ్జెక్ట్ చాలా పర్పస్ ఫుల్ గా, రిలవెంట్ గా అనిపించింది. అమ్మాయిలు తప్పకుండా ఈ మూవీ చూడాలి. అమ్మాయిలు షీ సేఫ్ యాప్ ను ఎలా ఉపయోగించి సేఫ్ గా ఉండాలో మా మూవీలో చూపించాం. ఈ అంశం గురించి సినిమాలో వివరంగా తెలుసుకుంటారు. మన అమ్మాయిలు క్షేమంగా ఉండాలనే పాయింట్ ఈ కథలో నన్ను ఆకట్టుకుంది. మహిళలు కూడా ఎంతో శక్తిమంతులు అని చూపిస్తున్నాం. సత్యభామ క్యారెక్టర్ శక్తి కండబలంతో పాటు బుద్ధిబలంలోనూ ఉంటుంది. సత్యభామ చూసి మీ స్పందన తెలియజేస్తారని ఆశిస్తున్నా అన్నారు.

# వరుణ్ సందేశ్ 'నింద' టీజర్



కాండ్రకోట మిస్టరీ అంటూ యథార్థ సంఘటనల ఆధారంగా నింద అనే చిత్రం రాబోతోంది. వరుణ్ సందేశ్ ఈ చిత్రంలో హీరోగా నటించారు. ది ఫర్వెంట్ ఇండీ ప్రొడక్షన్స్ బ్యానర్ మీద నిర్మించిన ఈ మూవీని రాజేష్ జగన్నాథం నిర్మించడమే కాకుండా కథ, కథనాన్ని రాసి దర్శకత్వం వహించారు. ఇప్పటికే విడుదల చేసిన టైటిల్ పోస్టర్, ఫస్ట్ లుక్ పోస్టర్ ఆడియెన్స్లో ఇంట్రెస్టు క్రియేట్ చేసాయి. తాజాగా ఈ మూవీ టీజర్ను విలక్షణ నటుడు నవీన్ చంద్ర విడుదల చేశారు. టీజర్ విడుదల చేసిన అనంతరం చిత్రయూనిట్కు ఆల్ ది బెస్ట్ తెలిపారు. టీజర్ బాగుందని టీంను మెచ్చుకున్నారు. జీవితంలో కొన్ని సార్లు తప్పని తెలిసినా చేయక తప్పదు.. అనే డైలాగ్తో మొదలైన ఈ టీజర్లో ఎన్నో కోణాలున్నాయి. అందమైన ప్రేమ కథ కనిపిస్తోంది. దాంతో పాటుగా మర్డర్, క్రైమ్ మిస్టరీ కూడా ఉన్నట్టుగా కనిపిస్తోంది. ఇక ఈ టీజర్లోని విజువల్స్ ఎంతో న్యాచురల్గా ఉన్నాయి. మరీ ముఖ్యంగా ఆర్ఆర్ అయితే మూడ్కు తగ్గట్టుగా సాగింది. థ్రిల్లింగ్ ఎలిమెంట్స్ను ఫీల్ అయ్యేలా నేపథ్య సంగీతం సాగింది. ప్రస్తుతం ఈ మూవీకి సంబంధించిన పోస్ట్ ప్రొడక్షన్ కార్యక్రమాలు జరుగుతున్నాయి పురుషోత్తముడు మూవీ టీజర్ లాంఛ్. హీరో రాజ్ తరుణ్ మాట్లాడుతూ – మా మూవీ టీజర్ రిలీజ్ కార్యక్రమానికి వచ్చిన మీడియా, గెస్టులకు థ్యాంక్స్. పురుషోత్తముడు మూవీ గురించి మాట్లాడాలంటే ముందు మా ప్రొడ్యూసర్ డా. రమేష్ గారి గురించి చెప్పాలి. ఆయన సినిమాకు కావాల్సినంత ఖర్చు పెట్టి మూవీ బాగా వచ్చేలా చూసుకున్నారు. మా డైరెక్టర్ రామ్ భీమనతో నాకు మంచి అండర్ స్టాండింగ్ ఉంది. మేమిద్దరు ఒక్క చూపుతో సీన్ ఎలా ఉండాలో కన్వే చేసుకునేవాళ్లం. మా కాంబినేషన్ చూపులు కలిసిన శుభవేళ అనుకోవచ్చు. ఆయన రేపు పెద్ద డైరెక్టర్ అయ్యాక కూడా నాతో సినిమాలు చేయాలని కోరుకుంటున్నా. మా టీమ్ అందరికీ థ్యాంక్స్. అందరూ బాగా వర్క్ చేశారు. జూన్ 6న పురుషోత్తముడు రిలీజ్ చేయాలని అనుకుంటున్నాం. సెన్సార్ ఫార్మాలిటీస్ పూర్తయ్యాక డేట్ అనౌన్స్ చేస్తాం. మా మూవీని థియేటర్స్ లో చూసి ఎంకరేజ్ చేయండి అన్నారు.

## లారి చాప్టర్ -1 ఫస్ట్ లుక్



కింగ్ మేకర్ పిక్చర్స్ పతాకంపై శ్రీకాంత్ రెడ్డి ఆసం హీరో గా నటిస్తూ కథ, స్టాంట్స్, సంగీతం, దర్శకత్వం వహించి నిర్మించిన చిత్రం లారి చాప్టర్ -1. చెన్నై లొయోల కాలేజీ లో డైరెక్షన్ కోర్స్ చేసి హైదరాబాద్ వచ్చి పలు చిత్రాల్లో వివిధ శాఖలలో పని చేసి ప్రావీణ్యం పొందాడు. తర్వాత యూట్యూబ్ లో తన వీడియోలతో కోట్ల మంది అభిమానులను సొంతం చేసుకుని మంచి పాపులారిటీ సంపాదించి ఇప్పుడు లారి చాప్టర్ -1 అనే చలన చిత్రం తో వెండి తెరకు పరిచయం కాబోతున్నాడు. ఈ చిత్రం లో హీరోయిన్ గా చంద్ర శిఖ నటించగా రాఖీ సింగ్ ప్రధాన పాత్రలో నటించారు. అయితే ఈ రోజు ఈ చిత్రం యొక్క మొదటి పోస్టర్ ను విడుదల చేసారు. ఈ సందర్భంగా శ్రీకాంత్ రెడ్డి ఆసం మాట్లాడుతూ చెన్నై లొయోల కాలేజీ లో డైరెక్షన్ కోర్స్ చేసిన మొదట యూట్యూబ్ లో నా కెరీర్ ప్రారంభించాను. యూట్యూబ్ లో మంచి వీడియోలు చేశాను, చాలా వ్యూస్ వచ్చాయి, మంచి పాపులారిటీ వచ్చింది. అలాగే చాలా సినిమాలకు వివిధ శాఖలలో పని చేశాను. ఇప్పుడు లారి చాప్టర్ -1 అనే సినిమా తో మీ ముందుకు వస్తున్నాను. ఇది ఒక యాక్షన్ ఎంటర్టైనర్. తెలుగు తో పాటు తమిళం, కన్నడ, హిందీ మరియు బెంగాలీ భాషలో ఒకేసారి విడుదల చేయడానికి ప్లాన్ చేస్తున్నాను.

# తెలంగాణ యాస - తెరపై సూపర్ హిట్టే



తెలంగాణ ప్రాంతానికి ప్రత్యేక సంస్కృతి, నేపథ్యం ఉన్నాయి.. ఇక్కడ యాస, భాషలకు ఎంతో ప్రత్యేకత ఉంది. హిందీ, ఉర్దూ, అరబిక్ కలగలసిన తెలుగు ఇక్కడి ప్రత్యేకత. ప్రతి విషయాన్ని సొంతం చేసుకుని పలకరించే తెలంగాణ యాస, వేషధారణ, అందరినీ బంధువులను చేసుకుని అన్న, అక్క అంటూ ఆత్మీయ పలకరింపు తెలంగాణకే సొంతం. ఒకప్పుడు తెలుగు సినిమాలో తెలంగాణ మాండలికాన్ని వెకిలి పాత్రలకు పరిమితం చేశారు. పనిగట్టుకొని మరీ హాస్యనటుల ద్వారా అపహాస్యంగా వినిపించారు. కత్తిగట్టి విలన్ల నోటివెంట పట్టుబట్టి తెలంగాణ యాసను మట్టుపెట్టారు. కానీ, ఇప్పుడు ఇండస్ట్రీ ట్రెండ్ మార్చింది. ఇప్పుడు మాత్రం తెలంగాణ యాస అందరికీ ఇష్టంగా మారింది. తెలుగు సినిమాల్లో తెలంగాణ యాసతో వచ్చిన సినిమాలు సూపర్ డూపర్ హిట్లు కొడుతున్నాయి. తెలుగు సినిమా పరిశ్రమ ఇప్పుడు తెలంగాణ భాష, యాస, సంస్కృతికి ఎంతో ప్రాధాన్యం ఇస్తోంది. ఇక గత కొంత కాలంగా టాలీవుడ్లో తెలంగాణ నేపథ్యంలో వచ్చిన సినిమాలు ప్రేక్షకులను మెప్పిస్తూ ఘన విజయం కూడా సాధిస్తున్నాయి.

**దసరా..**

న్యాచురల్ స్టార్ నాని, మహానటి కీర్తి సురేష్ ప్రధాన పాత్రల్లో ఈ నెల 30న విడుదలైన చిత్రం దసరా. ఈ సినిమా కథ పెద్దపల్లి జిల్లాలోని గోదావరిఖని (తెలంగాణ)లోని సింగరేణి బొగ్గు గనుల ప్రాంతంలోని ఒక గ్రామం నేపథ్యంలో సాగుతుంది. ఇప్పటికే విడుదల చిత్రం ప్రేక్షకుల మన్నన అందుకుంది. అన్ని చోట్ల నుంచి హిట్ టాక్ సొంతం చేసుకుంది. ఈ సినిమాతో శ్రీకాంత్ ఓదెల దర్శకుడిగా పరిచయం అవ్వగా.. అతనితోపాటు, నాని కెరీర్లో గుర్తుండిపోయే సినిమాగా దసరా నిలిచిందని చెప్పవచ్చు.

**బలగం..**

జబర్దస్త్ షోతో కమెడియన్గా మంచి పేరు తెచ్చుకున్న వేణు ఎల్దండి దర్శకుడిగా మారి తీసిన చిత్రం బలగం. తెలంగాణ లోని విలేజ్ బ్యాక్ డ్రాప్ కథతో తెరకెక్కిన బలగం చిత్రం కుటుంబ విలువలను కలిగి ఉన్న సినిమాగా అందరినీ బాగా ఆకట్టుకుంది. తెలంగాణ సంస్కృతి, సంప్రదాయాలతో తెరకెక్కిన ఈ సినిమా విమర్శకుల ప్రశంసలందుకుంది.


ఈ సినిమాలో ప్రియదర్శి, కావ్య కల్యాణ్ రామ్ హీరోహీరోయిన్లుగా ఒదిగిపోయారు. దిల్రాజు నిర్మాతగా తెరకెక్కిన ఈ సినిమా కమర్షియల్గానూ మంచి విజయం దక్కించుకుంది.

**రుద్రమదేవి..**

కాకతీయ సామ్రాజ్యం చరిత్ర ఆధారంగా రూపొందిన సినిమా రుద్రమదేవి. ఈ చిత్రంలో రాణి రుద్రమగా అనుష్క నటించిన విషయం తెలిసిందే. ప్రముఖ దర్శకుడు గుణశేఖర్ స్వీయ నిర్మాణంలో తెరకెక్కిన రుద్రమదేవి ది వారియర్ క్వీన్ అనే ట్యాగ్లైన్తో విడుదలైంది. ఈ సినిమాలో కాకతీయ సామ్రాజ్యం, తెలంగాణలోని నేటి వరంగల్ ఒకప్పటి ఓరుగల్లు రాజధానిగా రుద్రమదేవి పాలన గురించి వివరించారు.

**ఫిదా..**

వరుణ్ తేజ్, సాయి పల్లవి ప్రధాన పాత్రల్లో వచ్చిన ఫిదా మూవీ లో కూడా తెలంగాణ సంప్రదాయాల గురించి చూపించారు. దిల్ రాజు నిర్మించిన ఈ చిత్రం బ్లాక్ బస్టర్ ఫలితాలతో తడిసి టాక్ ఆఫ్ ద ఇండస్ట్రీ అయింది. అయితే ఈ సినిమా వచ్చి దాదాపు ఏడాదిన్నర దాటినా ఈ పాట మాత్రం, ఇంకా జనాల మదిలోనే కాక నాలుకలపై కూడా నర్తిస్తుంది. అప్పుడప్పుడు వార్తల్లోకి ప్రవహిస్తూనే ఉంది. వచ్చిండే.. మెల్లా మెల్లగా వచ్చిండే.. అంటూ సింగర్ మధుప్రియ పాడిన అశోక్ తేజ గీతానికి స్ప్రింగులు మింగినట్లు సాయిపల్లవి తన నృత్యంతో నర్తించి అందరినీ ఫిదా చేసిన ఈ పాట ఇప్పుడు సౌత్ సినీ ఇండస్ట్రీ లో టాప్ రికార్డును సొంతం చేసుకుంది.





ఇవే కాకుండా చాలా సినిమాలు తెలంగాణ నేపథ్యంలో రూపొంది ప్రేక్షకులను మెప్పించాయి. డీజే టిల్లు సినిమాలో హీరో సిద్దు జొన్నలగడ్డ కూడా తెలంగాణ యాసతో డైలాగ్స్ చెప్పి నవ్వులు పూయించారు. ఈ సినిమా సీక్వెట్ టిల్లు స్క్వేర్లో కూడా తెలంగాణ మాటలే యూత్ను తెగ ఆకట్టుకున్నాయి. నవీన్ పోలిశెట్టి హీరో గా వచ్చిన జాతి రత్నాలు, రాజమౌళి తెరకెక్కించిన ఆర్ఆర్ఆర్ చిత్రంలోని కొమురం భీం పాత్రలు కూడా తెలంగాణ ప్రాంతానికి చెందిన వారివే.. నాగార్జున గతంలో రాజన్న సినిమాను కూడా తెలంగాణ నేపథ్యంలో తీసి ప్రేక్షకులను మెప్పించారు. ముఖ్యంగా నటులు కూడా తెలంగాణ యాస, భాషలను ఎంతో ఇష్టంతో నేర్చుకుని మాట్లాడటంతో అభిమానులను ఆ చిత్రాలు ఎంతగానో ఆకట్టుకుంటున్నాయి.

బాలకృష్ణ, అనిల్ రావిపూడి కాంబినేషన్ లో రూపొందిన భగవంత్ కేసరి చిత్రంలో తెలంగాణ యాస కు మరింత వన్నె తెచ్చింది.. ఆసినిమాలో బాలకృష్ణ వర్సెన్ అంతా తెలంగాణ మాండలికంలోనే ఉంది. ఆనంద్ దేవరకొండ కూడా దొరసాని చిత్రం తో ఇండస్ట్రీకి పరిచయం అయ్యాడు. ఆ సినిమాలో తెలంగాణ యాసతో అన్న విజయ్ దేవరకొండ కు తగ్గ తమ్ముడిగా పేరు తెచ్చుకున్నాడు. బేబి చిత్రంలో కూడా యాసతో అలరించాడు. అదే సినిమాలో హీరోయిన్ గా నటించిన వైష్ణవి చైతన్య కూడా తెలంగాణ మాండలికంలో మెప్పించింది.

ఇవి కాకుండా మెగాస్టార్ చిరంజీవి భోళా శంకర్ సినిమాలో నర్సపల్లే తెలంగాణ పాటను , రవితేజ ప్రస్తుతం నటిస్తున్న ప్రతి సినిమాలోను తెలంగాణ పాటలను సినిమాలో పెట్టుకున్నారు... ఆ పాటలు కూడా అంతే ఆదరణ ను పోందుతున్నాయి. ఇంటింటి రామాయాణం, భీమదేవరపల్లి బ్రాంచ్, మేమ్ ఫేమస్, రుద్రంగి, ఒదేల్ రైల్వే స్టేషన్, రజాకార్, పొలిమేర, పొలిమేర 2 చిత్రాలే కాకుండా నూతన నటీనటులు నటించిన ఎన్నో సినిమాలు ఓటీటీలో, యూట్యూబ్ లో తెలంగాణ యాసతో రూపొందిన చిత్రాలు దర్శనమిస్తాయి. ఎంతో అలరిస్తాయి. **దయ్యాల అశోక్**



# ప్రేమించొద్దు - టీజర్ లాంచ్



శిరిన్ శ్రీరామ్ కేఫ్ బ్యానర్పై అనురూప్ రెడ్డి, దేవా మలిశెట్టి, సారిక, మానస ప్రధాన పాత్రల్లో నటించిన చిత్రం ప్రేమించొద్దు. శిరిన్ శ్రీరామ్ దర్శక నిర్మాణంలో సినిమా రూపొందుతోంది. బస్తీ నేపథ్యంలో సాగే యూత్ఫుల్ ప్రేమ కథాంశమిది. ఈ సినిమా సెన్సార్ కార్యక్రమాలను పూర్తి చేసుకుంది. పాన్ ఇండియా చిత్రంగా 5 భాషల్లో నిర్మించారు. ఈ చిత్రం తెలుగు వెర్షన్ ని జూన్ 7న విడుదల చేస్తున్నారు..అలాగే తెలుగు లో విడుదల చేసిన తర్వాత, త్వరలో తమిళ, కన్నడ, మలయాళ, హిందీ భాషల్లో రిలీజ్ చేయటానికి కూడా ప్లాన్ చేస్తున్నారు మేకర్స్. ఈ సందర్భంగా గురువారం నాడు మూవీ టీజర్ను లాంచ్ చేశారు. అనంతరం చిత్రయూనిట్ మాట్లాడుతూ..

సూపర్ వైజింగ్ ప్రొడ్యూసర్ నిఖిలేష్ తొగరి మాట్లాడుతూ.. నేను సినిమాను చూశాను. శిరీన్ ఏడ్పించేశాడు. ఆయన సినిమాను తీయలేదు.. ఎమోషన్ను తీశాడు. స్టార్టింగ్లో ఓ తమిళ్ సినిమాలా అనిపించింది. తెలుగులో ఆ తమిళ్ ఫ్లేవర్ను నేచురల్గా తీశాడు. ఒక్కో పాత్ర అద్భుతంగా ఉంటుంది. కారెక్టర్ నేమ్తోనే ఆర్టిస్టులు గుర్తుండిపోతారు. అనురూప్ అద్భుతంగా నటించారు. ప్రతీ ఒక్క ఫీమేల్ కారెక్టర్ అద్భుతంగా ఉంటుంది.

థియేటర్లో ఈ సినిమాను అందరూ చూడండి. చూసిన ప్రతీ ఒక్కరికీ మూవీ నచ్చుతుంది. మన జీవితాల్లోంచే ఈ పాత్రలు వచ్చినట్టుగా కనిపిస్తాయి. మూడు గంటల పాటు కంటి రెప్ప వేయకుండా చూసి ఎంజాయ్ చేసేలా ఉంటుంది.

ప్రతీ తల్లిదండ్రులు పిల్లలకు చూపించేదే కాదు.. ప్రతీ పిల్లవాడు తల్లిదండ్రులకు చూపించే చిత్రంగా ఉంటుంది. ఈ మూవీ అందరికీ నచ్చుతుంది. జూన్ 7న మా సినిమా రాబోతోంది. అందరూ చూడండి అని అన్నారు.

### థియేటర్ల మూసివేతకు

# ఛాంబర్‌కు ఎటువంటి సంబంధం లేదు




ఇందు మూలంగా తెలియజేయునది ఏమనగా, గుంటూరు ఏరియాతో పాటు ఆంధ్రా ప్రాంతంలోని మరికొన్ని ప్రాంతాల్లోని సినిమా థియేటర్ల యజమానులు గత కొన్ని నెలలుగా తగిన ఆదాయం పొందలేకపోతున్నారని, తద్వారా డిజిటల్ ప్రొవైడర్లకు ఛార్జీలు. చెల్లించలేకపోతున్నారని కారణాన్ని చూపుతూ తమ సినిమా థియేటర్లను మూసివేసినట్లు మా దృష్టికి వచ్చింది. అదే విధంగా తెలంగాణలో కూడా కొన్ని సినిమా థియేటర్ల యజమానులు తమ ఇష్టానుసారం తమ థియేటర్లను ప్రేక్షకులు లేని కారణంగా ప్రదర్శన రద్దు చేయడమైనది అని పెట్టేవారు. ఇది ప్రధానంగా ఎన్నికలు మరియు కారణంగా తక్కువ ఫుట్ఫాల్ల కారణంగా జరిగింది, తద్వారా ఆదాయాలపై ప్రభావం పడింది. ఈ సందర్భంగా తెలుగు చలనచిత్ర పరిశ్రమలోని అపెక్స్ బాడీస్ అంటే తెలుగు చలనచిత్ర వాణిజ్య మండలి, తెలంగాణ రాష్ట్ర చలనచిత్ర వాణిజ్య మండలి, తెలుగు చలనచిత్ర నిర్మాతల మండలికి సంబంధం లేకుండా, ఒక సంఘం సినిమా థియేటర్లను మూసివేయాలని నిర్ణయం తీసుకున్నట్లు వస్తున్న వార్తలను తీవ్రంగా ఖండిస్తున్నాము అని తెలియజేస్తున్నాము. సోషల్ మీడియా, డిజిటల్ మీడియా మరియు ప్రింట్ మీడియాలో సినిమా థియేటర్ల మూసివేతకు సంబంధించి తెలుగు రాష్ట్రాలైన ఆంధ్రప్రదేశ్ మరియు తెలంగాణా నుండి ఏ గ్రూప్ గాని సినిమా థియేటర్ యజమానులు లేదా మరే ఇతర అసోసియేషన్ నుండి గాని అపెక్స్ బాడీలకు ఎలాంటి నోటీసు ఇవ్వలేదని మేము పునరుద్ఘాటిస్తున్నాము. అందుకే థియేటర్ల బంద్ ఫేక్ అని తెలియజేస్తున్నాం. ఇది తక్కువ వసూళ్లు రావడంతో థియేటర్లను మూసివేసిన కొందరు థియేటర్ యజమానులు వారి వ్యక్తిగత నిర్ణయం. దీనికి సంబంధించి, పైన పేర్కొన్న అన్ని అపెక్స్ బాడీస్ అంటే తెలుగు ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్, తెలంగాణ స్టేట్ ఫిల్మ్ ఛాంబర్ ఆఫ్ కామర్స్ మరియు తెలుగు ఫిల్మ్ ప్రొడ్యూసర్స్ కౌన్సిల్కి సినిమా థియేటర్ల మూసివేతకు సంబంధించి ఎటువంటి సంబంధం లేదని మరోసారి స్పష్టం చేయబడింది.

మా సంస్థలు తెలుగు చలనచిత్ర పరిశ్రమ అభివృద్ధికి ఎల్లప్పుడూ కృషి చేస్తాయి.

### 'రాజు యాదవ్' ఏపీ, తెలంగాణలో విడుదల



బుల్లి తెర కమల్ హాసన్గా పాపులరైన జబర్దస్త్ ఫేమ్ గెటప్ శ్రీను హోల్సమ్ ఎంటర్ టైనర్ 'రాజు యాదవ్' తో హీరోగా ఆరంగేట్రం చేస్తున్నారు. ఈ చిత్రం ద్వారా కృష్ణమాచారి దర్శకునిగా పరిచయం అవుతున్నారు. సాయి వరుణవి క్రియేషన్స్, చర్మ్మి డ్రీమ్స్ ఎంటర్టైన్మెంట్ బ్యానర్లపై కె. ప్రశాంత్ రెడ్డి, రాజేష్ కల్లెపల్లి సంయుక్తంగా ఈ ప్రాజెక్ట్ను నిర్మించారు. ఇప్పటికే విడుదలైన ఈ సినిమా టీజర్, ట్రైలర్, పాటలకు అద్భుతమైన రెస్పాన్స్ వచ్చింది. ఈ చిత్రాన్ని ప్రముఖ నిర్మాత బన్నీ వాస్ ఏపీ, తెలంగాణలో విడుదల చేయబోతున్నారు. సక్సెస్ ఫుల్ ప్రొడ్యూసర్ బన్నీ వాస్ బ్యాకింగ్ తో రాజు యాదవ్ చాలా గ్రాండ్ గా విడుదల కాబోతోంది. మే 24న రాజు యాదవ్ విడుదల కానుంది. స్టార్ కంపోజర్ హర్షవర్ధన్ రామేశ్వర్ ఈ చిత్రానికి అద్భుతమైన ఆల్బమ్ అందించారు. ఇప్పటికే విడుదలైన పాటలకు చాలా మంచి రెస్పాన్స్ వచ్చింది.

**PRINTED & PUBLISHED BY NUKARAPU PADMAJA ON BEHALF OF SPR PUBLICATIONS PVT.LTD**, SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081. **PRINTED AT SPR PRINTING PRESS,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR, NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081**, TELANGANA, PUBLISHED AT SPR PUBLICATIONS PVT.LTD,** SURYA SOUDHA, PLOT NO.185, M.C.H NO:258/1/185,SIDDIVINAYAKA NAGAR,NEAR AYYAPPA SOCIETY, MADHAPUR, HYDERABAD-500081**. EDITOR : NUKARAPU PADMAJA. Fax No:040-30473232** RNI Registration No. **APTEL/2007/22044**